తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

15-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 196, పేజీలు : 10+4 వెల : 6.50



అమెరికా వత్తిళ్లకు తలొగ్గని
భారత్ విధానం భేష్:
పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ 5లో

షిండే కేబినెట్ మంత్రులకు శాఖలు కేటాయింపు




ఆదివారం రాష్ట్రపతిభవన్ నుంచి దేశప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ సందేశమిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## మన ప్రజాస్వామ్యం ప్రపంచానికే ఆదర్శం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థప్రపంచానికే ఆదర్శమని, ఎన్నో దేశాలకు స్ఫూర్తిదాయ కంగా నిలిచిందని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పేర్కొన్నారు. భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మృతి దివస్‌రోజు ఆదివారం దేశ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ సందేశం ఇచ్చారు. దేశంలో నిర్వహించిన సార్వత్రిక కరోనా కట్టడి వ్యాక్సినేషన్‌కార్యాచరణ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాచరణ అని ఇతర దేశాలకు మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు పూర్తిచేసుకుంటున్నదని, 1947 ఆగస్టు 15న వలసపాలన సంకెళ్లను తెంచుకున్నామని, ఆశుభ సందర్భం పురస్కరించుకుని వార్షికోత్సవం నిర్వహించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. మన స్వాతంత్ర్య సమరయోధులందరికీ వందనాలని మనమంతా స్వేఛ్ఛావాయువులు పీల్చుకోవడం కోసం వారంతా తమ సర్వస్వం త్యాగంచేసారన్నారు. ఈ సందర్భంగా మన మహనీయు లందరినీ మరోసారి స్మరించుకోవాలన్నారు. దేశ విభజన సందర్భంగా 14వ తేదీని స్మృతి దివస్‌గా నిర్వహిస్తున్నామని, గత ఏడాది మార్చినుంచి ఆజాదికా అమృత్‌మహోత్సవ్ కొనసాగుతున్న అంశాన్ని ఆమె గుర్తుచేసారు. కరోనాసమయంలోప్రపంచం మొత్తంఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నదని, భారత్‌లో మాత్రం ఆ క్లిష్టసమయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్‌డ్రైవ్ చేపట్టి టీకా కార్యాచరణలో కూడా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చామన్నారు. గతనెలలోనే 200 కోట్ల వ్యాక్సిన్‌డోసుల మార్కును అధిగమించామని, ఈ మహమ్మారిని ఎదుర్కొనడంలో భారత్ సాధించిన విజయాలు ప్రపంచంలో అనేక అభివృద్ధిచెందిన దేశాలకంటే ఎక్కువేనని ముర్ము అన్నారు. అంకుర సంస్థలతో భారత్ అభివృద్ధిలో దూసుకువెళుతున్నదని, ఆర్థిక వ్యవస్థలో డిజిటల్ విధానం పెనుమార్పులు తీసుకొచ్చిందన్నారు. గడచిన కొన్నేళ్లుగా భారత్ ఎన్నో సవాళ్లు ఎదురైనా అభివృద్ధిలో దూసుకువెళుతున్నదని, అభివృద్ధి కళ్లకు కట్టినట్లుకనిపిస్తోందని ≫2

## కిడ్నీ సమస్యలపై తక్షణ కార్యాచరణ

### ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు

### త్వరలో ఉద్దానం ప్రాంతంలో అందుబాటులోకి 50పడకల పూర్తి స్థాయి కిడ్నీ స్పెషాలిటీ ఆస్పత్రి



**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ పరిధిలో దాదాపు అపరిమితంగా మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితం వైద్యసేవలు అందిస్తోంది.ఆ దిశలో ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.రాష్ట్రంలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ ప్రణాళిక సత్వరం అమలులోకి రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో ఈ వ్యాధి నియంత్రణకు చేపట్టిన అన్ని కార్యక్రమాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఉద్దానం ప్రాంతంలో మూత్ర పిండాల వ్యాధికి శాశ్వత పరిష్కారం చేసేందుకు చేపడుతున్న 50 పడకల ఆస్పత్రిని పూర్తి స్థాయి సదుపాయాలతో అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు..కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు శాశ్వత ప్రతిపాదికన చికిత్సను అందించేందుకు అన్ని చర్యలను చేపట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఉద్దానం ప్రాంతంలో దశాబ్దాల తరబడి వేధిస్తున్న మూత్ర పిండాల వ్యాధి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేసామన్నారు.ఉద్దానంగా పిలవబడే ఇచ్చాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని రెండు మున్సిపాలిటీలతో పాటు ఏడు మండలాల పరిధిలోని 809 నివాసిత ప్రాంతాలకు హిరమండలం రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా నదీ జలాలను తరలించేందుకు రూ.700 కోట్లతో మంచినీటి పథకానికి తమ ప్రభుత్వం ఇప్పటికే పనులను ప్రారంభించిన దశలో అవి వేగవంతంగా జరగాలన్నారు. రోజుకు 84 మిలియన్ల లీటర్ల తాగు నీటిని సరఫరా చేసేందుకు వీలుగా మెళియాపుట్టి ప్రాంతంలో నీటి ఫిల్టర్ బెడ్‌ల రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వివిధ గ్రామాల్లో మొత్తం 571 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించాలని నిర్ణయిచినట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించారు.. అందులో 369 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు ఆరంభమయ్యాయి. హిరమండలం రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా కాకుండానే 124 కిలోమీటర్ల మేర పైపులైన్ ద్వారా నీటిని తరలించాల్సి ఉంది. ఈ మేరకు పైపులైన్ నిర్మాణానికి సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. 19 ప్రదేశాల్లో పైపులైన్ ఏర్పాటుకు రైల్వే, అటవీ, ఆర్ అండ్ బి అధికారులనుండి అనుమతి తీసుకునే ప్రక్రియను ఇప్పటికే ఆరంభించారు. ≫2

## వజ్రోత్సవ వేడుకలకు భారీ భద్రత

### ఎర్రకోట చుట్టూ బహుళ అంచెల నిఘా వ్యవస్థ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సోమవారం నాడు జరగనున్న స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల కోసం భారీ భద్రత చేబట్టారు. పంద్రాగస్టు వేడుక లకు నాలుగు రోజుల ముందు కాశ్మీర్ లోయలో సైనిక స్థావరంపై ఉగ్రవాదులు దాడిచేయగా నలుగురు సైనికులు మరణించడం, ఆ తరువాత జరిగిన మరో రెండు ఘటనలో మరో ముగ్గురు పోలీసులు వీర మరణం పొందడం సంచలనం రేపింది. అంతకు ముందు ఢిల్లీలో భారీగా తూటాలు పట్టుబడగా తాజాగా పంజాబ్‌లో ఉగ్రవాదుల కుట్ర భగ్నం అయ్యింది. ఈ ఘటనల నేపథ్యంలో దేశ రాజధాని ≫2






## స్టాక్ గురు ఝున్‌ఝున్‌వాలా కన్నుమూత



**ముంబై, ఆగస్టు 14:** భారత్ స్టాక్ గురు, ఇండియా వారెన్ బఫెట్‌గా పిలుచుకునే ఏస్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా తుదిశ్వాస విడిచారు. ముంబయిలోని ఒక ఆసుపత్రిలో చికిత్సపొందుతూ 62వ ఏట కన్నుమూసారు.వారం రోజుల క్రితమే ఆయన తన సొంత విమాన యానసంస్థ ఆకాశ ఎయిర్‌నుంచి మొట్టమొదటి విమానసర్వీసును కూడా ప్రారంభించారు. బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రాకేష్ ఆదివారం ఉదయం 6.45 గంటలకు గుండెపోటు తీవ్రస్థాయిలో రావడంతో చనిపోయినట్లు ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. ఆసుపత్రికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయారని వైద్యులు ధృవీకరించారు. కొన్ని వారాలక్రితమే ఝున్‌ఝున్‌వాలాను ఇదే ఆసుపత్రి వైద్యులు కిడ్నీ సంబంధిత సమస్యలపై చికిత్సలు అందించి డిశ్చార్జిచేసారు. సాయంత్రమే ముంబయిలోని బాన్‌గంగా స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. ఈక్విటీ మార్కెట్లలో ఏస్‌ఇన్వెస్టర్‌గాఉన్న రాకేష్‌ను దలాల్‌స్ట్రీట్ బిగ్‌బుల్‌గా పేర్కొంటుంటారు. ఆయన సంపద చనిపోయేనాటికి 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్‌లో ఉన్న బిలియనీర్లలో 36వ సంపన్నుడుగా ఆయన ఫోర్బ్సు జాబితాలో నమోదయ్యారు. జెట్‌ఎయిర్‌వేస్ మాజీ సిఇఒ వినయ్‌దూబే, మాజీ ఇండిగో హెడ్ ఆదిత్యఘోష్‌తో కలిసి ఆకాశ ఎయిర్‌ను ప్రారంభించారు. ఆకాశ ఎయిర్‌సందర్భంగా ఆయన ≫2



## డిజిపికి రాష్ట్రపతి ఉత్తమ పోలీసు సేవా పతకం

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** డిజిపి కెవి రాజేంద్రనాథరెడ్డికి రాష్ట్రపతి ఉత్తమ పోలీస్ సేవా పతకం( ప్రెసిడెంట్స్ పోలీసు మెడల్) లభించింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడకల వేళ కేంద్ర హోంశాఖ ఈ అవార్డును ప్రకటించింది విధి నిర్వాహణలో ఉత్తమసేవలు అందించినందుకుగాను రాజేంద్రనాథ్‌రెడ్డికి ఈ పురస్కారం దక్కింది.

ఈ పతకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆగస్టు15న స్వాతంత్ర్యం దినోత్సవం రోజున రాజేంద్రనాథ్‌రెడ్డికి అందించనున్నారు. 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర డీజీపీగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన విజయవాడ నగర పోలీసు కమీషనర్‌గాను, ఇంటిలిజెన్స్ డైరెక్టర్ జనరల్, విజిలెన్స్- ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్‌తో పాటుగా పలుహోదాల్లో విధులు నిర్వహిం చారు.






స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలకు ముస్తాబైన రాష్ట్ర సచివాలయం

# కన్నుమూత

>> వీల్‌చైర్‌లోనే వచ్చారు. ఆకాశ ఉద్యోగుల సంక్షేమానికి రాకేష్ ఎంతోప్రాధాన్యతనిచ్చారని, ఆకాశ ఎయిర్ ఆయన గొప్పతనాన్ని ఎప్పటికీ విస్మరించబోదని, ఆయన పాటించిన విలువలను కొనసాగిస్తామని సంస్థను అత్యున్నత విమానయాన సంస్థగా తీర్చిదిద్దుతామని సంస్థ ఒక ప్రకటన విడుదలచేసింది. మూడు డజన్ల కంపెనీల్లో రాకేష్ ఝున్‌ఝున్‌వాలాకు పెట్టుబడులున్నాయి. టైటాన్, స్టార్ హెల్త్, టాటామోటార్స్, మెట్రోబ్రాండ్స్ వంటి సంస్థల్లో ఆయనకు భారీ వాటాలున్నాయి. హంగామా మీడియా, ఆప్‌టెక్ సంస్థలకు ఛైర్మన్‌గా ఉన్నారు.

ఆయనకు సొంతంగా ఉన్న రేర్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఆయన స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతుంటారు. ఈసంస్థను ఆయన పేరు, ఆయన భార్యపేరలోని మొదటి రెండు లక్షరాల సాయంతో ఏర్పాటుచేసారు. ఆయన భార్య రేఖ కూడా ఏస్ ఇన్వెస్టర్ అనే చెప్పాలి. ముంబయిలోని ఒక ఆదాయపు పన్నుశాఖ అధికారి కుమారుడిగా 1960 జులై 5వ తేదీ జన్మించారు.

విద్యార్హతలపరంగా ఛార్టెడ్ అకౌంటెంట్ అయిన ఝున్‌ఝున్‌వాలా తన పెట్టుబడులను ఐదువేల రూపాయలతో 1985నుంచి ప్రారంభించారు. బాంబే స్టాక్ ఎక్ఛేంజి బెంచ్‌మార్క్ సూచీ 150 పాయింట్లు ఉన్న తరుణంలో ఆయన ట్రేడింగ్‌ప్రారంభించారు. ఇపుడు 59వేల రూపాయలుగా ట్రేడ్ అవుతోంది. ప్రధాని నరేంద్రమోడీ ఝున్‌ఝున్‌వాలా మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఒక దిగ్గజ ఇన్వెస్టర్‌ను దేశం కోల్పోయిందని, ఆర్థిక ప్రపంచానికి ఆయన అందించిన సేవలు అనితరసాధ్యమని కొని యాడారు. పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్యసింధియా కూడా భారత్‌కు కొత్త ఆకాశ ఎయిర్‌ను తీసుకురావడంలో కీలక కృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు.



న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించిన హర్‌ఘర్ తిరంగ ర్యాలీలో పాల్గొన్న కేంద్ర ఎంఎస్‌ఎంఇ మంత్రి నారాయణ్ టాటూ రాణే

# కార్యాచరణ

>> ఉద్దానం ప్రాంత కిడ్నీ సమస్యంటే.. కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లోని 7,82,707 మంది ప్రజల సమస్య, ఇక్కడి ప్రజలందరికి ఒక్కొక్కరికి రోజుకు వంద లీటర్ల చొప్పున ఏడాది పొడవునా వచ్చే 30ఏళ్ల కాలం మంచినీటిని సరఫరా చేసేలా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. భవిష్యత్‌లో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో 170 నివాసిత ప్రాంతాలకు కూడా ఈ పైపులైన్ ద్వారా తాగునీరు అందించేలా ఈ పథకాన్ని చేపట్టారు. ఉద్దానం ప్రాంతంలో బుదా, మహేంద్రా తనయ నదులు వేసవి సమయంలో ఎండిపోతున్నాయి. ఆ సమయంలో ప్రజలు బోరు నీటిని తాగక తప్పడం లేదు. దీంతో వారు వ్యాధి బారిన పడుతున్నారు. హిరమండలం రిజర్వాయర్‌లో ఏటా 19.5 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని, అందులో 1.12 టిఎంసిల నీటిని ఉద్దానం ప్రాంత ప్రజల కోసం కేటాయిస్తామని అధికారులు సిఎం జగన్ తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం నెలకు రూ.10వేల వరకు పెన్షన్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి జిల్లా,ప్రాంతీయ.సామాజిక వైద్య కేంద్రాల్లో డయాలిసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంకల్పయాత్ర సందర్భం లోను, ఎన్నికల ప్రచారయాత్ర సందర్భంలోను ఇచ్చిన ఈమాట ప్రకారం కిడ్నీ వ్యాధులు అత్యధికంగా విస్తరిస్తున్న శ్రీకాకుళం జిల్లాల్లోని ఉద్దానంగా వ్యవహరింపబడే ఆ పరిధిలోని, కంచిలి,కవిటి, సోంపేట, వజ్రపూర్‌లతో కలిపి,పలాసా,ఇచ్ఛాపురం పురపాలక సంఘాలతో పాటుగా 107 గ్రామాల్లో విస్తరించిన 1.3లక్షల మందిలో 14000 మంది కిడ్నీ రోగులున్నట్లు సర్వే నివేదికలు,ప్రజలు అందించిన సమాచారాన్ని అనుసరించి తెలుసుకున్నారు.ఈ దిశలో వాటర్‌గ్రిడ్ ప్లాంటుతో పాటుగా ప్రణాళికాయుతంగా చేపట్టిన కార్యక్రమాలన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో నిర్మిస్తున్న 50 పడకల ప్రత్యేక కిడ్నీ స్పెషలైజేషన్ ఆస్పత్రి గురించి,ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్రపిండాల చికిత్స అందించే విషయంలో ఎటువంటి ఇబ్బంది రోగికి ఎదురుకాకూడదన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పపాద యాత్రలో కిడ్నీ వ్యాధుల ఉధృతికి పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.ఉద్దానంలో సమస్యను గుర్తించి ఆ నాటికే వేలసంఖ్యలో కిడ్నీ వ్యాధులు కారణంగా మృత్యువాత పడినట్లు గుర్తించారు.ఉద్దానం ప్రాంతంలో ప్రతి రెండు రోజులకు కనీసం ఒక మరణం సంభవించినట్లు సీఎం జగన్ దృష్టికి ప్రజలు తీసుకుని వచ్చారు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టగానే ఈ సమస్యపై దృష్టిపెట్టారు.ప్రభుత్వం ఈ వివాదానికి శాశ్వత పరిష్కారంచేయాలని నిర్ణయించింది. అధికారులు, వైద్యనిపుణులు,భూగర్భజల నిపుణులుతో కీలకంగా పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఉద్దనంలో కిడ్నీ వ్యాధులను నియంత్రించాలని సీఎం జగన్ వారికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. ఈ ప్రాంతంలో శుద్దజలాలను అందించాలని సిఎం జగన్ నిర్ణయించారు.ఇందుకు అనుగుణంగా వాటర్‌గ్రిడ్ ద్వారా మంచినీటిని అందించాలని ఆదేశించారు. ఉద్దనం ప్రాంత ప్రజలు తాగేందుకు ఏడాది పొడవునా సురక్షిత నదీ జలాలను సరఫరా చేసేందుకు భారీ మంచి నీటి పథకం పనులను వేగవంతం చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. పేద కుటుంబాల చిన్నారులు.తల్లుల కోసం .వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రభుత్వం నూతన విధానంలో పూర్వప్రాథమిక విద్యావిధానంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సంపుర్ణ పోషణ్‌ను ఒక కీలకంశంగా అమలు చేస్తోంది. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కి, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు.

వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనసం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కి, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు.ఇందుకోసం ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేస్తున్నట్లు వివరించారుసచివాలయాల ఉద్యోగులు, గ్రామ,వార్డు వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.,గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి. సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలన్నారు.ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు.ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు..ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలనా న్నరు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందిం చాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు.

# ప్రపంచానికే ఆదర్శం

>> అన్నారు. కార్మికులు, రైతులు కఠోరశ్రమతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల విశేష కృషివల్లనే ఇది సాధ్యం అయిందని, దేశానికి జవసత్వాలు మరింతపెంచాయన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటిని అందిస్తు న్నామన్నారు. లింగ వివక్ష తగ్గుతున్నదని, అనేక అడ్డంకులను అధిగమించి మహిళలు విజయ పథంలోకి వెళుతున్నారని అన్నారు. దేశంలో స్త్రీపురుష సమానత్వం సాధించామని, మన మహిళలు అనేక అడ్డంకులను అధిగమించి ముందుకువెళుతున్నారని, సామాజిక రాజకీయ రంగాల్లోపెరుగుతున్న వారి భాగస్వామ్యం నిర్ణయాత్మకంగా మారిందన్నారు. మన పంచాయితీ రాజ్ సంస్థల్లో ఎన్నికైన మహిళాప్రతినిధుల సంఖ్య నేడు 14 లక్షలకుపైనే ఉందని, దేశం ఆశలన్నీ మన పుత్రికలపైనే ఉన్నాయన్నారు. వారికి సరైన అవ కాశాలు కల్పిస్తే గొప్ప విజయాలు సాధించగలరని, ఫైటర్ పైలట్‌నుంచి అంతరిక్ష శాస్త్రవేత్తదాకా మన పుత్రికలు ప్రతిరంగంలోను విజయపతాకం ఎగురవేస్తున్నారని రాష్ట్రపతి ముర్ము ప్రశంసలు కురిపించారు. ఇటీవలికామన్వెల్స్ తక్రీడల్లోకూడా మహిళల అద్భుత విజయాలు సాధించారని, వీరంతాకూడా సమాజంలోని అత్యంత మారు మూల ప్రాంతాలనుంచి వచ్చినవారేనన్నారు. ఇపుడు ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని, దేశప్రజలు స్వాతంత్ర్య వేడుకల్లో ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారని సంతోషం వ్యక్తంచేసారు. దేశం నలుమూలలా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని, ప్రజాస్వామ్య సామర్థ్యం వెలికి తీయడంలోను ప్రపంచానికి చాటిచెప్పడంలోను భారత్ సత్తాను చాటిచెప్పిం దన్నారు. ఆయుర్వేద యోగ విద్యవిజ్ఞానాన్ని ప్రపంచదేశాలకు అందించిన ఘనత మన దేశానిదేనని ఆమె గుర్తుచేసారు. నవంబరు 15వ తేదీని జనజాతీయ గౌరవ్‌దివస్‌గా భారత ప్రభుత్వం నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. భారత్ విభిన్న రకాల వైవిధ్యంతో నిండి ఉందని,అందరికీ ఏదో ఒక ఉమ్మడి అంశం ఉంటుందని, అదే మనందరినీ ఒక్కటిగా కలుపు తుందని, ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ స్ఫూర్తితోకలిసి నడిచేందుకు ఈ ఉమ్మడి అంశమే ప్రేరణ ఇస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:14/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 267386
2nd Prize Rs.7000/- 93058
3rd Prize Rs.3500/-
06351 19820 20141 23638 33152
41981 43953 79502 87092 87301
4th Prize Rs.200/-
0891 1014 1229 1869 3406 5278 5504
6047 6649 7764
5th Prize Rs.100/-
1221 1657 1795 1830 1865 1872 4400
4839 5348 9075
6th Prize Rs.50/-
0185 1498 3626 5078 6752 7681 9181
0202 1577 3751 5264 6761 7773 9317
0281 1660 3782 5266 6778 7811 9353
0320 1846 3862 5346 6850 8084 9371
0430 1905 3916 5455 6865 8112 9605
0547 1967 3924 5564 7111 8131 9652
0611 2060 4060 5616 7121 8256 9660
0811 2251 4156 5970 7186 8365 9699
0854 2723 4294 6077 7481 8386 9702
1040 2732 4397 6083 7514 8493 9908
1214 2938 4420 6140 7546 8526
1262 3010 4696 6151 7558 8764
1358 3082 4810 6220 7588 8838
1421 3519 4944 6286 7600 9056
1449 3602 4970 6727 7658 9110

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 482175
2nd Prize Rs.7000/- 51466
3rd Prize Rs.3500/-
16955 20526 26650 42425 45441
49082 51462 69774 84629 90552
4th Prize Rs.200/-
0035 1779 4164 4627 5792 7328 8262
8736 9259 9515
5th Prize Rs.100/-
0773 4054 5143 5488 5934 7154 7734
8080 8650 8961
6th Prize Rs.50/-
0025 2275 3533 4831 6937 7704 9429
0172 2363 3537 4967 6953 7923 9451
0192 2387 3659 5011 6957 7932 9472
0324 2393 3749 5611 7033 7972 9640
0776 2408 3809 5636 7074 8054 9664
0813 2416 3885 5832 7104 8248 9695
0838 2458 3914 6092 7120 8477 9699
1262 2576 3994 6110 7187 8576 9702
1418 2611 3999 6156 7286 8645 9839
1470 2613 4095 6454 7403 8962 9861
1832 2778 4357 6473 7410 9137
2085 2924 4510 6484 7511 9186
2207 3099 4538 6625 7619 9206
2210 3454 4576 6672 7638 9402
2272 3474 4731 6934 7679 9410

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:14/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 749591
2nd Prize Rs.7000/- 87855
3rd Prize Rs.3500/-
08060 20685 31968 42637 43277
52095 57203 77345 89450 97593
4th Prize Rs.200/-
2099 3205 3262 3660 3850 5807 6828
7303 8891 9805
5th Prize Rs.100/-
0560 0595 2303 2382 2607 4779 5238
5356 9046 9654
6th Prize Rs.50/-
0566 2381 3812 5029 6406 7508 8874
0627 2392 4066 5088 6438 7609 8947
0744 2418 4163 5186 6489 7902 9307
0803 2517 4247 5223 6592 7984 9572
0826 2519 4253 5465 6808 7987 9637
1194 2636 4269 5712 6835 8093 9669
1316 2654 4331 5749 7071 8144 9736
1453 2762 4458 5792 7105 8160 9817
1468 2776 4510 5809 7273 8202 9819
1762 3063 4635 5813 7319 8298 9865
1794 3121 4640 5873 7321 8385
1890 3190 4672 5920 7361 8557
1994 3282 4736 6121 7403 8571
2068 3742 4809 6150 7437 8607
2335 3749 4928 6321 7447 8608

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 815264
2nd Prize Rs.7000/- 55279
3rd Prize Rs.3500/-
10890 15217 30604 42121 45044
55147 58527 76746 93339 99218
4th Prize Rs.200/-
1668 2122 2233 2912 4857 5481 5528
5534 5968 6801
5th Prize Rs.100/-
0622 1528 3634 4327 4527 4826 5127
6430 6924 7638
6th Prize Rs.50/-
0006 0904 1717 3352 5257 6514 8607
0034 1010 1913 3389 5318 6539 8708
0051 1069 1990 3547 5337 6587 8842
0070 1088 2002 3829 5341 6605 8988
0107 1120 2101 3992 5386 6673 9096
0152 1229 2106 4067 5472 6853 9290
0243 1251 2142 4085 5679 7462 9537
0336 1285 2149 4355 5721 7539 9634
0491 1293 2156 4517 5803 7777 9701
0529 1401 2568 4532 5863 7985 9881
0586 1437 2820 4608 5882 7997
0652 1459 2883 4625 5953 8080
0665 1531 3090 4630 6121 8257
0762 1675 3110 4732 6274 8509
0873 1689 3216 5150 6434 8559

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:14/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 556429
2nd Prize Rs.7000/- 39551
3rd Prize Rs.3500/-
09950 22030 22967 26168 36290
52621 62150 69375 75724 86519
4th Prize Rs.200/-
1355 1556 2515 3540 4253 6110 6150
7463 9103 9156
5th Prize Rs.100/-
0594 2965 3178 3345 4625 4945 7109
7206 9122 9716
6th Prize Rs.50/-
0066 1893 2906 4139 6055 6921 8991
0070 1976 2960 4215 6118 6996 9004
0090 2131 3050 4238 6128 7187 9152
0315 2236 3078 4298 6158 7188 9195
0327 2315 3089 4327 6206 7224 9236
0449 2324 3227 4619 6299 7547 9255
0540 2389 3238 4729 6421 7878 9339
0600 2457 3392 5280 6528 7931 9652
0668 2472 3497 5293 6544 7935 9780
0786 2501 3756 5344 6563 8120 9818
0807 2575 3847 5409 6613 8247
1030 2669 3872 5431 6727 8417
1321 2728 4008 5462 6754 8643
1524 2805 4009 5617 6794 8702
1742 2864 4100 5938 6798 8808

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 167837
2nd Prize Rs.7000/- 22568
3rd Prize Rs.3500/-
11976 17262 25406 30125 38967
42438 67344 85374 87319 99346
4th Prize Rs.200/-
0009 1504 3458 4717 5698 5729 6275
6434 8721 9247
5th Prize Rs.100/-
1581 2872 3158 3209 3529 5131 5156
7294 7786 7922
6th Prize Rs.50/-
0081 1386 2784 3904 5425 7016 9031
0234 1473 2805 4040 5814 7048 9121
0245 1513 2813 4333 5962 7281 9178
0590 1613 2847 4417 5973 7313 9220
0611 1648 2877 4537 6007 7447 9306
0613 1715 2888 4542 6154 7486 9509
0706 1928 2915 4661 6308 7561 9575
0861 2004 3072 4824 6411 7634 9651
0969 2008 3265 4996 6487 7737 9876
1104 2073 3270 5022 6639 7886 9959
1143 2086 3328 5051 6701 8320
1232 2179 3520 5196 6761 8384
1323 2430 3609 5289 6924 8804
1380 2531 3749 5296 6951 8844
1385 2565 3887 5327 6976 8987

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:14/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 821336
2nd Prize Rs.7000/- 01870
3rd Prize Rs.3500/-
06142 14046 43024 47352 53469
54932 68454 70775 76214 83303
4th Prize Rs.200/-
0320 0374 3422 3738 5466 6202 7675
9084 9778 9813
5th Prize Rs.100/-
2650 2696 3230 3503 3805 6171 7067
7954 8090 8173
6th Prize Rs.50/-
0106 1787 2951 4503 5556 8225 9334
0174 1835 3356 4555 5708 8239 9358
0453 1889 3428 4635 5834 8669 9362
0539 1916 3455 4681 6136 8743 9403
0718 2198 3569 4828 6219 8802 9561
0758 2238 3641 4875 6711 8831 9783
0789 2257 3653 4950 6868 8920 9815
0967 2543 3697 4976 6940 8966 9818
0984 2554 3768 5094 7003 8977 9967
1006 2590 3795 5169 7622 9053 9987
1155 2609 3890 5172 7817 9223
1181 2697 3941 5235 7857 9246
1182 2732 3943 5346 8110 9267
1455 2845 4163 5389 8122 9270
1584 2936 4311 5399 8138 9310

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 391573
2nd Prize Rs.7000/- 26455
3rd Prize Rs.3500/-
01225 02472 03675 36123 46659
58577 62343 64704 69265 95863
4th Prize Rs.200/-
0397 3650 3704 4935 5022 6262 6607
6858 7293 7481
5th Prize Rs.100/-
0371 3647 4408 4868 6052 6341 6475
6663 7239 8411
6th Prize Rs.50/-
0029 1447 3150 3973 6120 7351 9153
0307 1467 3230 4137 6197 7421 9208
0567 1497 3234 4173 6237 7796 9262
0659 1801 3334 4228 6257 7862 9288
0728 1828 3347 4266 6347 7973 9294
0782 2047 3501 4273 6388 8052 9378
0796 2068 3540 4275 6453 8246 9554
0878 2134 3577 4732 6569 8265 9627
0954 2368 3612 4830 6678 8313 9867
0987 2395 3635 5004 6763 8385 9938
0999 2416 3731 5054 6859 8454
1036 2517 3746 5751 6902 8614
1041 2533 3756 5837 7008 8954
1157 2579 3854 5883 7014 9094
1297 2678 3892 5963 7070 9116

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:14/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 645279
2nd Prize Rs.7000/- 36130
3rd Prize Rs.3500/-
08318 17637 32535 42306 58311
61237 71194 75497 82372 95943
4th Prize Rs.200/-
0005 0612 1997 2077 2475 2860 3280
5424 6559 9427
5th Prize Rs.100/-
0663 0829 2461 4861 5447 5622 8767
9273 9329 9407
6th Prize Rs.50/-
0127 1071 2918 5066 6886 8325 9222
0193 1096 3182 5258 7006 8401 9257
0266 1295 3462 5456 7101 8500 9258
0308 1600 3486 5534 7142 8503 9317
0438 1621 3513 5547 7202 8562 9377
0480 1646 3745 5648 7265 8658 9382
0488 1690 3974 5735 7323 8758 9421
0510 1700 4063 5957 7341 8849 9513
0563 1783 4459 6065 7397 9034 9913
0624 1868 4571 6211 7598 9068 9952
0764 2323 4697 6443 7740 9104
0777 2342 4800 6560 7775 9148
0832 2375 4940 6666 7784 9190
0914 2582 5042 6669 7963 9205
0916 2608 5052 6698 8120 9215

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 348787
2nd Prize Rs.7000/- 64978
3rd Prize Rs.3500/-
11784 19605 47785 54480 60360
61792 75646 78999 88041 93738
4th Prize Rs.200/-
0105 1644 3043 3295 3722 4909 5867
6762 8079 8526
5th Prize Rs.100/-
0928 1506 2209 2612 5327 6668 6903
7476 7747 8375
6th Prize Rs.50/-
0028 1512 2670 4174 5698 6833 8818
0057 1569 2682 4200 5712 6851 8959
0114 1627 2742 4259 5735 6954 9178
0228 1791 2797 4277 5748 6999 9210
0370 1806 2908 4293 5825 7223 9322
0429 1893 3103 4599 5843 7461 9461
0454 2003 3134 4660 5979 7470 9637
0642 2134 3242 4887 6002 7663 9815
0719 2268 3370 4956 6075 7845 9843
0766 2317 3584 5001 6344 8195 9906
0767 2325 3790 5107 6491 8323
0890 2391 3814 5147 6577 8391
1030 2501 3897 5168 6601 8406
1335 2625 4024 5228 6695 8537
1492 2654 4170 5405 6752 8664

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:14/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 831725
2nd Prize Rs.7000/- 42647
3rd Prize Rs.3500/-
18212 18544 29127 31534 42438
53900 64334 75614 86848 97539
4th Prize Rs.200/-
1409 3958 4505 4731 5368 8276 8321
9162 9272 9455
5th Prize Rs.100/-
0086 0615 1424 2186 3272 6682 7091
7251 8279 8389
6th Prize Rs.50/-
0253 1771 3226 4439 5925 7701 9096
0542 1784 3354 4616 5927 7833 9257
0580 1952 3395 4634 5940 7909 9423
0583 2018 3653 4704 5969 7938 9619
0620 2033 3774 4791 6272 7962 9627
0765 2069 3954 4881 6308 8020 9640
0795 2080 3994 4941 6545 8025 9720
0822 2361 4027 5002 6551 8039 9787
1049 2369 4059 5237 6616 8128 9895
1053 2578 4137 5262 7012 8178 9917
1129 2684 4152 5399 7187 8310
1407 2831 4236 5457 7315 8513
1467 2979 4269 5563 7504 8789
1587 3113 4307 5703 7650 8895
1608 3215 4414 5923 7695 9021

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 139299
2nd Prize Rs.7000/- 63357
3rd Prize Rs.3500/-
17265 28768 39633 41295 52762
74413 74982 85416 96172 96304
4th Prize Rs.200/-
2367 3087 4044 4734 5926 6004 6626
6671 6701 9869
5th Prize Rs.100/-
1085 1158 2380 5223 5603 5614 6464
6680 7450 8269
6th Prize Rs.50/-
0151 1157 3214 5211 6973 8498 9237
0152 1215 3220 5342 7007 8504 9549
0240 1264 3325 5468 7108 8586 9606
0285 1442 3616 5507 7142 8601 9693
0314 1582 3945 5640 7327 8611 9706
0321 1605 3951 5738 7388 8676 9724
0405 1612 3956 6358 7437 8814 9747
0564 1832 4185 6383 7444 8867 9929
0570 1914 4283 6408 7728 8877 9971
0699 2005 4371 6411 7749 8903 9997
0733 2056 4616 6563 7811 8909
0833 2372 4771 6704 7878 9099
1068 2755 4954 6800 7959 9101
1079 2850 5070 6889 8205 9144
1120 2853 5147 6916 8419 9214

# వజ్రోత్సవ వేడుకలకు భారీ భద్రత

>> ఢిల్లీ సహా అన్ని రాష్ట్రాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. స్వాతంత్ర వేడుకలను మావోయిస్టులు బహిష్కరి స్తున్న నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలో సాయుధ బలగాలను మొహరించారు. రాష్ట్రంలో వజ్రోత్సవ వేడుకల కోసం అన్ని చోట్ల బందోబస్తును ము మ్మరం చేశారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల వద్ద తనిఖీలు చేబట్టి, భద్రతను కట్టుదిట్టం చేశారు. స్వాతంత్ర వజ్రోత్సవత వేడుకల కోసం పోలీసు యంత్రాంగం భారీ భద్రతను చేబట్టింది. పంద్రా గస్టు వేడుకల సమయంలో హింసాత్మక ఘటనలకు పాల్పడేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దశాబ్దాల తరబడి కుట్రలు చేస్తూనే వుండడం తెలిసిందే. కొన్నిసార్లు ఈ విషయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి, బాంబులు పేల్చి పోలీసుల తో పాటు అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉదంతాలు వుండడం విదితమే. అయితే గడచిన కొంత కాలంగా ఉగ్రవాదుల కార్యకలాపాలు తక్కువగానే వున్నా కొన్ని సందర్భాలలో ఉగ్రమూకలు హింసాత్మక ఘటనలకు పాల్పడుతూనే వున్నాయి. పంద్రాగస్టు వేడుకలకు నాలుగు రోజుల ముందు నుంచి కాశ్మీర్‌లో మూడు వేరు వేరు ఘ టనలు జరగగా ఈ సందర్భంగా నలుగురు సైనికులు ముగ్గురు పోలీసులు అమరులయ్యారు. ఇదే సమయంలో ముగ్గురు ఉగ్రవాదులు అంతమ య్యారు. ఇక ఆదివారం నాడు పంజాబ్‌లో ఉగ్ర కుట్ర భగ్నమవడం సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో పంద్రాగస్టు వేడుకలను కేంద్ర హోం శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని భద్రత విషయంలో రాజీ పడకుండా వుండాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. కేంద్రం హెచ్చ రికల నేపథ్యంలో రాష్ట్రంలో అన్నిచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ వరకు వస్తే రాష్ట్రం ఏర్పాటయ్యాక తొమ్మిదవసారి జరుగుతున్న ఈ వేడుకలు ధూం ధాంగా నిర్వహించేందుకు సర్కారు ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఇ ప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా జెండాలను పంపిణీ చేయడంతో పాటు ప్రజల చేత అనేక కార్యక్రమాలను నిర్వహించడంలో సఫలం అయ్యింది. ఇంతకు ముందు వరుసగా రెండు సంవత్సరాల పాటు కరోనా ఆంక్షల కారణంగా పంద్రాగస్టు వేడుకలు నిరాడంబరంగా జరగడం తెలిసిందే. ఇక ఈ వేడుకలను మావోయిస్టులు బహిష్కరిస్తున్న నేపథ్యంలో నక్సలైట్ల ప్రభావిత రాష్ట్రాల పోలీసు విభాగాలను అధికారులు అప్రమత్తం చేశారు.

ఈ ప్రాంతాలలో పహారా పెంచారు. తెలంగాణలో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ మావోయిస్టుల కదలికలు వుండడంతో ఇక్కడ గస్తీ పెంచారు. గతంలో పంద్రాగస్టు నాడు నక్సలైట్లు విధ్వంసం సృష్టి ంచిన ఉదంతాలు వుండడంతో కీలక ప్రాంతాలలో అదనపు బలగాలను రంగంలో దించారు. రాష్ట్రంలో గోల్కొండ కోటలో అధికారిక వేడుకలు జరగనుండగా ఇక్కడ సి ఎం కెసిఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దీంతో పాటు హైదరాబాద్ సహా అన్ని జిల్లాలలో జరిగే వేడుకలకు మంత్రులతో పాటు ప్రముఖులు పాల్గొనను న్నారు. మరోవైపు ఉగ్రవాదుల కుట్రల నేపథ్యంలో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, బేగంపేట్ విమానాశ్రయం వద్ద భద్రతను పెంచారు. ప ంద్రాగస్టు వేడుకల్లో పాల్గొనే ప్రముఖులకు భద్రతను పెంచారు.


# రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రజలకు మరో 48 గంటల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు విజయవాడ(అమరావతి) వాతావరణ శాఖ హెచ్చరించింది.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర భారీ వర్షాలు పడతాయని తెలిపింది.అల్పపీడనం పశ్చిమ వాయవ్యదిశగా కదులుతొన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.ఇది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది.ఆంధ్రప్రదేశ్ యానం దిగువ ట్రోపో ఆవరణంలో పడమర గాలుల ప్రభావం ఉంది.ఫలితంగా కోస్తా,రాయలసీమల్లో తెలికపాటి నుంచి ఒక మోస_్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది,కొన్ని చోట్ల భారీ వానలు కురవడంతో పాటుగా ఈదురు గాలులు కుడా వీచే అవకాశాలు అధికంగా ఉన్నాయి.ఇప్పటికే విశాఖ,శ్రీకాకుళంలో వాతారణంలో తీవ్ర మార్పు చోటు చేసుకుంది.ఈ జిల్లాలో పలు చోట్ల మోస్తరు వర్షాలు పడుతున్నాయి కోస్తాంధ్రలో రాజమండ్రి, ఏలూరులో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పాడేరు, పార్వతీపురంలో ఒక మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది

# పంద్రాగస్టుకు మహమ్మారి వైరస్ ముప్పు

## 24 గంటల్లో 14,092 కొత్తకేసులు, 41మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దేశం 75వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఆజాదికా అమృత్‌మహోత్సవ్‌పేరిట భారీ ఎత్తున నిర్వహించుకుంటున్న సందర్భంలో కరోనా కేసులు పెరిగే ప్రమాదం కూడా లేకపోలేదని కేంద్రం రాష్ట్రాలను హెచ్చరించింది. ప్రత్యేకించి దేశరాజధాని న్యూఢిల్లీలో కరోనా పాజిటివిటీరేటు 17శాతానికి మించినమోదుకావడంతో అక్కడి యంత్రాంగం మరింత అప్రమత్తం అయింది. సుమారు ఏడువేలమందికిపైగా ఆహ్వానితులు వస్తున్న ఎర్రకోట వేడుకలకు పదివేలమందికిపైగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో దేశంలో కరోనా కేసులుమళ్లీ ఉధృతమయ్యే ప్రమాదం ఉందని కేంద్రం అన్ని రాష్ట్రాలను అప్రమత్తంచేసింది. గడచిన 24 గంటల్లో 14,092మందికి సోకి 41 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు కూడా 2403 తగ్గి మొత్తంకేసులు 1,16,861కి చేరాయి. ఒక్కరోజులో రికవరీలు 16,454 వరకూ నమోదుకాగా మొత్తం రికవరీలు 4,36,09,566 వరకూ ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 59.49 కోట్లు
మరణాలు-64.53 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 14092
మరణాలు - 41

**తెలంగాణలో**
తాజా కేసులు- 291
మృతులు -0

## వారం - వర్జ్యం

15-8-2022 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
చవితి రా.12-30; ఉత్తరాభాద్ర రా.1-22
వర్జ్యం ఉ.11-13 ల 12-47
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**వృషభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** అనుకోని ప్రయాణ సూచన. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**సింహం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**కన్య:** గతంలో ఆగిపోయిన పనులు పూర్తి చేస్తారు. స్త్రీలకు అనుకూలం.

**తుల:** ఉద్యోగం లభిస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ యోగం.

**వృశ్చికం:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** చిరు వ్యాపారులకు లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**మకరం:** పెట్టుబడులు లాభిస్తాయి. దేశాంతర ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమల యాత్ర వాయిదా వేసుకోండి



## కొండపై రెట్టింపయిన భక్తులు

## సర్వదర్శనానికి 40 గంటలు

**తిరుమల, ఆగస్టు 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణ మాసం...వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో శేషాచలంకొండల్లోని తిరుమలపై భక్తుల సంఖ్య దాదాపు 1.50లక్షలకు చేరింది. ఆదివారం ఉదయానికి తిరుమలలో భక్తుల క్యూలైన్లు ఆరుకిలోమీటర్లు వరకు పాపవినాశనం మార్గంలోని గోగర్భండ్యామ్ వరకు చేరాయి. దీంతో సర్వదర్శనానికి ఆదివారం ఉదయం 8గంటలకు సుమారుగా 40గంటలుపాటు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండవశని,ఆదివారంతోబాటు సోమవారం (నేడు) స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా సెలవు కావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి తెలుగురాష్ట్రాలనుంచేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర ఇతర రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. శనివారం రాత్రి వరకు 83,422మంది భక్తులకు మహాలఘులో దర్శనంచేయించారు. 50,100మంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు. హుండీ కానుకల ద్వారా 4.27కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఈ రద్దీ ఆదివారం మధ్యాహ్నానికి మరింత పెరగడంతో ఇంకా వెలుపల క్యూలైన్లలోనే సుమారుగా 30వేలమంది వరకు ఉంటారని అంచనా. ముగిసిన వేసవిసెలవుల్లోనే భక్తుల లైన్లు తిరుమలలో ఔటర్‌రింగురోడ్డు వరకు చేరగా ఈ వరుస సెలవులకు గోగర్భండ్యామ్ వరకు రావడంతో భక్తుల రద్దీ ఏ పాటిదో తెలుస్తుంది. విపరీతంగా పెరిగిన సామాన్యభక్తుల రద్దీతో దేశం పలుప్రాంతాల నుంచి ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు తిరుమలయాత్రను వాయిదా వేసుకోవాలని, లేకుంటే రెండురోజులు ఓపికతో నిరీక్షించే అవకాశం ఉంటే పథకం ప్రకారం రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

ఇప్పటికే ఆగస్టు 19వరకు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులను దర్శనాలకు రావద్దని టిటిడి కోరింది. తాజాగా కొండపై భక్తులు పోటెత్తడంతో దర్శనం వాయిదా వేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేసింది. గోగర్భండ్యామ్‌వద్దకు చేరిన భక్తుల క్యూలైన్లలో ఎక్కడా తోపులాటలు, తొక్కిసలాటలు జరగకుండా పోలీసు, టిటిడి నిఘాభద్రత విభాగం పటిష్ట చర్యలు చేపట్టింది. క్యూలైన్లలో ఉంటున్న భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులు అన్నప్రసాదం, అల్పాహారం, పాలు, టీ సరఫరా చేస్తున్నారు. ఆదివారం ఉదయం తిరుమలలో క్యూలైన్లలో ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలపై తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం, ఆరోగ్య,ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. భక్తులు క్యూలైన్లలోనే "ఏడుకొండలవాడా వేంకటరమణా ..ఆపదమొక్కులవాడ అనాథరక్షకా"గోవింద అంటూ నినాదాలు చేస్తున్నారు. సకాలంలో దర్శనం చేయించలేని పరిస్థితి ఎదురవుతోంది.

**పర్వదినాలను తలపించిన కొండ**

సాధారణంగా తిరుమలకొండపై భక్తుల రద్దీ ప్రత్యేక పర్వదినాలు వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ,డిసెంబర్ 31, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది,రథసప్తమి వంటి ప్రత్యేక రోజుల్లో జనసంద్రంగా తిరుమల మారుతుంది. అలాంటిది వేసవిసెలవులు ముగిసిన తరువాత వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో అదే పరిస్థితి తాండవిస్తోంది. ఆపద మొక్కులవాడి దర్శనానికి జనం అశేషసంఖ్యలో తిరుమలపై ఉన్నారు. సుమారు 2వేలమంది శ్రీవారి సేవకులతో టిటిడి సిబ్బంది నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

అనూహ్యంగా పెరిగిన విపరీత రద్దీతో ఈనెల 21వతేదీ వరకు సిఫార్సులేఖలపై జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాలు,సుపథం ప్రత్యేక దర్శనాలు, గదులు కూడా కేటాయించలేమని టిటిడి ప్రకటన చేసింది. అందరికీ మరో వారంరోజులు సాధారణ సర్వదర్శనాలే శరణ్యంగా మారింది.ఆదివారం ఉదయం క్యూలైన్లలోనికి చేరుకున్న భక్తులు సోమవారం ఉదయం వైకుంఠం కంపార్టుమెంట్లలోనికి చేరుకునే అవకాశం వుంది. ఆదివారం సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు.



విద్యుత్తు దీపాల అలంకారంతో సచివాలయం

## స్వాతంత్ర్య దినోత్సవేడుకలకు సర్వంసిద్ధం

### సర్వాంగ సుందరంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందుకు అనుగుణంగా రాజధాని నగరం విజయవాడ(అమరావతి) నడిబొడ్డునున్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.జోరున వర్షం కురుసు్తన్నప్పటికి పరిస్థితులను అధిగమించి క్రీడా మైదానాన్ని అత్యంత సుందరంగా తీరి్చదిద్దుతున్నారు.వర్షం కారణంగా వాతావరణ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోనేవిధంగా యంత్రాంగం ఏర్పాట్లును పూర్తి చేసింది.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. తరువాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సందేశాన్నిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు సన్నాహక చర్యలను ఉన్నతాధికారులు పర్యవేక్షిసు్తన్నారు.

మరోపక్క సచివాలయంలోను, అసెంబ్లీలోను భవనాలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్తు దీపాలతో అలంకరించారు.చినుకుల నడుమ ఈ దీపాల కాంతులు అత్యంత అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి.



## దేశవాళీ గోజాతుల సంరక్షణ అభినందనీయం

### ఐఒసి ఛైర్మన్ శ్రీకాంత్‌మాధవ్

**తిరుమల, ఆగస్టు 14ప్రభాతవార్త ప్రతినిధి:** సేంద్రీయ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న చర్యల్లో భాగంగా దేశవాళీ గోవులను సంరక్షించుకునే బాధ్యత చేపట్టడం అభినందనీయమని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్‌మాధవ్ తెలిపారు. గోసంరక్షణశాల అభివృద్ధికి, గోశాలలో దేశవాళీ గోవుల పరిరక్షణకు తీసుకుంటున్న నిర్ణయాలు సంతోషకరమన్నారు. టిటిడిలో ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానంతో పండించిన పంటల ఆహారపదార్థాల వినియోగంపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు. ఆదివారం శ్రీకాంత్‌మాధవ్ కుటుంబసభ్యులతో తిరుపతిలోని ఎస్వీ గోశాలను సందర్శించారు.

## జగన్ వైపే బిసి జనం: డిప్యూటీసిఎం నారాయణస్వామి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జనం జగనన్న పక్షాన ఉన్నారని ఆయన్ను ఎవ్వరూ ఏమి చేయలేరని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు.ఆదివారం నారాయణస్వామి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేపట్టనిరీతిలో జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు చేపడుతున్నారని వివరించారు. జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అయితే ప్రతి పక్షులు పని గట్టుకొని ఎంపి మాధవ్ అంశాన్ని గ్లోబల్ ప్రచారంచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇది కేవలం బిసి ఎస్‌సి ఓట్ల కోసమే అన్నారు.అయితేప్రతి పక్షాల విమర్శలను ఎవ్వరూ పట్టించుకోరని నారాయణస్వామి అన్నారు.

**సంక్షేమ పథకాన్ని తీసివేసేవారు చరిత్ర హీనులౌతారు:**

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసివేయాలని చూస్తుందని ఏ ప్రభుత్వం, పార్టీలు అయినా పేద వారి సంక్షేమ పథకాలను తీసివేయాలంటే చరిత్ర హీనులౌతారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడు, లోకేష్ ఎంపి మాధవ్ వ్యక్తిగత అంశాన్ని పెద్ద బూచి చేసి చూపుతున్నారని వారికి బుద్ధి మందగించిందన్నారు.జగనన్న అదికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో వర్షాలు బాగా కురుస్తున్నాయని పంటలు విస్తారంగా పండి రైతులు ప్రశాంతంగా ఉన్నారన్నారు.పేదల సంక్షేమమే అజెండాగా పరిపాలిస్తున్న జగనన్న విద్యా, ఆరోగ్యంకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని నారాయణ స్వామి వివరించారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి అని భావించిన ముఖ్యమంత్రి నిరుపేద విద్యార్థులకు రాష్ట్రంలోనే కాకుండా విదేశీ విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని వివరించారు. ఎంపి మాధవ్ అంశాన్ని తెలుగుదేశం బిసి,ఎస్‌సి ఓట్లను తమ బ్యాంకుగా మార్చుకొనుటకు ప్రయత్నిస్తున్నారని అయితే వారు ఎప్పుడూ జగనన్నకు తోడుగానే నడుస్తారని తెలుసుకునే రోజు దగ్గరగా ఉందన్నారు.దేశంలో ఎక్కడ కేంద్రం కూడా అమలు చేయలేని గూడు పథకాన్ని ముఖ్యమంత్రి జగనన్న అమలు చేయటం ఆయనలో నిరుపేదల పట్ల గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీసిఎం నారాయణస్వామి

**సంప్రదాయాలకు పెద్దపీట:**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హిందూ సాంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి వివరిస్తూ ఆయన ఏ దేవాలయానికి వెళ్ళినా సంప్రదాయ దుస్తులతో హాజరవటం ఆయన భక్తి భావానికి నిదర్శనం అన్నారు.బారత దేశంలో ఎవ్వరూచేయని విధంగా ఆలయాల పునరుద్ధరణ చేస్తున్నారు.జవాబుదారి తనంతో పరిపాలిస్తున్నారు. బిసిల ఓట్లు, జగన్ అకౌంట్‌లో ఉన్నారని తెలుసుకున్న ప్రతిపక్ష నాయకులు సీన్ చేస్తున్నారని వివరించారు. జగనన్న సింహం ఎవ్వరికి భయపడరన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం పోటీలు పడి అభివృద్ధి చెందుతున్నాయని ఇక రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాలకు పుట్టగతులుండవని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి విమర్శించారు. ఆయనతో పాటు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం, జూలుగంటి సుబ్బారావు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి భవనం!

### నగరపాలకసంస్థ కార్యాలయంగా

**తిరుపతి, ఆగస్టు 14ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా 75వసంతాల స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను అజాది కా అమృత్ మహోత్సవ్ పేరుతో జరుపుకుంటున్న సమయంలో ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో అధికారపార్టీ నేతలు, అధికారులు తీసుకున్న నిర్ణయం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే తిరుపతిలో టిటిడికి చెందిన పద్మావతినిలయం భవనాలను ఏకంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంగా మార్పుచేసిన విషయం విదితమే. తాజాగా అజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల సమయంలో ఎంతో చరిత్ర ఉన్న తిరుపతి నగరపాలకసంస్థ కార్యాలయాన్ని పడగొట్టి అధునాతన కార్యాలయం భవనాలను నిర్మించేందుకు నగరపాలకసంస్థ కౌన్సిల్ తీర్మానించింది. దాదాపు వందకోట్లరూపాయల పైమాట అంచనాతో నిర్మించనున్న నూతన అధునాతన నగరపాలకసంస్థ కార్యాలయం భవనాల కోసం కార్యాలయాలన్ని తాత్కాలికంగా తిరుపతిలోని టిటిడికి చెందిన ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి భవనాన్ని తీసుకుంటూ నిర్ణయించారు. ఈ భవనాలను అప్పగించే విషయంగా టిటిడి కూడా ఇప్పటికీ అధికారికంగా ప్రకటన చేయలేదు. పైగా ఉన్నఫళంగా శనివారం సాయంత్రానికి రుయా ఆస్పత్రి,స్విమ్స్ ఆస్పత్రులకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి భవనంపై ఉన్న బోర్డును తొలగించి నగరపాలకసంస్థ కార్యాలయంగా మార్చేశారు. దీంతో ఆదివారం ఉదయానికి తిరుపతిలో ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు మండిపడుతున్నాయి. మహిళలకు, గర్భిణులకు, పలు రకాల అనారోగ్యంబారిన పడిన మహిళలకు ఎంతో సౌకర్యవంతంగా ఉన్న ప్రసూతి ఆస్పత్రి భవనాలను నగరపాలకసంస్థ కార్యాలయంగా మార్పుచేయడం మంచిదికాదని మండిపడుతున్నారు.తిరుపతి జిల్లాలోనే పేద మహిళలకేగాక రాయలసీమజిల్లాల్లోనే ప్రాంతాలనుంచి అనేకమంది గర్భిణులు, బ్రెస్ట్‌క్యాన్సర్ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైఈ ఆస్పత్రిలో అధునాతన సౌకర్యాలు సమకూర్చారు. అనుభవం ఉన్న వైద్యులు, కోట్లాదిరూపాయలు విలువైన వైద్యపరికరాలతో గర్భిణీ మహిళలను సంజీవినిలా ఆదుకుంటున్న ఆస్పత్రిని మార్పుచేయడం మంచిదికాదని అంటున్నారు. తాత్కాలిక నగరపాలకసంస్థ కార్యాలయం భవనాలుగా పాత ప్రసూతి ఆస్పత్రి భవనాలను తీసుకున్నా అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే తిరుపతిలోని ప్రసూతి ఆస్పత్రిలో తల్లీబిడ్డల సంరక్షణకు సుమారు 100కోట్లతో 186 ఆక్సిజన్ పడకలు ఏర్పాటుచేశారు. 4 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి. తిరుపతి ప్రసూతి ఆస్పత్రిని అధునాతన సౌకర్యాలు ఉన్న భవనం నుంచి తరలిస్తే భవిష్యత్తులో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు చేసినా పిజి సీట్లును కోల్పోవాల్సి వస్తుందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. మరీ దీనిపై అధికార పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి పునరాలోచన చేసి తగిన నిర్ణయం తీసుకుంటారనేది వేచిచూడాల్సిందే. ప్రసూతి ఆస్పత్రిని మార్పుచేస్తే ఆందోళన తప్పదని తిరుపతిలోని ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు వెల్లడించాయి.

## 36 గంటల సత్యాగ్రహ దీక్షకు వైఎస్సార్సీ మద్దతు

**గాజువాక (విశాఖపట్నం), ఆగస్టు 14, ప్రభాత వార్త:** స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం తన మొండి వైఖరిని వీడాలని 36 గంటల సత్యాగ్రహ దీక్షను ఉక్కు కార్మికులు, కార్మిక కుటుంబాలు సంకల్పించారు. ఈ దీక్షకు వైఎస్సార్సీ నాయకులు ఆదివారం కూర్మన్నపాలెం టెంట్ వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఇతర కార్పొరేటర్లు, మహిళ నాయకులతో కలిసి తమ మద్దతును తెలిపారు.

## శివయ్య సన్నిధిలో వారాంతపురద్దీ, ఆకస్మిక పరిశీలనలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం వారాంతపురద్దీ చోటు చేసుకుంది.శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవు కావటంతో రద్దీ పెరుగుతుంది. ఆదివారం భోళాశంకరుని సన్నిధిలో అతిధుల తాకిడిపెరిగింది.ఈ నేపథ్యంలో పూజలు చేయించుకునే భక్తులు ఇబ్బంది పడకుండా ఇఒ వికె సాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోని రాహుకేతుదోష పూజలు నిర్వహించే మండపాల్లో పరిశీలనలు జరిపారు. భక్తుల నుంచి పూజలు జరిపి ఎలాంటి సంభావనలు తీసుకోరాదని బలవంతపు వసూళ్ళు ఉండకూడదని హెచ్చరించారు.

అధికారులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్న దళారిల వ్యవస్థ మారటం లేదు. అయినా తమ వంతు బాధ్యతగా అధికారులు పరిశీలనలు జరుపుతున్నారు. భక్తుల భద్రతపై దృష్టి సారిస్తున్నారు.ఉదయం నుంచి ఇఒ రద్దీఎక్కువగా ఉంటే రూ.500లు,రూ.750, రూ.1500 మండపాల్లోనే తిష్టవేసి పర్యవేక్షించారు.రాహుకేతుదోష నివారణ పూజలు 20 రోజుల తరువాత 4వేలు దాటాయి

**పెరుగుతున్న రాహుకేతు పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సాయంత్రం దేవస్థానం అందించిన సమాచారం మేరకు 25వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు.రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500ల టిక్కెట్లతో 3012 మంది, రూ.750 టటిక్కెట్లతో 1400 మంది, రూ.1500టిక్కెట్లతో 362 మంది, రూ.2500 టిక్కెట్లతో ఆలయం లోపల 326 మంది, రూ.5వేల టిక్కెట్లతో 74 మంది పూజలు జరిపించుకున్నారు. ఇక అభిషేకాలు 83 మంది జరిపించుకోగా 31 మంది మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకోగా శనీశ్వర అభిషేకాలు 12 జరిపించుకోగా ప్రసాదాలు సుమారు 30వేలు జరిగినట్లు సమాచారం.

## కన్నుల పండువగా శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

- వైభవంగా ఉత్తరారాధన వేడుకలు
- ఉత్సవ మూర్తులకు వసంతోత్సవం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



ఊంజల్‌సేవ నిర్వహిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త:** వేద పండితుల మంత్రాచ్ఛోరణాలు,మంగళ వాయిద్యాలు, డోలు శబ్దాలు,గొరవయ్యల నృత్యాలు,హరిదాస కీర్తనలు భక్తుల వివిధ వేషధారణల మధ్య శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవ వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో స్వామివారి 351వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి మహా రథోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లోభాగంగా ఐదవ రోజు స్వామి వారికి ఉత్తరారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిత్యపూజల్లో భాగంగా వేకువజామునుంచే సుప్రభాత సేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పంచామృతాభిషేకం, పల్లకిసేవ, మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మహా పంచామృతాభిషేకం నిర్వహించి అశేష భక్తులమధ్య శ్రీమఠం ప్రాకారంలో స్వర్ణరథంపై ఉంచి ఊరేగించారు. ఉత్తరారాధనలో భాగంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు వసంతోత్సవం నిర్వహించారు.భక్తులపై రంగులు జల్లుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలారు.ఉత్సవ మూర్తులను అశేష భక్తులమధ్య శ్రీమఠం ప్రాకారంలోకి తీసుకువచ్చి మహా రథోత్సవంపై ఉంచారు. అనంతరం పీఠాధిపతి ప్రజలకు,భక్తులకు భవిష్యవాణి వినిపించారు.అనంతరం శ్రీమఠం పరిసరాల నుండి శ్రీ రాఘవేంద్ర సర్కిల్ వరకు మహా రథోత్సవం నిర్వహించారు.ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మహా రథంపై పూలుజల్లి ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించారు.మహా రథోత్సవం సందర్భంగా పలువురు శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. వీరిలో వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు.బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీ ఎన్.వెంకటేషాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. డిఎస్‌పి వినోద్‌కుమార్,సిఐ భాస్కర్,ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏపి నుండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు,కేరళ తదితర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలలో భాగంగా ఐదవ రోజు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా నంజన్‌గూడ పట్టణానికి చెందిన శ్రీమతి రేఖాభట్ చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను అలరించింది. అదేవిధంగా హుబ్బళ్ళి పట్టణానికి చెందిన పండిట్ శ్రీ వెంకటేష్‌కుమార్ చేసిన హిందుస్థాన్ సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది.ఉడిపి పట్టణానికి చెందిన భార్గవి నృత్యం గ్రూప్‌వారు చేసిన భరతనాట్య కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో మెరిసిన మువ్వన్నెల జెండా



## మూడు కిలోమీటర్ల జాతీయజెండా ప్రదర్శన

### పాల్గొన్న మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్,ఎస్పీ

**ఒంగోలు, ఆగస్టు 14, ప్రభాతవార్తప్రతినిధి:** ఒంగోలు నగరం త్రివర్ణ రూపుదిద్దాల్సింది. విద్యార్థులు మొదలుకొని వృద్ధులు వరకు వివిధ వర్గాల ప్రజలు భాగస్వాములై మూడు కిలోమీటర్ల మువ్వన్నెల జెండాను రెపరెపలాడించడంతో జిల్లా కేంద్రం మురిసిపోయింది. త్రివర్ణ ప్రకాశం పేరుతో జిల్లా యంత్రాంగం చేపట్టిన ఫ్లాగ్ మార్చ్‌లో సుమారు 10వేల మంది పాల్గొనడంతో ఆదివారం ఉదయం ఒంగోలు నగరం జనసంద్రంగా మారింది. స్వాతంత్ర్యం అమృత మహోత్సవాలలో తాము సైతం అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి దేశభక్తిని చాటారు. జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో, చల్లని వాతావరణం మధ్య సాగిన ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలు, భారత్ మాతా కి జై నినాదాలతో నగర వీధులు మారుమోగాయి. ఆజాదికా అమృత్ మహోత్సవాలలో భాగంగా ఆఇవారం త్రివర్ణ ప్రకాశం పేరుతో నిర్వహించిన మూడు కిలోమీటర్ల జెండా ప్రదర్శన, ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. గుంటూరు రోడ్డులోని రవిప్రియ మాల్ నుండి అద్దంకి బస్టాండ్ సెంటర్, కలెక్టరేట్ మీదుగా సాగిన ఈ ర్యాలీ మినీ స్టేడియంలో ముగిసింది. స్టేడియంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు నిర్వహించిన దేశభక్తితో కూడిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. త్రివర్ణ ప్రకాశం వర్ణమాల రూపంలో కూర్చున్న విద్యార్థులు ఈ ప్రాంగణానికి మరింత శోభను తెచ్చారు. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు మేరుగు నాగార్జున ఈ సందర్భంగా జాతీయ పతాక దారులను అభినందించారు. ఎందరో మహానుభావుల త్యాగము, పోరాటం వల్ల దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి నాగార్జునతో పాటు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, బుర్రా మధుసూదన్‌యాదవ్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ మలికాగర్గ్, ఒంగోలుమేయర్ గంగాడ సుజాత, టంగుటూరి ప్రకాశం పందుతు మనుమడు గోపాలకృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కూడా పతాకదారులను అభినందించి జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు.

**ర్యాలీ సాగిందిలా:**

సుమారు 600 కిలోల బరువు ఉండే జాతీయ జెండాను ఈ ర్యాలీలో పాల్గొన్న వారికి అందివ్వడానికి, కార్యక్రమం అనంతరం తిరిగి మడత పెట్టడానికి పోలీసులు ప్రత్యేక వాహనాలను పెట్టి పర్యవేక్షించారు. రవిప్రియ మాల్ వద్ద ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ర్యాలీని ప్రారంభించారు. ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనే ఈ ర్యాలీలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

నిర్ధేశిత మార్గం పొడవునా మొత్తం 10 పాయింట్లు ఏర్పాటు చేశారు. అక్కడికి చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, దివ్యాంగులు, వివిధ మతాల ప్రతినిధులు, వైద్యులు, ట్రాన్స్ జెండర్లు, అంగన్‌వాడీలు,ఆయాలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ ర్యాలీలో కలిసేలా పోలీసులు పర్యవేక్షించారు. ఇలా సాగుతూ కలెక్టరేట్‌కు వచ్చిన ర్యాలీకి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా అధికారులు స్వాగతం పలికి ర్యాలీలో పాల్గొన్నారు. మినీ స్టేడియం వరకు వారు నడిచి జాతీయ పతాకదారులను ఉత్సాహపరిచారు. ర్యాలీ సాగుతున్న మార్గంలో పాల్గొన్న వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీరు, స్నాక్స్, వైద్యశిబిరాలను అధికారులు అందుబాటులో ఉంచారు.

వార్త

అన్ని రాజకీయ పార్టీలూ చివరకు తమ అబద్ధాలను మింగడం వల్లే మరణిస్తాయి.

-జాన్ అర్బత్‌నాట్

# సురక్షిత ఆశ్రయంకోసం తప్పని దేశాటన!


పాలనలో ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన ఏ నేతలకయినా దేశాలు పట్టి తిరిగే దుర్గతి తప్పడంలేదు. అది పాకిస్థాన్‌కు చెందిన పర్వేజ్‌ముషారఫ్ అయినా, అఫ్ఘానిస్థాన్‌కు చెందిన అబ్దుల్‌ఘనీ అయినా మరెవ్వరయినాసరే పాలకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే దేశాలు తిరగక తప్పదనడానికి శ్రీలంక దేశాధ్యక్షుడు గోటబయ రాజపక్ష ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పాలి. సుదీర్ఘకాలంగా నిరసనలు కొనసాగినా అధికారం నుంచి వైదొలిగేందుకు తటపటాయిస్తూ పదవిని అంటిపెట్టుకుని కొనసాగిన శ్రీలంక అధ్యక్షుడిని ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసన దేశం వీడివెళ్లేలాచేసింది. ఇపుడు ఏదేశంలోను రాజకీయ ఆశ్రయం పొందలేక, స్థిరనివాసం లేక ఆయన దేశాలు మారేపరిస్థితి వచ్చింది. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, ఆహార సంక్షోభం, అన్ని సంక్షోభాలకు రాజపక్ష కుటుంబీకులే కారణమన్న స్థిరనిర్ణయానికి వచ్చిన దేశ ప్రజలు సుదీర్ఘకాలంపాటు శాంతియుత నిరసనలు తెలిపారు. పెట్రోలు బంకుల్లో క్యూలు, నిత్యావసర వస్తువులకోసం క్యూలు, నిలుచున్నా దొరుకుతాయో లేదోనన్న అనుమానాలతో నిత్యం గడిపినశ్రీలంక ప్రజలు ఇక ప్రభుత్వాన్ని గద్దెదింపడం ఒక్కటే ఏకైక మార్గంగా నిర్ణయించుకున్నారు. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు రానురాను దుందుడుకు చర్యలకు దిగడంతో ఉద్రిక్తంగా మారాయి. హింసాత్మక వాతావరణం అలుముకుంది. సైనిక చర్యలు కూడా తప్పలేదు. సుమారు డజనుకుపైగా ఈపోలీస్ హింసలో చనిపోయారు. ఫలితంగానే ఇక దేశం నలుమూలల నుంచి కొలంబో నగరానికి చేరుకున్న నిరసనకారులు ఒక్కసారిగా గోటబయ రాజపక్ష నివాసంపైకి ఎగబాకారు. ఆ సమయానికే చాకచక్యంగా తప్పించుకని సైనికస్థావరంలో తలదాచుకున్న అధ్యక్షుడు గోటబయ రాజపక్ష తన అధికార హోదాను అడ్డుపెట్టుకుని మాల్దీవులకు వెళ్లిపోయారు. అక్కడ ఎయిర్‌పోర్టులో దిగేందుకు ఆంక్షలు ఎదురయినా శ్రీలంక మిలిటరీ ఉన్నతాధికారులు, మాలే గత పాలకుల జోక్యంతో ఆయన బైటికి రాగలిగారు. అక్కడ నివసించడం కూడా భద్రతపరంగా తనకు శ్రేయస్కరం కాదనుకున్న రాజపక్ష అక్కడినుంచి నేరుగా సింగపూర్‌కు చేరుకున్నారు. రెండువారాల పర్మిట్‌తోనే అక్కడ నివసించిన గోటబయకు పొడిగింపు సకాలంలో రాకపోవడంతో ఇపుడు మరోదేశానికి వలసపోయేపరిస్థితి వచ్చింది. పర్యాటక పర్మిట్లు రెండువారాలకు మాత్రమే ఇస్తామని, ఆయన తాత్కాలిక పర్మిట్‌తోనే వచ్చినట్లు సింగపూర్‌ప్రభుత్వం వెల్లడించింది. దీనితో ఆయన మరో సురక్షిత దేశాన్ని ఎదుర్కొనాల్సి వచ్చింది. అక్కడినుంచి థాయిలాండ్‌కువెళ్లి తన వీసా పొడిగించిన తర్వాత మళ్లీ సింగపూర్‌కు రావాలన్న నిర్ణయంతో ఉన్నారు. అయితే థాయి విదేశాంగ అధికారులు కూడా ఆయనకు తాత్కాలిక బసకు మాత్రమే అనుమతించారు. రాజకీయ ఆశ్రయం కోసం ఎలాంటి దరఖాస్తురాలేదని చెప్పడంతో ఇపుడు రాజపక్ష సింగపూర్ వీసా పొడిగింపుపైనే ఎక్కువ ఆధారపడి ఉన్నారు. అలాగని ఏదేశ పౌరసత్వం కూడా ఆయనకు లేదు. దీనివల్ల ఆయన ఇపుడు ఏదేశానికి వెళ్లాలన్నా అక్కడి విదేశాంగశాఖ, ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అవుతాయన్నది అందరికీ తెలిసిందే. థాయిలాండ్ రాజధానిలోని ఒక హోటల్‌లోనే ఇప్పటికీ ఆయన బసచేస్తున్నారు. భద్రతాకారణాల రీత్యా ఆయన బయటకు రావడానికి కూడా ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి దక్షిణ థాయిలాండ్‌లోని ఫుకెట్‌ప్రావిన్స్‌లో లాండ్ కావాలని భావించినా భద్రతా కారణాలు వెంటాడాయి. అందులోనూ ఆయన పర్యటన లీక్ అయిందన్న సమాచారంతో మిలిటరీ ఎయిర్‌పోర్టులోనే దిగి అత్యంత భద్రత మధ్య ఒక హోటల్‌లో దిగిన రాజపక్ష ఇపుడు సురక్షిత దేశం కోసం, సురక్షిత ఆవాసం కోసం దేశాలు పట్టుకుని తిరగక తప్పడంలేదు. బ్యాంకాక్‌లో కూడా రాజపక్ష బసకోసం అంత సులువుగా అనుమతులేమీ రాలేదు. ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు కొనసాగించకూడదని, తాత్కాలిక బసకోసం మాత్రమే మానవతా దృక్పథంతో ఇచ్చినట్లు థాయిలాండ్‌ప్రభుత్వం ప్రకటించింది. రాజపక్ష దౌత్యపరమైన పాస్‌పోర్టు కలిగి ఉన్నందున ఏదేశానికయినా సరే వెళ్లే అవకాశం ఉంది. అలాగే 90రోజులపాటు థాయిలాండ్‌లో నివసించేఆస్కారంకూడా ఉంది. అందువల్లనే తనకు సురక్షితంగా ఉండేందుకు రాజకీయ ఆశ్రయంకోసం వేరొకదేశం నిర్ణయించు కునేంతవరకూ బ్యాంకాక్‌లో ఆయనకు ఆశ్రయం లభించింది. వీసా పరిమితి ముగిసిన వెంటనే ఆయన సింగపూర్‌కు వెళతారా లేక మరొక సురక్షిత దేశాన్ని వెదుక్కొంటారా అన్నది ఇపుడు రాజపక్ష అంతరగంపైనే ఆధారపడి ఉంది. 25 బిలియన్ డాలర్ల విదేశీ రుణాలు చెల్లించాల్సిన బాధ్యత ఇపుడు శ్రీలంక ప్రభుత్వంపై ఉంది. విదేశీ రుణబకాయిలు 51బిలియన్ డాలర్లకు పెరగడానికికారణం రాజపక్షకుటుంబమేనని శ్రీలంకీయులు బలంగా విశ్వసించడంవల్లనే గోబాక్ రాజపక్ష నినాదంతో ప్రభుత్వాన్ని గద్దెదించి కొత్త సర్కారును ఎన్నుకునేంతవరకూ తమ సుదీర్ఘ ఆందోళనను కొనసాగించారు. దీనివల్లనే ఇపుడు రాజపక్ష కుటుంబం దేశంలో భద్రత కొరవడి సురక్షిత స్థావరం కోసం దేశాలు పట్టుకుని తిరగేపరిస్థితి ఎదురైంది. మొత్తంగా శ్రీలంక మాజీ అధ్యక్షుడి పరిస్థితిని చూస్తే ప్రజల విశ్వాసం కోల్పోయిన ఈ దేశాధినేతకైనాసరే ఇలాంటిపరిస్థితి భద్రతా ముప్పు తప్పదని రుజువుచేసింది. ఇపుడు రాజపక్ష అటుశ్రీలంకకు రాలేక ఇటు ఏదేశంలోను రాజకీయ ఆశ్రయం పొందలేనిపరిస్థితిలో ఉన్నారనడానికి ఆయనకు ఎదురవుతున్న సవాళ్లు సమస్యలేనని చెప్పకతప్పదు.

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.



ఠాగూర్

అత్యంత నిరుపేదలైనవారే చరిత్రలో అతిగొప్ప వారయ్యారు.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, వసతిగృహాల్లో అన్నం తిని విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితోబాధపడుతున్న సంఘటనలు అధికంగా ఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. విద్యార్థులు వరుసగా ఏదోఒకచోట అస్వస్థతకు గురవుతున్నారు. వీటికి అనేక కారణాలు ఉన్నాయి. వంటశాలలు సరిగ్గాలేకపోవడం, తాగునీటి కొరత, శుద్ధిచేసిన జలాలు లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడంకూడా ఒకందుకు కారణం. దీనిని అరికట్టాలంటే అధికారులు, ఉపాధ్యాయులు, వంటచేసే సిబ్బంది అప్రమత్తమై తగు జాగ్రత్తలుతీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పెరిగిన ఫోన్‌కాల్ దోపిడీలు

ఒకప్పుడు నేరుగా దొంగతనాలు, దోపిడీలు జరిగేవి. సాంకేతికత అభివృద్ధి చెందాక సైబర్ నేరాలు జరుగుతున్నాయి. ఇప్పుడు నేరుగా ఫోన్లోమాట్లాడుతూ సులువుగా దోపిడీ చేసేస్తున్నారు. ఫోన్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేసే కేసులు ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ రకమైన కేసులు పోలీసులకు కూడా తలనొప్పి తెప్పిస్తున్నాయి. ఫోన్‌చేసి నమ్మకంగామాట్లాడి పరిచయాలుపెంచుకొని తర్వాత మోసగించడం చేస్తున్నారు. స్వయానా నగదుఅందచేసి తర్వాత లబోదిబోమనడం బాధితులవంతు అవుతుంది. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు కూడా ఈ రకమైన దోపిడీకి గురవుతున్నారు. కనుక అపరిచిత వ్యక్తులతో సంభాషించడం చేయరాదు. ఫోన్‌కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉంటూ అనుమానం కలిగితే పోలీసులకు తెలియచేయాలి.

-చల్లా చంద్రశేఖరరెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఐటిహబ్‌లు ఏర్పాటు చేయాలి

భారతదేశంలో అతిపెద్ద నగరాల్లోప్రభుత్వం ఐటిహబ్‌లు ఏర్పాటు చేయాలి. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, నగరాలు ఇప్పటికే ఐటిహబ్‌లుగా వెలిశాయి. ఎందరో ఐటి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నాయి. కావున మరిన్ని ముఖ్యనగరాల్లో ఐటి హబ్‌లు నెలకొనాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క ఐటి హబ్‌కూడా లేదు. వైజాగ్, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి నగరాల్లో ఐటిహబ్‌లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అలాగే ఐటిహబ్‌లతో కాలేజీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### గట్టుమార్చడంలో గట్టిపిండం నితీష్

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మరోసారి తన కూటమి దాటే నైపుణ్యాన్ని చూపించారు. ఈసారి మరింత లాఘవంగా, వేగంగా గెంతి ఎనిమిదోవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. ఇంతవరకూ ఊతమిచ్చిన బిజెపిని విదిల్చికొట్టి, ఇప్పుడు ఆర్జేడీ భుజాన్ని ఆసరా చేసుకున్నారు. ఏ గట్టుపై నుంటే ఏమిటి ఉట్టికొట్టడమే ముఖ్యం కానీ' అన్న ఆధునిక రాజకీయ నీతిలో ఆరితేరబట్టే ఆయన పార్టీ బీహార్ అసెంబ్లీలో మెజారిటీలో మూడోస్థానంలో ఉన్నా పీఠం మాత్రం ఆయనదే. మెజారిటీలో ప్రథమ, ద్వితీయస్థానాల పార్టీలు ఆయనకు వంతులవారీగామద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ప్రకటించాల్సిందే. గత్యంతరం లేదు. ఆర్జేడీతో కలిసి ప్రభుత్వ ం ఏర్పరిచినప్పుడు సమయం చూసి వారి అవినీతి పట్ల నిరసనగా బయటకు వచ్చారు. చేతులు కలిపిన బిజెపి ఇప్పుడు గోతులు తవ్వుతుందని, తమ పార్టీని బలహీనపరిచే కుట్ర చేస్తుందని చెప్తూ మళ్లీ అదే ఆర్జేడీతో కలుస్తున్నారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సి.బి.ఐ దర్యాప్తు కోరాలి!

ఎం.పి గోరంట్ల మాధవ్ గారి వివాదాస్పద వీడియో మార్ఫింగ్ జరిగినట్లు రాష్ట్ర పోలీసులు నిర్ధారించారు. అసలు ఆ వీడియో ఒరిజినలా కాదా అన్నది నిర్ధారించవల్సింది ఫోరెన్సిక్ ల్యాబ్ కదా? బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న సదరు ఎంపి గారి ప్రతిష్ఠకు భంగం కలిగింది. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక తీసుకోవాలి. ఈ కుట్ర వెనుక అసలు దోషులెవరో వారిని గుర్తించి శిక్షించాలి. ఎక్కడో యు.కె. నుంచి మొబైల్ ద్వారా పోస్ట్ చేయబడినట్లు పోలీసులు చెబుతున్న నేపథ్యంలో విచారణ సిబిఐకి అప్పగించి కేసు నిగ్గు తేల్చాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

మునుగోడు ఎమ్మెల్యే రాజీనామాతో రాష్ట్రంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. అధికార పార్టీతోసహా అన్నీ రాజకీయ పార్టీలుకూడా ఉపఎన్నికలగెలుపుపై మాత్రమే దృష్టిసారించాయి తప్ప ప్రజాస్వామ్యం విలువల గూర్చి మర్చిపోయాయి. గత హుజురాబాద్ ఉపఎన్నికల నుండి అధికారపార్టీ సైతం ఎన్నికలుజరిగే ప్రాంతంలోనే కొత్తపథకాలు ప్రారంభించడం, నిధుల వరదపారించడం అలవాటుగా చేసుకుంది. ఉప ఎన్నికలు వస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్న భావనా ప్రజల్లోనూ పెరిగిపోయి, చాలా నియోజకవర్గాల్లో అక్కడి ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలన్న డిమాండ్లు కూడా మొదలయ్యాయి.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వజ్రోత్సవ స్ఫూర్తి.. రగిలే చైతన్య దీప్తి

**మహాత్ముడు గాంధీ తదితర దేశనేతలు తమ ప్రాణాల్ని బలిపెట్టి స్వరాజ్యాన్ని సాధించి మనకందిస్తే మనదేశంలో 75ఏళ్లలో ఏం జరిగిందన్న విషయాలను సింహావలోకనం చేసుకోవాలి. ఇంకా దేశంలో కుల, మత, ఆధిపత్య ఘర్షణలు జరగడం దేశం గుండెను పిండేస్తున్నాం. తక్కువ కులపోళ్లని వివక్షతో నేటికీ వారిపై దాడులు జరుగుతున్నాయి. కొత్తతరం పిల్లల మనస్సులో మానవీయ మానవత్వ మందిరాలను నిర్మించడానికి బదులు తమ దురహంకార, కుల ఆధిపత్య మందిరాలను నిర్మించే పనిని కొందరు యధేచ్ఛగా చేస్తున్నారు. రాజకీయ అధికారాల కోసం, తాము గద్దెనెక్కటం కోసం సమాజంలో కుల, మత,వర్గ, వర్ణ విభజనలు తెస్తున్నారు. దీనంత ప్రమాదకరమైనది మరొకటి లేదు.**



జూలూరు గౌరీశంకర్

డెబ్బైఐదేళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్వారారాష్ట్రంలోని 22లక్షల మంది విద్యార్థులు గాంధీ సినిమా చూడటమంటే అది ఈతరం మీదమంచి ప్రభావాన్ని చూపుతుంది. గాంధీసినిమా చూసిన పిల్లలు గాంధీతత్వం ఏమిటి? చీకటిలో మగ్గిన భారతదేశం 1947 ఆగస్టు 15న ఎలా వెలుగులోకి వచ్చింది? అంటరానితనం అన్నది నేరం అని, మనుషులంతా ఒక్కటేనన్న భారత రాజ్యాంగం సాక్షిగా జరిగిన పోరాటలేమిటి? ఇంకా ఎన్నెన్నో స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర పేజీలను ఈతరం తడిమి చూస్తే మళ్లొక్కసారి మన ఉజ్వల భారతదేశ చరిత్రను అవలోకనం అవుతుంది. వజ్రోత్సవాలు ఈతరంపై మంచి ప్రభావాన్ని చూపితీరుతాయి. మహాత్మాగాంధీ జీవితం ఏవిధంగామలుపు తిరిగిందో తెలియాలి. ఆయన జీవితం అంకితం చేసి అహింసా మార్గంలో జాతిని ఏకంచేసిన తీరు ఒక్క భారతదేశానికే కాదు మొత్తం ప్రపంచానికి దేశదేశాలకు ఎలా విముక్తి పాఠమయ్యిందో ఈతరం అర్థంచేసుకొని అడుగులు వేయడానికి ఈ వజ్రోత్సవాలు దోహదం చేస్తాయి. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడానికి ఆరోగ్యవంతమైన ఆలోచనలున్న సమూహాలే కావలి. ఈతరం చరిత్ర హృదయం పుటలను తెరిచిచేసిన త్యాగాలను, ఈనాటి స్వాతంత్ర్యం కోసంచేసిన త్యాగాలను, పొందిన అవమానాలను, తమ యవ్వనాన్ని, జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన సాహస ఘట్టాలను చదువుకుంటేనే దుర్మార్గమైన మత, కుల, వర్ణ దురహంకారాలను ఎదుర్కొనగలుగుతారు. ఈతరం చేతికి జ్ఞానాయుధాలు అందకపోతే మనదేశ భవిష్యత్తు నిరర్థకం అవుతుంది. గాంధీ నుంచి భగత్‌సింగ్ వరకు, సిపాయిల తిరుగుబాటు నుంచి స్వాతంత్ర్య పోరు గెలిచేంతవరకు జరిగిన మహోన్నత పోరాటాల త్యాగాల వెనుక ఉన్న మహోన్నత లక్ష్యం ఏమిటన్నది ఈతరం పట్టుకోకపోతే దేశం వెనుకబడిపోతుంది. మనదేశం 75ఏళ్లలో సాధించిన ప్రగతి ఏమిటి? దేశంచేరాల్సిన లక్ష్యాలు ఎందుకు చేయలేకపోయింది? ఇంకా పేదరికం వెంటాడుతూనే ఉండటానికి కారణాలు ఏమిటి? స్వాతంత్ర్యం పొందిన తర్వాత మనం చాలా వరకు ప్రగతిని సాధించింది నిజం. గుండుసూదులు తయారు చేసిన దగ్గర్నుంచి అంతరిక్షానికి పోయేవరకు క్షిపణి జ్ఞానాలను పొందగలిగాం. కానీ ఇంకా చేరాల్సిన లక్ష్యాలు గమ్యాలు మిగిలే ఉన్నాయి. ఒకపక్క అంతరిక్షంలోకి అడుగుపెట్టే దశలో ఉండి కూడా మత సంఘర్షణలలో కూరుకుపోయే దశలోకి కూడా అంతేవేగంతో పోవటం దేశ సార్వభౌమత్వానికే ప్రమాదకరం అన్నది మరువరాదు. వేగవంతంగా సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులుఎన్ని వచ్చినా మానవీయత లేని సైన్స్ వ్యర్థమైనదిగా మాత్రమే కాదు ప్రమాదకరంగా తయారవుతుంది. మత ఘర్షణలు దేశాలను విభజించడానికే కాదు, దేశానికి స్వాతంత్ర్యాన్ని హరించేస్తాయి. ఇది దుర్మార్గమైన దుస్థితి. అందుకే సమాజ నిర్మాణం అనే బండి సక్రమంగా నడవాలంటే జ్ఞాన భావజాలం మానవీయత ఇరుసుగా కొత్తతరం ముందుకు అడుగులు వేయాలి. సమాజాన్ని సరైన దారిలో పెట్టే భావజాలాన్ని మించినది మరొకటి లేదు. 75ఏళ్ల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా దేశం కోసం త్యాగం చేసిన యోధుల చరిత్రలను ఈతరం చేతికిచ్చి చదివించాలి. ఈ తరం త్యాగయోధుల చరిత్రను చదువుకుంటే జాతీయోద్యమాల్ని వక్రీకరించే వారిని గుర్తుపట్టగలరు. గాంధీ వల్ల భారత సమాజం ప్రేరణ పొందటమేగాక భారత సమాజస్థితిని చూసి గాంధీ ఉత్తేజితుడైన మహత్తర చారిత్రక ఘట్టాలను ఆవిష్కరించిన తీరును ఈ తరంతెలుసుకుని, చదువుకుని ప్రేరణ పొందాలి. దేశం కోసం గాంధీ ఎందుకు ప్రాణాలర్పించారో ఈ తరంతెలుసుకున్నప్పుడే దేశానికి ఈతరం శక్తివంతమైన మహాశక్తిగా అవతరిస్తుంది. భారతీయ సమాజం ఇక్కడి మతసామరస్యత, అన్యోన్యంగా తీర్చిదిద్దబడ్డ సామాజిక కట్టుబాట్లు గాంధీని, ఆయన ఆత్మను ఎట్లా ప్రభా





వితం చేశాయో అందరికి తెలియాలి. అత్యాధునిక కాలంలోని యువతరం గాంధీతత్వాన్ని తెలుసుకుంటే వారిపై ఎంతటి మహత్తర ప్రభావం చూపుతుందో చెప్పలేం. అందుకే తెలంగాణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులకు గాంధీచిత్రాన్ని ప్రదర్శించి చూపుతుంది. గాంధీతత్వాన్ని అవలోకనం చేసుకుంటేనే స్వరాజ్య ప్రయోజనం అందరికీ అర్థమవుతుంది. ప్రపంచంలోనే అత్యధిక యువసంపద ఉన్న భారతదేశం అద్భుతశక్తి సామర్థ్యాలతో సహజ సంపదలను ఉద్భవింప చేయవచ్చునని గాంధీతలంచారు. దేశంలో మతఘర్షణలు, కులఆధిపత్యాలు లేకుండా చూడటమే నేటి యువతరం కర్తవ్యం కావలి. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువత ప్రేరణశక్తిగా మారాలి. అన్నార్తులు, అనాథలు లేని భారతదేశం నిర్మించబడాలి. ప్రతివ్యక్తి తనకు తాను ఏమీ చేయాలో నని చాటిచెప్పిన గాంధీ అంతరాత్మ ప్రబోధం ఈ తరం తెలుసుకోవాలి. కుల, మత, వర్గ ఘర్షణలకు మారుగా మానవీయత, విశ్వమానవ ప్రేమను ప్రతి ఒక్కరి మదిలో నాటాలి. 1929 ఏప్రిల్7న హైదరాబాద్‌లోని వివేకవర్ధని పాఠశాలప్రాంగణంలో అనాధవిద్యార్థి గృహానికి సంబంధించిన విద్యార్థులను ఉద్దేశించి గాంధీ తన ఉపన్యాసంలో మాట్లాడారు. 'అనాథపిల్లలను చూశాను, వారి చదువు ఏర్పాట్లను చూసి సంతోషించాను. కానీ వీరికంటే కూడా అనాథ స్థితిలో ఉండి తినడానికి తిండి, కట్టుకునేందుకు బట్ట, చదువుకునే అవకాశాలు లేక దేశంలో ఎందరో అనాథలున్నారు. ఇక్కడి అనాథ బాలబాలికలు, ఇక్కడికి వచ్చినవారు వారి కష్టాలను దృష్టిలో పెట్టుకోవాలి. ఉపాధ్యాయులు మంచి యోగ్యులైనట్లయితే విద్యార్థులలో ఉన్నతభావం కలిగించగలరు' గాంధీ ఆనాడు ఇచ్చిన ఆ సందేశాన్ని గాంధీ అనంతర 75ఏళ్ల భారతదేశంలో వాళ్ల స్థితి ఎలా ఉందో ఈతరం యువత ఆలోచించాలి. ఈ దృష్టితోనే అనాధ పిల్లలను తెలంగాణ ప్రభుత్వం తమ బిడ్డలుగా భావించి వాళ్ల సంరక్షకులుగా మారింది. ఇంకా మనదేశంలో మతఘర్షణలు, కుల ఆధిపత్య ఘర్షణలు, పరువుహత్యలు, మనుషుల తలలను మతాల సంఖ్య పేరున లెక్కించుకోవడం, మనుషుల మధ్యవిద్వేషభక్తిని రగిలించడం ఎంత ప్రమాదకరమో మానవీయ సమాజమంతా ఆలోచించాలి. సమాజంలో ఉద్రిక్తతల స్థానంలో మానవీయ ప్రేమను పెంచే పాఠాలు తరగతి గదుల్లో సిలబస్‌లో లేనిపాఠాలుగా బోధింపబడాలి. 1929లో గాంధీమహాత్ముని సంచారంలో భాగంగా జగ్గయ్యపేటలో ధనకోటకొండకు ఎదురుగా జరిగిన సభలో గాంధీచేసిన ప్రసంగం నేటికినీ అవసరమైనది. 'మన స్వరాజ్యానికి మరొక మార్గం కూడా ఉన్నది. అది అస్పృశ్యత నివారణ. ఫలానా మనిషి అస్పృశ్యుడు అనటం అన్యాయం. మనుషుల మధ్య పేదవాళ్లు అని, హిందువులు, మహ్మదీయులు అని ఏవిధమైన బేధం ఉండకూడదని నా అభిప్రాయం. మానవులందరూ దేవుని బిడ్డలే కనుక విశ్వమానవ సౌభ్రాతృత్వామనే భావంతో మెలగాలని నా అభిప్రాయం' అని తన అంతరాత్మను ఆవిష్కరించి మాట్లాడారు. మహాత్ముడు గాంధీ తదితర దేశనేతలు తమ ప్రాణాల్ని బలిపెట్టి స్వరాజ్యాన్ని సాధించి మనకందిస్తే మనదేశంలో 75ఏళ్లలో ఏం జరిగిందన్న విషయాలను సింహావలోకనం చేసుకోవాలి. ఇంకా దేశంలో కుల, మత, ఆధిపత్య ఘర్షణలు జరగడం దేశం గుండెను పిండేస్తున్నాం. తక్కువ కులపోళ్లని వివక్షతో నేటికీవారిపై దాడులు జరుగుతున్నాయి. కొత్తతరం పిల్లల మనస్సులో మానవీయ మానవత్వ మందిరాలను నిర్మించడానికి బదులు తమ దురహంకార, కుల ఆధిపత్య మందిరాలను నిర్మించే పనిని కొందరు యధేచ్ఛగా చేస్తున్నారు. రాజకీయ అధికారాల కోసం, తాము గద్దెనెక్కటం కోసం సమాజంలో కుల, మత, వర్గ, వర్ణ విభజనలు తెస్తున్నారు. దీనంత ప్రమాదకరమైనది మరొకటి లేదు. దీన్ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు చైతన్యవంతంగా ఎదుర్కొనగలరు. ఈ విషయంలో దేశానికే ఆదర్శంగా నిలువగలరు. ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నించిన వారందర్నీ తిప్పికొట్టిన చరిత్ర ఈ నేలకుంది. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే ఒకింత గర్వంగా కూడా ఉంది. తెలంగాణ మతసామరస్యాన్ని నెలకొల్పిన వీరత్వ వారసత్వంకలది. ఇది పోరుగడ్డ. ఇక్కడ కుల, మత, ఆధిపత్యాలకు తావులేదని మన స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలు చాటి చెబుతున్నాయి. సమభావనను, సమరాజ్యాన్ని, సమతా మమతల మానవతా విలువలను తెలంగాణ తరగతి గదులు బోధిస్తున్నాయి. గాంధీ సినిమా చూసిన పిల్లలు తప్పకుండా గాంధీ ఆత్మకథ పేజీలు, స్వదేశ ఉద్యమాలు, గ్రామస్వరాజ్యాల గురించి చదివి తీరుతారు. శాస్త్రీయమైన దృక్పథంలో స్వర్ణోత్సవాల సందర్భంగా లక్షలాది మంది విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొని వజ్రోత్సవ దీప్తిని స్వాతంత్రోద్యమఖ్యాతిని చాటిచెబుతారు. ఇంకో వందేళ్లవరకు తెలంగాణలో చెక్కుచెదరని మతసామరస్యం వర్ధిల్లుతుందని భావితరాలను మన ఉపాధ్యాయలోకం సన్నద్ధం చేయాలి. ఇదే 75ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాలస్ఫూర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ●

(రచయిత: చైర్మన్, తెలంగాణ సాహిత్య అకాడమి)

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేరా?


అంకం నరేష్

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉత్తర్వునెంబర్ 317 ద్వారా బదలీ అయి వేర్వేరుప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ దంపతులకు సంబంధించి స్పౌజ్ బదలీలపై విద్యాశాఖ ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. భార్య ఒకజిల్లాలో, భర్త మరో జిల్లాలో, పిల్లలు ఎవరితో ఉండాలో వార్కెడ చదువుకోవాలో, వారు ఏ జిల్లా పరిధిలోకి వస్తారో తెలియని మానసిక ఒత్తిడిలో స్పౌజ్ ఉపాధ్యాయులు నలిగిపోతున్నారు. నూతన జోనల్ వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో క్యాడర్ వారీగా ఉపాధ్యాయులను సీనియార్టీ ఆధారంగా బదలీలు చేశారు. క్రమంలో దాదాపు ఐదువేల మంది భార్యాభర్తలు చెరొక జిల్లాకు బదలీ అయ్యారు. 19 జిల్లాల్లో స్పౌజ బదలీలకు అనుమతి ఇచ్చినప్రభుత్వం 13 జిల్లాలను బ్లాక్‌లో పెట్టడంతో దాదాపుగా 2069 మంది ఉపాధ్యాయులు గత ఎనిమిది నెలలుగా వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం కనికరించడంలేదు. ఉమ్మడి రాష్ట్రంలో అమల్లో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేస్తూ నూతన ప్రెసిడెన్షియల్ ఆర్డర్-2018 ఆగస్టు 29న వెలువడగా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు నెంబర్ 128 విడుదలచేసి 33జిల్లాలతో కూడిన నూతన జోనల్‌వ్యవస్థ ఏప్రిల్ 2021 నుండి అమల్లోకి తెచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వ శాఖల వారీగా పోస్టుల లోకల్ క్యాడర్ క్లాసిఫికేషన్ ఉత్తర్వులు విడుదల చేసింది. సీనియార్టీ ప్రతిపాదికన తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6, 2021న 317ఉత్తర్వులను అమల్లోకి తెచ్చి అలకేషన్ ప్రక్రియ పూర్తిచేసింది. ఈసందర్భంలో ఉపాధ్యాయ, ఉద్యోగ దంపతులు ఒకే జిల్లాలో పనిచేయాలనే తలంపుతో ప్రభుత్వం మెమో నంబర్ 1655 విడుదల చేసింది. దీనికి అనుగుణంగా 19జిల్లాలకు సంబంధించి దాదాపుగా 2400 స్పౌజ్ బదలీలు విద్యాశాఖ పూర్తిచేసింది. కానీ మిగతా 13 జిల్లాల్లో దరఖాస్తులు ఎక్కువ ఖాళీలు తక్కువ ఉన్నాయి. కావున రిక్రూట్మెంట్ సమస్య తలెత్తుతుందని షాక్‌గా చూసి అక్కడ బదలీల కౌన్సిలింగ్ జరపకుండా 13 జిల్లాలను బ్లాక్ చేసింది. దాదాపుగా 2069 ఉపాధ్యాయ దంపతుల గోడు పట్టించుకునే వారే కరవయ్యారు. 13 జిల్లాల్లో స్పౌజ్ బదలీలు జరగకుండా బ్లాక్‌లో పెట్టడంతో ప్రస్తుతం భార్య ఒకజిల్లాలో భర్త మరోజిల్లాలో వారిపిల్లలు కుటుంబ సభ్యులతో ఇంకో జిల్లాలో జీవిస్తున్నారు. స్పౌజ్ బాధితుల్లో సింహభాగం మంది మహిళా ఉపాధ్యాయులు ఉండడం వీరిలో అధిక శాతం మందికి ఐదు సంవత్సరాలలో పిల్లలు ఉన్నారు. ఈ మహిళా ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం 4-5 గంటలకు ఇంటి నుండి బయలుదేరి 100-300 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ రాత్రి 8-9 గంటలకు ఇంటికి చేరుకుంటున్నారు. దీంతో వారి పిల్లల ఆలనపాలన చూసేవారు కరవయ్యారు. అలాగే ఆరోగ్యం సరిగాలేని వృద్ధ తల్లిదండ్రులు, అత్తమామలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబాన్ని వదిలి వేరుగా ఉండలేక రోజు దూరప్రాంతాలకు ప్రయాణం చేస్తూ ఉద్యోగం చేయాల్సి రావడంతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబంతో మనశ్శాంతిగా ఉండలేకపోవడం, దూరప్రయాణం వల్ల అలసట వెరసి బోధన సామర్థ్యం, నాణ్యతపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రభుత్వానికి, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చి తమ సమస్యను పరిష్కరించాలని వివిధ రూపాల్లో వేడుకుంటున్న వారి కోరిక మాత్రం తీరడంలేదు. ఎక్కువమంది స్పౌజ్ బాధితులు ఉన్న హన్మకొండ, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్, కరీంగన్, సిద్ధిపేట జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలు ఎక్కువగా ఉన్నా కూడా విద్యాశాఖ అధికారులు ఆదిశగా ఆలోచన చేయడంలేదు. ఒంటరి మహిళలు వితంతులది మరోసమస్య. ప్రత్యేకకేటగిరిలో వారికి అవకాశం కల్పిస్తామని చెప్పినప్రభుత్వం ఇంతవరకు తగినచర్యలుతీసుకోలేదు. మెమోనెంబర్ 1655కు అనుగుణంగా ఇప్పటికైనా 13 జిల్లాల్లో నిలిచిపోయిన స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టాలి. ●

# రైతు బీమాలో మార్పులు రావాలి!

పులిరాజు

చావు అనేది కోటీశ్వరులకైనా కడు పేదవారికైనా ఏ వయసులోనైనా చాలా బాధాకరమే. ఆలోటును ఎవరు తీర్చలేనిది. ముసలితనంలో చనిపోతే ఆ కుటుంబానికి కొంత ఆసరాపోతుంది. కాని అదే యుక్తవయసులో చనిపోతే ఆ కుటుంబం రెండు తరాలు వెనుకబడిపోతుంది. ముఖ్యంగా భూమిని నమ్ముకుని వ్యవసాయం కొనసాగిస్తున్న వ్యవసాయదారులు దేశంలో 'అప్పులోపుట్టి, అప్పులో మరణిస్తున్నారు'. వ్యవసాయంలో గిట్టుబాటుకాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతిరోజు వార్తాపత్రికల్లో చూస్తూనే ఉన్నాం. వ్యవసాయదారుని మరణంతో ఆ కుటుంబం బజారులో పడకుండా ఉండడానికి తెలంగాణ ముఖ్యమంత్రి వ్యక్తి మరణిస్తే తెచ్చి ఇవ్వలేం కానీ ఆర్థికంగా కొంత మేరకు ఆ కుటుంబానికి భరోసా నివ్వవచ్చు అనే ఉద్దేశ్యంతో రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇలాంటి పథకాన్ని దేశంలోనే మొట్టమొదటిగా ప్రవేశపెట్టిన రాష్ట్రం తెలంగాణ. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నింటిలో విమర్శకు గురికాని ఏకైక పథకం రైతుబీమా. ఈ పథకం ద్వారా 71,550 రైతు కుటుంబాలకు మేలు జరిగింది. ఎవరు అవునన్నా, కాదన్నా ఈ పథకం మహాద్భుతమైనది. రైతులకు ఎంతో మేలు జరుగుతున్నది. ఈ రైతు బీమా పథకంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పట్టా ఉన్న ప్రతి ఒక్కరికి 18 నుండి 59 సంవత్సరాలలోపు ఏకారణం చేతనైనా చనిపోతే ఆ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా ఆ రైతు కుటుంబానికి ఎలాంటి షరతులు, పైరవీలు లేకుండా రెండు వారాల లోపు ఐదులక్షల రూపాయలు నామిని ఖాతాలో ఈ బీమా సంస్థ చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 18 నుంచి 59 సంవత్సరాలలోపు పట్టా ఉన్న ప్రతిరైతు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ఉంటే ఈ పథకానికి అర్హులు. ఈ పథకానికి ప్రభుత్వమే ప్రతి సంవత్సరం బీమా ప్రీమియం ఎల్ఐసికి చెల్లిస్తుంది. 2018-19 సంవత్సరానికి గాను ఒక్కొక్క రైతుకు 2271.50 రూపాయల ప్రీమియం ప్రభుత్వం చెల్లించింది. మొత్తం ప్రీమియం 710.58 కోట్లు. అర్హులైన రైతులు 31.27 లక్షల మంది. మొత్తం లబ్ధిదారులు (ఐదు లక్షల రూపాయల బీమా పొందినవారు) 17,620 మంది. 2019-2020 సంవత్సరానికి ఒక్కొక్క రైతుకు ప్రీమియం రూ.3457.50. మొత్తం ప్రీమియం రూ.1065.37 కోట్లు. అర్హులైన రైతులు 32.16 లక్షల మంది. లబ్ధిదారులు 18,793 మంది. 20201-21 సంవత్సరానికి ఒక్కొక్క రైతుకు ప్రీమియం 3486.90 పైసలు. మొత్తం ప్రమీమియం 1141.4 కోట్లు.



అర్హులైన రైతులు 32.73 లక్షల మంది. మొత్తం లబ్ధిదారులు 17,137 మంది. 2021-22 సంవత్సరానికి గాను ఒక్కొక్క రైతుకు ప్రీమియం 4068.50. మొత్తం ప్రీమియం 1450 కోట్ల రూపాయలు. అర్హులైన రైతులు 35.64 లక్షల మంది. మొత్తం లబ్ధిదారులు సుమారు 18వేలమంది. గత నాలుగు సంవత్సరాలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసికి 4,367 కోట్ల రూపాయలు ప్రీమియం చెల్లించి వివిధ కారణాలతో మరణించిన ఒక్కొక్క రైతు కుటుంబానికి ఐదులక్షల రూపాయల చొప్పున 71,550 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసి ద్వారా చెల్లించింది. ఈ రైతుబీమా మార్గదర్శకాల్లో ఉన్న పరిమితుల వల్లఎక్కువ మంది గ్రామీణ రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ పథకం కేవలం భూమిపై పట్టా హక్కులు కలిగి 18నుండి 59 సంవత్సరాలు వయసు వారికి మాత్రమే వర్తింపచేయడానికి మూలంగా అనేకమంది ఈ పథకం బయట ఉండిపోతున్నారు. ముఖ్యంగా భూమి ఉన్నాసరే 59 సంవత్సరాల వయస్సు పైబడిన రైతులకు, కౌలు రైతులు, ఆదివాసి పోడు రైతులు, (79శాతం వ్యవసాయ పనులు చేస్తున్న స్త్రీలు) భూమిహక్కులు లేని మహిళారైతులకు, కులవృత్తుల వారికి వర్తించడం లేదు. తెలంగాణలో దాదాపుగా భూమి పట్టా హక్కులు ఇంటిపెద్దల పేరుమీద ఉండి ఆ కుటుంబంలో 18 సంవత్సరాలు పైబడిన మగ, ఆడ రైతులు వ్యవసాయం చేస్తూ మరణించిన వారికి పథకం వర్తించడం లేదు. ప్రస్తుతం తెలంగాణ జనాభా సుమారు మూడు కోట్ల 80 లక్షలు. వీరిలో గ్రామీణ జనాభా 61 శాతం అంటే 2కోట్ల 32లక్షల మంది. ప్రతి వెయ్యిమంది జనాభాలో మరణాల రేటు ఎనిమిది శాతంఉంది. దీని ప్రకారం రాష్ట్రంలో ప్రతి సంవత్సరం గ్రామీణ జనాభా మరణాలు సుమారు 1,85,744 మంది. 15 నుండి 59 సంవత్సరాల వయస్సు మధ్య మరణాలరేటు 2019 సంవత్సరంలో 35.1 శాతం. దీన్ని బట్టి గ్రామీణ ప్రాంతంలో 15 నుండి 59 సంవత్సరాల వయస్సు మరణాలు 65,196 మంది. కానీ రైతు బీమా 2018 సంవత్సరంలో 17,620 మందికి మాత్రమే అందింది. అంటే మొత్తం మరణాలలో ఎంత శాతం బీమా వర్తిస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. భూమిలేని చేతివృత్తుల వారు, పశుపోషకులు, మేకల, గొర్రెల పెంపకం దారులు గీతకార్మికులు, ఒంటరి మహిళలు ఉన్నారు. 59 సంవత్సరాలు పైబడిన రైతులు ఎవరికీ కూడా ఈ బీమా వర్తించడం లేదు. 15ఆగస్టు 2022 నుండి 2022-2023 సంవత్సరానికి కొత్త రైతు బీమా పథకం రెన్యూవల్ కాబోతుంది. కావున ప్రభుత్వం కొన్ని సవరణలు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుంది. రైతు బీమా పథకంలోకి గ్రామీణ ప్రజలను అందరిని తీసుకురావాలి. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. 75 సంవత్సరాల వయసుపైబడిన వారికి కూడా రైతుబీమా వర్తింపచేయాలి. (వ్యవసాయదారులు వయస్సుతో సంబంధం లేకుండా చనిపోయే వరకు వ్యవసాయం చేస్తారు. కాబట్టి 75 సంవత్సరాల వరకు రైతుబీమాని వర్తింపచేయాలి. ●

## షిండే కొత్తకేబినెట్ మంత్రులకు శాఖల కేటాయింపు



**ముంబయి, ఆగస్టు 14:** మహారాష్ట్ర ముఖ్య మంత్రి కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రులకు శాఖలు కేటాయింపులు జరిపారు. బిజెపికి సంబంధించి నంతవరకూ కీలకమైన శాఖలను సాధించుకున్నది. డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ హోం, ఫైనాన్స్, ప్లానింగ్, న్యాయం జలవనరులు ఇతర శాఖలను తీసుకున్నారు. సీనియర్ బిజెపి నాయకులు రాధాకృష్ణ విఖేపాటిల్, సుధీర్ ముంగంటివార్‌లకు రెవెన్యూ అటవీశాఖలను కేటాయించారు. షిండే తన ఇద్దరుసభ్యుల కేబినెట్‌ను ఈనెల 9వ తేదీ విస్తరించిన సంగతి తెలిసిందే. ఫడ్నవిస్ ఫైనాన్స్,ప్లానింగ్‌శాఖలు కూడా నిర్వహిస్తారని, రాధాకృష్ణ విఖేపా టిల్ కొత్త రెవెన్యూమంత్రిగా ఉంటారు. సుధీర్ ముంగంటివార్‌కు అటవీశాఖను కేటాయించినట్లు సిఎంఒ ఒక ప్రకటన విడుదలచేసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రకాంత్ పాటిల్ ఉన్నత, సాంకేతిక విద్య మంత్రిగాను, పార్లమెంటరీ వ్యవహారాలను కూడా నిర్వహిస్తారు. ఇక షిండేగ్రూప్ శివసేన రెబెల్స్‌వర్గంగా ఉన్న దీపక్ కేసార్కర్ కొత్తపాఠశాల విద్యా మంత్రిగాను, అబ్దుల్ సత్తార్‌కు వ్యవసాయశాఖను కేటాయించారు.

## ఖజరారే పాటకు వీల్‌చైర్‌లోనే డాన్స్‌చేసిన ఝున్‌ఝున్‌వాలా



**ముంబై,ఆగస్టు 14:** ఓపక్క అనారోగ్యం వెంటాడుతున్నా, మరోపక్క పెట్టుబడులతో బిజీగా ఉన్నప్పటికీ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా నిరంతరం ఎంతో ఉత్సాహంగా కనిపించేవారు. ఆయన చనిపోయినట్లు బ్రీచ్‌కాండీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించిన కొన్ని గంటలకే కాంగ్రెస్‌నేత సంజయ్‌నిరుపమ్ ఒక విడియోను ఆయన ట్విట్టర్‌లో షేర్‌చేసారు. ఆ విడియోలో ఏస్ ఇన్వెస్టర్ బాలివుడ్ పాట కజ్రారే పాటకు డాన్స్‌చేస్తుండటం కనిపించింది. బంటి ఔర్ బబ్లీ సినిమాలోని ఆ పాటకు వీల్‌ఛైర్‌లోనే ఉండి రాకేష్ ఝున్‌ఝున్‌వాలా ఆపాటకు డాన్స్‌చేసారు. ఆయన రెండు కిడ్నీలు విఫలం కావడంతో ఆయన డయాలసిస్‌పైనే నడుస్తున్నారు. ఆయన డ్యాన్స్‌చేయాన్ని చూస్తే ఏపరిస్థితుల్లో అయినా సరే తాను ఉల్లాసంగానే ఉంటానని చెపుతున్నట్లుగా ఉంది. ఆపాటకు వీల్‌చైర్‌లోనే ఉంటూ ఉల్లాసంగా నృత్యం చేయడాన్ని ఆయన సన్నిహితులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా ఎంతో ఆశ్చర్య పోయారు. ఝున్‌ఝున్‌వాలా చివరిసారిగా ఆకాశ ఎయిర్ ప్రారంభం సందర్భంగానే కనిపించారు. ఈనెల ఏడవ తేదీనే ఆకాశ ఎయిర్ మొట్టమొదటి విమానం సర్వీసులు ప్రారంభించింది. ఈసందర్భంగానే ఝున్‌ఝున్‌వాలా మాట్లాడుతూ సాధారణంగా ఒక బిడ్డ జన్మించేందుకు తొమ్మిది నెలలు పడుతుందని, కానీ ఆకాశ ఎయిర్ ప్రారంభించేందుకు 12నెలలు పట్టిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. కేంద్ర పౌరవిమానయానశాఖ సహకారం లేనిదే ఆకాశను ప్రారంభించలేకపోయామని తెలిపారు. ప్రపంచంలో మొట్టమొదటిసారి కేవలం 12నెలల్లోనే ఒక ఎయిర్‌లైన్స్ ఆవిర్భవించిందని ఆయన ప్రకటించారు. విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆకాశ ఎయిర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. తన ప్రసంగం తర్వాతఝున్‌ఝున్‌వాలా తనమొట్టమొదటివిమానంలోకూడా ప్రయాణించారు.

## ఖాతాదారుల డిపాజిట్లపై వడ్డీ రేటు పెంచిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** బ్యాంకింగ్ రంగంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వివిధ బ్యాంకులు తమ వినియోగదారులకు తీపి కబురు అందిస్తున్నాయి. ఆయా బ్యాంకులు పలు రకాల డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఎస్‌బిఐ తన 44 కోట్ల మంది ఖాతాదారులకు శుభవార్త అందించింది. ఫిక్సెడ్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లను ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త రేట్లు ఈ నెల 13వ తేదీ నుండి అమల్లోకి వచ్చినట్లు తన అధికారిక ఖాతా ట్విట్టర్‌లో వెల్లడించింది. రెండు కోట్ల రూపాయల కంటే తక్కువ ఉన్న ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచినట్లు తెలిపింది. వివిధ కాలపరిమితి కలిగిన ఫిక్సెడ్ డిపాజిట్లపై బ్యాంక్ 15 బేసిస్ పాయింట్లు పెంచింది. వినియోగదారులకు 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకూ ఫిక్సెడ్ డిపాజిట్లపై 2.90 శాతం నుండి 5.65 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్లకు 3.40 శాతం నుండి 6.45 శాతం వరకూ వడ్డీ రేట్లను ఇస్తోంది. ఇక 7 నుండి 45 రోజల ఫిక్సెడ్ డిపాజిట్లపై 2.90 శాతం, 46 రోజుల నుండి 179 రోజుల కాలానికి 3.90 శాతం, 180 రోజుల నుండి 210 రోజులకు 4.55 శాతం, 211 రోజుల నుండి 1 సంవత్సరం కంటే తక్కువ వాటికి 4.60 శృాతం, 1 నుండి 2 సంవత్సరాలకు 5.95 శాతం, 2 నుండి 3 సంవత్సరాలకు 6 శాతం, 3 నుండి 5 సంవత్సరాలకు 6.10 శాతం, 5 నుండి 10 సంవత్సరాలకు 6.45 శాతం చొప్పున వడ్డీ రేట్లు పెంచింది.

## కోలుకుంటున్న సాల్మన్ రష్దీ...వెంటిలేటర్ తొలగింపు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యూయార్క్‌లో శుక్రవారం రాత్రి దుండగుడి చేతిలో తీవ్రంగా గాయపడ్డ వివాదాస్పద రచయిత సాల్మన్ రష్దీ ఆరోగ్యం కొంత మెరుగు పడింది. రష్దీకి అమర్చిన వెంటిలేటర్‌ను తొలగించినట్లు ఆయన సన్నిహితుడు అండ్రూ వైలీ ఆదివారం నాడు అమెరికాలో మీడియాకు తెలిపారు. ప్రస్తుతం రష్దీ కొంతమేర కోలుకోవడంతో పాటు మాట్లాడుతున్నాడని, అయితే విషమ పరిస్థితులనుంచి ఇంకా పూర్తిగా బయటపడలేదని వైద్యులు వెల్లడించినట్లు వైలీ తెలిపారు. మరోవైపు రష్దీపై జరిగిన దాడిని అమెరికా అ ధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్‌లు ఖండించారు. ఈ దాడి హేయమైనదని, భయానకమై నదని వారు తెలిపారు. రష్దీ రచనలు స్వేచ్ఛకు నిదర్శనంగా వుంటాయని, భావ ప్రకటనకు కట్టుబడే విధంగా వుంటాయని బైడెన్ దంపతులు తెలిపారు. కాగా ఈ దాడికి కారణమైన న్యూజెర్సీకి చెందిన ఆది మతార్‌ను అమెరికా పోలీసులు అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని విచారించసాగారు. ఇతనికి ఇరాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు.

## జెరూసలెంలోని పవిత్ర స్థలంలో కాల్పులు: ఏడుగురికి తీవ్ర గాయాలు

**జెరూసలెం, ఆగస్టు 14:** ఇజ్రాయెల్‌లో అత్యంత పవిత్ర స్థలమైన జెరూసలెంలో కాల్పులు చోటు చేసుకొన్నారు. దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ఇప్పటివరకు ఏడుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. అత్యంత పవిత్రమైన వెస్టర్న్ వాల్ సమీపంలో నిలిపి ఉంచిన కారు నుంచి ఓ బస్సును లక్ష్యంగా చేసుకుని ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది. ఈదాడి తర్వాత దుండగులు పరారయ్యారు. భద్రతా సిబ్బంది వారి కోసం వేట మొదలుపెట్టారు. దీనిని ఉగ్రదాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. దుండగులు బస్సుకోం వేచి ఉండి మరీ కాల్పులు జరిపినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. ఈ బస్సు పూర్తిగా ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఈ బస్సు కింగ్‌డేవిడ్ సమాధివద్ద ఆగగానే కాల్పులు మొదలయ్యాయి. తీవ్రంగా గాయపడిన చాలా మందికి వైద్య చికిత్స అందిస్తున్నట్లు అక్కడి అధికారులుపేర్కొన్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో ఓ మహిళ కూడా ఉన్నారు. మరోవైపు యాత్రికులు వెస్టర్న్‌వాల్ వైపువెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు.

## బ్యాంకు లూటీకి సొరంగం తవ్విన దొంగలు : మధ్యలోనే కూలిన సొరంగం

**వాటికన్, ఆగస్టు14:** రోమ్‌లోని వాటికన్ సిటీలో మూసిఉన్న బ్యాంకును దోచేయాలని ఓ దొంగల ముఠా భావించింది. అయిదుగురు సభ్యులు గల ఆ ముఠా ఏకంగా సొరంగం తవ్వి అందులో నుంచి బ్యాంకు లోపలికి వెళ్లి లూటీ చేయాలని భావించింది. ఓ మూసిఉన్న దుకాణంలో నుంచి సొరంగాన్ని తవ్వడం మొదలుపెట్టింది. అయితే ఆముఠాకు ఊహించనిఘటన ఎదురైంది. ఉన్నట్లుండి ఆసొరంగం కూలిపోయింది. ఎలాగోలా నలుగురు సభ్యులు బయటపడగా ముఠా నాయకుడు మాత్రం అందులోనే చిక్కుకు పోయాడు. దీంతో ఏం చేయాలో బోధపడని సభ్యులు పోలీసులకు ఫోన్ చేసి వివరిం చారు. సహాయక బృందాలతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆరుమీటర్ల లోతులో ఉన్న అతడిని కాపాడేందుకు నానా అవస్థలుపడ్డారు. సమాంతంగా మరో గోతిని తవ్వారు రక్షించండి ఈసొరంగంలో నుంచి బయ టికు తీసుకెళ్లండి అంటూ అరుపులు వినిపించగా అతడికి పైపుల ద్వారా ఆక్సిజన్‌తోపాటు ద్రవరూపంలో ఆహారాన్ని అందించి బయటకు తీశారు. గాయాలతో ఉన్న దొంగను ఆసుపత్రికి తరలించారు. ఆపై మిగతా నలుగురిని సైతం అదుపులోకి తీసుకున్నారు.

# అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గని భారత్ సర్వస్వతంత్ర విధానం భేష్!


## పాక్‌సభలో జైశంకర్ విడియో ప్రదర్శించిన మాజీ ప్రధాని ఇమ్రాన్



**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ భారత్‌పైమరోసారి ప్రశంసల జల్లుకురిపించాడు. లాహోర్‌లో జరిగిన ఓ సభలోప్రసంగిస్తూ భారత్ అనుసరిస్తున్న సర్వ స్వతంత్ర విదేశాంగ విదానాన్ని కొనియాడారు. అంతేకాదు భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ విడియోను కూడా ఇమ్రాన్ ఆసభలో ప్రదర్శించారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌ను పాశ్చాత్యదేశాలు విమర్శిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లోను అమెరికా ఒత్తిడిని తట్టుకుని భారత్ దృఢంగా నిలబడిందని ఇమ్రాన్ అన్నారు. స్లొవేకియాలో జరిగిన బ్రటిస్లావా ఫోరమ్‌సదస్సులో భారత విదేశాంగమంత్రి జైశంకర్ తమ బాణి స్పష్టంగా వినిపించారన్నారు. భారత్, పాకిస్థాన్‌లకు ఒకేసమయంలో స్వాతంత్ర్యం వచ్చిందని తమ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారత్ సొంత విదేశాంగ విధానం రూపొందించుకుంటే షెహబాజ్‌షరీఫ్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ విడియోను చూడండి రష్యానుంచి చమురు కొనద్దని చెప్పడానికి మీరెవరు అంటూ జయశంకర్ ధైర్యంగా అడుగుతున్నారు. రష్యానుంచి యూరప్‌దేశాలు గ్యాస్ కొనుగోలు చేయడంలేదా అని నిలదీస్తున్నారు. సర్వస్వతంత్ర దేశం అంటే ఇలా ఉండాలి అంటూ ఇమ్రాన్‌ఖాన్‌సభలో జైశంకర్ విడియోను ప్రదర్శించారు. భారత్ ఇలా ఉంటే పాకిస్థాన్‌మాత్రం రష్యా చమురు కొనుగోలు విషయంలో అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గుతోందని అన్నారు. అమెరికాను ఎదిరించేధైర్యం చేయలేకపోతోందని విమర్శించారు. అమెరికాకు మిత్రపక్షం అయి ఉండి కూడా భారత్ తన ప్రజల అవసరాల కోసం ధైర్యంగా నిలిచిందని అభినందించారు.

# ప్రపంచ దేశాల్లో కరోనా ఉధృతి

## 59.49 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 64.53 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, ఆగస్టు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు కొత్తగా వస్తున్నాయి. గత 24 గంటల్లో 3.87 లక్షలమందికిపైగా వైరస్‌బాధితులు వెలుగులోకి వచ్చారు. యప్రతి పదిలక్షల జనాభాలో 76,326 మందికి కరోనాసోకుతుంటే వారిలో 828 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 59.49 కోట్ల మందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 64.53 లక్షల మంది చనిపోయారు మరో 45,666 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 56.80 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.86 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.89 లక్షలమంది చనిపోయారు. మరో 9433 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.24 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 9807 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.65 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 14.55 లక్షల మంది చినపోయారు. మరో 14,705 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.78 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 7299 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.30 కోట్లమందికి కరోనాసోకి 13.20 లక్షలమంది చనిపోయారు. మరో 10,578 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.06 కోట్లమందికిపైగా ఉంటే మరో 10.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్ల మందికి కరోనాసోకి 2,57,116 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,06,431 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే మొత్తం 1.18 కోట్ల మందికిపైగా కరోనాబాధితులు నమోదు కాగా వారిలో 18,114మందిచనిపోయారు. రికవరీలు 1.5కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,49,799 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 14,092, మృతులు 41

## దేశంలో మొత్తం బాధితులు 4,42,53,464

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 14,092 కేసులు నమోదయ్యాయి. 41 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,53,464కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,09,566మంది కోలుకోగా 1,16,861మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.54 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,70,258కి చేరగా, 79,10,243మంది వరకు కోలుకున్నారు. 1,48,168మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 67,36,389కి చేరింది. అందులో 66,56,578 మంది కోలుకున్నారు. 70,638మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,29,446కి చేరింది. అందులో 39,79,155 మంది కోలుకున్నారు. 40,186మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,58,029కి చేరింది. అందులో 35,12,316 మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,13,178మందికి కరోనా సోకింది. 20,83,963మంది కోలుకున్నారు. 23,583మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,01,547కి చేరింది. అందులో 20,73,998మంది కోలుకున్నారు. 21,417మందిమరణించారు. దేశరాజధాని ఢిల్లీలో 19,82,433 మందికి కరోనా సోకగా, అందులో 19,47,952మంది డిశ్చార్ అయ్యారు. 26,367మంది మరణించారు. ఒడిశాలో 12,88,131 మందికి కరోనా సోకగా, అందులో 12,78,849మంది కోలుకున్నారు. 9126మంది మరణించారు.

# ఆర్థిక సంక్షోభం అంచున బంగ్లాదేశ్

## అంత ప్రమాదమేమీ లేదంటున్న పాలకులు



**ఢాకా, ఆగస్టు14:** భారత్ చుట్టుపక్కల దేశాలు ఆర్థిక సంక్షోభం అంచులకు చేరుకుంటున్నాయి. ఇటీవల శ్రీలంక దివాలా తీయగా పాకిస్థాన్ దివాలా అంచుకు చేరింది. మరో పొరుగు దేశమైన బంగ్లాదేశ్ కూడా అంతర్జాతీయ ద్రవ్యనిధి వద్దకు బెయిల్‌ఔట్ ప్యాకేజీ కోసం వెళ్లింది. రానున్న మూడేళ్లలో 4.5 బిలియన్ డాలర్లు ఇవ్వాలని కోరింది. మరోవైపు బంగ్లాదేశ్ పాలకులు మాత్రం ఆర్థికంగా దేశానికి ఎటువంటి ఇబ్బంది లేదని చెబుతునా న్నరు. తక్కువ వడ్డీతో లభించే రుణాలను అవసరాలకు వాడుకోవడానికి ఓ మార్గంగా వాడుకొంటున్నట్లు సమర్థించుకొంది. కానీ, వాస్తవాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. బంగ్లాదేశ్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి. 416 బిలియన్ డాలర్ల జిడిపితో ప్రపంచంలోనే 33వ స్థానంలో ఉంది. ఈ దేశ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా వ్యవసాయం, సర్వీస్ సెక్టార్లపై ఆధారపడి ఉంది. జిడిపిలో 56 శాతం ఉన్న దేశ సర్వీస్ సెక్టార్ కొవిడ్ కారణంగా బాగా దెబ్బతింది. దీంతో 11 లక్షల మంది నిరుద్యోగులయ్యారు. మరో వైపు బంగ్లాదేశ్ ఎగుమతుల్లో 84 శాతం వాటా ఉన్న రెడిమేడ్ దుస్తుల డిమాండ్ కూడా కొవిడ్ లాక్‌డౌన్ల కారణంగా దెబ్బతింది. ఆర్డర్లు లభించకపోవడం, రద్దుకావడం, చెల్లింపుల్లో ఆలస్యాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. విదేశాల్లో నివసించే బంగ్లాదేశ్ వాసులు స్వదేశానికి పంపించే మొత్తాలు కూడా గణనీయంగా తగ్గాయి. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం అత్యధికంగా విదేశాల నుంచి రెమిటెన్సెస్‌లు అందుకునే దేశాల్లో బంగ్లాదేశ ఏడో అతిపెద్ద దేశం. 2020,21లో 24.77 బిలియన్ డాలర్లు అందుకోగా ఆ తర్వాతి యేడాది 21. 03 బిలియన్ డాలర్లకు తగ్గిపోయింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా చమురు రేట్లు గణనీయంగా పెరగడం కూడా బంగ్లాదేశ్‌కు శాపంగా మారింది. ఫలితంగా దేశ వాణిజ్య లోటు 33 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది చాలా ఎక్కువ. దీంతోపాటు దేశ రిజర్వు కరెన్సీ నిలువలు 40 బిలియన్ డాలర్ల కంటే కిందకు చేరిపోయాయి. జులై 27 నాటికి 39.48 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫలితంగా బంగ్లాదేశ్ టకా విలువ మే నెలలో డాలర్‌కు 86 టకాలు ఉండగా ప్రస్తుతం సుమారు 94 టకాల వద్ద కొనసాగుతోంది. దీనికి అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు ఆజ్యం పోశాయి. డాలర్ డిమాండ్ గణనీయంగా పెరిగింది. బంగ్లాదేశ్ చరిత్రలో ఎన్నడూ లేనంత స్థాయిలో ఆగస్టు 5వ తేదీన ఇంధన ధరలను ఇటీవల పెంచారు. డీజిల్, కిరోసిన్ ధరల్లో 42.5 శాతం, పెట్రోల్‌పై 51.1 శాతం, ఆక్టేన్‌పై 51.7 శాతం ధరను పెంచారు. ఫలితంగా డీజిల్ కిరోసిన్ 34 టకాలు పెరిగి 114 టకాలకు, పెట్రోల్ 86 టకాలు పెరిగి 130 టకాలకు, ఆక్టేన్ కూడా 89 టకాలు పెరిగి 135 టకాలకు చేరింది. దీంతో బంగ్లాదేశ్‌లో ఆందోళనలు చోటు చేసుకొంటున్నాయి. ఢాకా ఐఎంఎఫ్ వద్ద 4.5 బిలియన్ డాలర్ల రుణంతో పాటు పలు సంస్థల వద్ద అప్పుల కోసం యత్నిస్తోంది. ప్రపంచబ్యాంక్ వద్ద బిలియన్ డాలర్ల రుణం కోసం యత్నాలు చేస్తోంది. వివిధ సంస్థల నుంచి 2. 5 బిలియన్ డాలర్ల రుణం కోసం యత్ని స్తోంది. బంగ్లాదేశ్ అంతర్గతంగా బ్యాంకింగ్ వ్యవస్థ కూడా ఇబ్బందుల్లో ఉంది. ఒక్క 2019లోనే 11.11 బిలియన్ డాలర్ల రుణాలు దేశీయంగా ఎగవేసినట్లు ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ వెల్లడిస్తోంది. కానీ ఐఎంఎఫ్ మాత్రం ఈ ఎగవేతల మొత్తం కనీసం రెట్టింపు ఉండవచ్చని చెబుతోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ వద్ద ఉన్న రిజర్వులు కొన్ని నెలల విదేశీ చెల్లింపులకు మాత్రమే సరిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ దేశ ఎగుమతులు పెరిగి విదేశీ కరెన్సీ రిజర్వులు పుంజుకోకపోతే ఆ దేశం మరిన్ని ఆర్థిక కష్టాలు ఎదుర్కొనక తప్పదు.

## భిన్న వైరుధ్యాలను నిర్వహించడం భారత్‌కే సాధ్యం: ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్



**ముంబయి, ఆగస్టు 14:** వైవిధ్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించే విషయంలో యావత్ ప్రపంచం భారత్ వైపే చూస్తోందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. అయితే దేశంలో గతంలో ఎన్నో చారిత్రక ఘటనలు జరిగినప్పటికీ వాటిని మనకు చెప్పలేదని లేదా వాటి గురించి సరైన విధంగా పేర్కొనలేదని స్పష్టం చేశారు. భారత్..2047 మై విజన్ మై యాక్షన్ ' అనే పేరుతో నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ అధినేత ఇలా మాట్లాడారు. వైవిధ్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించే విషయానికి వచ్చినప్పుడు ప్రపంచ దేశాలు భారత్‌వైపు వేలును చూపుతాయి. ప్రపంచం మొత్తం వైరుధ్యాలతో నిండిపోయింది. కానీ ఈ భిన్న వైరుధ్యాలను నిర్వహించడం అనేది భారత్‌కు మాత్రమే సాధ్యం. ఇక చారిత్రక సంఘటనపై మనకు సరైన విధంగా బోధించలేదు. ఉదాహరణకు సంస్కృత వ్యాకరణం పుట్టింది భారత్‌లో కాదు. దానిపై మనం ఎప్పు డైనా ప్రశ్నించామా? అందుకు ప్రధాన కారణమేమిటంటే మొదటగా మనం మన సొంత జ్ఞానాన్ని మరిచిపోయాం. తర్వాత వాయువ్య ప్రాం తం నుంచి వచ్చిన పరదేశీయులు మన భూమిని ఆక్రమించుకున్నారు అని మోహన్ భగవత్ పేర్కొన్నారు. ఆ సమయంలో మనం కులం వంటి ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అయినప్పటికీ ఇటువంటి వాటికే పరిమితం కాకుండా విశాల హృదయంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ వివరించారు. దేశంలోని భాషలన్నీ జాతీయ భాషలేనని పేర్కొన్న భగవత్ వివిధ కులాలకు చెందిన వారందరూ తమవారేనన్నారు. అటువంటి ప్రేమానురాగాలు మనకు కావాలిన మోహన్ భగవత్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఈజిప్టు చర్చిలో అగ్నిప్రమాదం: 41 మంది మృతి

**కైరో, ఆగస్టు 14:** ఈజిప్టు రాజధాని కైరోలో అబూ సిఫైనే చర్చిలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి జరిగిన భారీ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. తప్పించుకునే వీలులేకపోవడంతో చర్చికి వచ్చిన భక్తులందరూ మంటల్లో చిక్కుకుపోయారు. ఇక్కడి అబూ సిఫైనే చర్చిలోప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని చర్చి నిర్వాహకులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేసింది. ఈ ఘటనపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌ఫతా అల్‌సిసి దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. సంఘటన స్థలంలో వెంటనే సహాయక చర్యలుచేపట్టాలంటూ ప్రభుత్వశాఖలను ఆదేశించారు. అయితే ఈ చర్చి కాప్టిక్‌ప్రజలకు సంబంధించినది. మధ్యప్రాచ్యంలో కాప్టిక్ వర్గం అత్యంత పెద్దదైన క్రైస్తవ సమాజంగా గుర్తింపుపొందింది. ఈజిప్టు జనాభా 103 మిలియన్లు కాగా అందులో పది మిలయన్లమంది కాప్టిక్‌ప్రజలే. అయితే ముస్లిం మెజార్టీ దేశం ఈజిప్టులో కాప్టిక్ ప్రజలపై హింస ఎక్కువ చోటు చేసుకుంటున్నదని ఆ వర్గం ప్రజలు ఆరోపిస్తున్నారు.



## హైవేపై రోడ్డుప్రమాదం: ఆరుగురు మృతి

**భీడ్(మహారాష్ట్ర), ఆగస్టు 14:** మహారాష్ట్రలోని భీడ్ జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఆదివారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డుప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. యమంజార్ సంబా, పటోడా హైవేపై రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఉదయం 5.30 గంటలసమయంలో కారు మరో వాహనం ఢీకొనడంతో కారులో ఉన్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదం తీవ్రస్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద ధాటికి కారు మొత్తం నుజ్జునుజ్జు అయిపోయింది. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిసరాలను పరిశీలించారు. సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మృతుల్లో ఐదుగురు ఒకే కుటుంబానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వారంతా ఒక వివాహ వేడుకకు వెళుతున్న సందర్భంలో వారిని మృత్యువు కబళించినట్లు తెలుస్తోంది. కుటుంబానికి చెందిన ఐదుగురు కారులో పూణెలో జరుగుతున్న పెళ్లికి వెళుతున్నట్లు తెలుస్తోంది. అయితేప్రమాద వశాత్తూ వారి కారు ఒక టెంపోను ఢీకొట్టిందని పోలీసులు వెల్లడించారు. కాగా పోలీసులు రెండు వాహనాలను క్రేన్ సాయంతో వేరు చేసి తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


## కోర్టు ఆవరణలోనే భార్య గొంతుకోసి హత్యచేసిన భర్త



**హాసన్(కర్ణాటక), ఆగస్టు 14:** కర్ణాటకలోని ఒక కోర్టు ఆవరణలోనే భార్యను కత్తితో గొంతుకోసిన భర్త ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఏడేళ్లకిందట వివాహ మైన వీరిరువురూ విభేదాలతో విడిపోయి కోర్టుకు వెళ్లారు. కౌన్సెలింగ్ చేసినచ్చ జెప్పడంతో కలిసి ఉంటామన్నారు. కౌన్సెలింగ్ హాల్‌నుంచి బయటికి వచ్చిన కాసే పటికే భర్త ఓ కత్తి తీసుకుని భార్య గొంతుకోసి చంపేశాడు. కర్ణాటకలోని హాసన్ జిల్లా హాలెనరసిపుర కుటుంబ తగాదాల కోర్టు ఆవరణలో ఈసంఘటన జరి గింది. హాసన్ జిల్లాకు చెందిన శివకుమార్ చైత్ర అనే మహిళకు ఏడేళ్లక్రితం వివా హం జరిగింది. ఇద్దరిమధ్య విభేదాలు తలెత్తడంతో కొంతకాలం నుంచి వేరుగా ఉంటున్నారు. ఇటీవలి ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకు న్నారు. ఈ క్రమంలో కోర్టు అధికారులు వారిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. విభేదాలను పరిష్కరించుకుని కలిసి జీవించాల్సిందిగా సూచించారు. కౌన్సెలింగ్ సెషన్‌లో అందుకు ఇద్దరూ అంగీకరించి కలిసిఉంటామని అధికారులకు చెప్పారు. కోర్టులోని కౌన్సెలింగ్ గదినుంచి బయటికి వచ్చాక కాసేపు ఆవరణలో నిలబడ్డారు. చైత్ర బాత్రూంకోసం వెళుతుండగా శివకుమార్ ఒక్కసారిగా ఆమె వైపు దూసుకువెళ్లాడు. అప్పటికే వెంట తెచ్చుకున్న పెద్ద కత్తితో చైత్ర గొంతు కోసేసాడు. ఆమె రక్తపు మడుగులో పడిపోగానే పారిపోయేందుకు ప్రయత్నించాడు. కానీ అక్కడ ఉన్న కొందరు శివకుమార్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రక్తపు మడుగులో పడిపోయిన చైత్రను బంధువులు అక్కడున్నవారు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్దిసేపటికే చనిపోయింది. శివకుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, అసలు కౌన్సెలింగ్ సెషన్ తర్వాత ఏంజరిగిందన్న అంశంపై దర్యాప్తుచేస్తున్నామని పోలీసులుతెలిపారు. శివకుమార్ కోర్టు కాంప్లెక్స్‌లోకి కత్తిని ఎలా తీసుకురాగలిగాడన్న దానిపై విచారణ చేస్తున్నామని చెప్పారు.

## జమ్ముకాశ్మీర్‌చరిత్రలో తొలిసారి భారీ తిరంగా యాత్ర

### లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా



**శ్రీనగర్, ఆగస్టు 14:** జమ్ముకాశ్మీర్‌లో పాకిస్తానీ జెండాలు తరచూ కకనిపించడం చరిత్రలో ఉండేదని మొట్టమొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా భారత జాతీయ జెండాలు కనిపిస్తున్నాయని కేంద్రపాలితప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా వెల్లడించారు. తిరంగా యాత్రను దాల్‌లేక్‌లో నిర్వహిస్తూ మాట్లాడిన గవర్నర్ పాకిస్థానీ జెండాలు కనిపించడం జమ్ముకాశ్మీర్‌లో తరచూ జరుగుతుండేదని, ఇపుడు కేవలం ఇకపై జాతీయ జెండామాత్రమే ఎగురుతుందని సిన్హా అన్నారు. అంతకుముందు కాలంలో జాతీయ జెండా యాత్రలు ర్యాలీలు అత్యంత తక్కువగ ఆమాత్రమే జరిగేవని, ఇపుడు తీసుకుంటున్న చర్యల కారణంగా ప్రజలుసైతం జాతీయ జెండా ఎగరవేసేందుకు ముందుకువస్తున్నారన్నారు. కాశ్మీర్‌లోయలో తిరంగా యాత్ర మొట్టమొదటిసారిగా జరుగుతోందని, అందులోనూ14వ తేదీ నిర్వహించడం పాత జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో ఎదురవుతున్న సెక్యూరిటీ సవాళ్ల మధ్య కూడా తిరంగాయాత్ర జరుగుతున్నదని ఆయన అన్నారు. ఎన్ని భద్రతా సవాల్లు వచ్చినా పాకిస్తానీ జెండాలు ఎగరవేసేందుకు కుట్రలు జరిగేవని ఇపుడు కేవలం జాతీయ జెండామాత్రమే కనిపిస్తుందని అన్నారు. సైన్యం, సరిహద్దు భద్రతాదళం, సిఆర్‌పిఎఫ్, జమ్ముకాశ్మీర్‌పోలీసులు ఈ తిరంగాయాత్రలో పాల్గొనడంతోపాటు భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రగతి పథంలో దక్షిణ మధ్య రైల్వే

## - సమిష్టి కృషితో లక్ష్యాలను సాధిద్దాం

## - రైల్వే జీఎం 76వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశం



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 13 ప్రభాతవార్త:** రైల్వే సిబ్బంది సమిష్టికృషి ఫలితంగా, దక్షిణ మధ్య రైల్వే మైలు రాళ్లను, అధిగమిస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తోందని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. భారతదేశ 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. భారతదేశ 75వ వసంతాల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ఏడాదిపాటు నిర్వహించిన ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలను ఏడాదిపాటు ఘనంగా నిర్వహించామన్నారు. దేశ ప్రజలు సంస్కృతి, సాధజంచిన విజయాలతో కూడిన చారిత్రాత్మక గాధలను భారతీయ రైల్వే వినూత్న పద్ధతిలో దేశం నలుమూలల వ్యాపించేలా అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జాతీయ ఉద్యమాన్ని ఉత్తేజ పరిచిన స్వాతంత్ర్య సమరయోధుల ఆదర్శాలను స్మరించుకోవడానికి, భారతీయ రైల్వే దేశ వ్యాప్తంగా 75 చారిత్రాత్మక రైల్వే స్టేషన్లను మరో 27 ముఖ్యమైన రైళ్లను గుర్తించగా, వీటిలో నాలుగు చారిత్రాత్మక రైల్వే స్టేషన్లను, ఒక రైలు దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ఉండటం ఆనందదాయకమన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలినాగులు మాసాల్లో తమ రైల్వే జోన్ అన్ని రంగాల్లో ఉత్తమ పనితీరును కనబరుస్తూ దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందన్నారు. 2022 ఏప్రిల్, జులై మధ్య కాలంలో 43.5 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా 40.48 కోట్ల ఆదాయాన్ని అలాగే 78 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1617 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించామన్నారు. తద్వారా దక్షిణ మధ్య రైల్వే జోన్ స్థూలంగా రూ.5909 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించామన్నారు. ఇది గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన రెవెన్యూ రాబడి కంటే 43 శాతం అధికమని తెలిపారు. గతంలో జోన్ పరిధిలో ఎన్నడూ లేని విధంగా నూతన రైలు మార్గాలు, డబ్లింగ్ రైలు మార్గాలు, విద్యుదీకరణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. మిషన్ విద్యుదీకరణ కార్యక్రమం వేగం పుంజుకుందన్నారు. ఈక్రమంలో గుంతకల్లురైల్వే డివిజన్ పూర్తిస్థాయిలో విద్యుదీకరణ పైర్తెన డివిజన్‌గా నిలిచిందన్నారు. రైల్వేజోన్ పరిధిలో ప్రయాణికుల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని పేర్కొంటూ తమ 1,455 కిలోమీటర్ల మేర స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆటో మేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టం కవచ్‌ను విస్తరించామని, 19 కాపలా గల లెవెల్ క్రాసింగ్‌లను తొలగించామని, రైళ్ల నిర్వహణ, భద్రత మెరుగుదలకై, రెండు ఎల్‌సి గేట్లను ఇంటర్‌లాక్ చేశామన్నారు. నిర్భయ నిధులతో జోన్ పరిధిలో 76 రైల్వే స్టేషన్లలో వీడియో నిఘా వ్యవస్థను మంజూరు చేశామన్నారు. స్థానిక కళాకారుల హస్తకళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జోన్‌లో 474 రైల్వే స్టేషన్లను ఎంపిక చేసి వన్‌స్టేషన్-వన్ ప్రొడక్ట్ విధానాన్ని ప్రవేశ పెట్టిమన్నారు. ప్రస్తుతం జోన్ పరిధిలో 47 రైల్వే స్టేషన్లలో ఓఎస్‌ఓపి స్టాళ్లను నిర్వహిస్తున్నామన్నారు. మిషన్ జీరో స్క్రాప్ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తామని, 103 రోజుల్లో రూ.100 కోట్లకు తుక్కును విక్రయించామన్నారు. ఇది గత ఆర్థిక సంవత్సరంతో విశ్లేషిస్తే దాదాపుగా రెండింతలుగా పేర్కొన్నారు.

# శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఎగిసిపడుతున్న కృష్ణమ్మ

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు14,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్ త్రివర్ణ కాంతులను విరజిమ్ముతుంది. క్రస్ట్‌గేట్లను తెరవడంతో కృష్ణమ్మ ఎగిసిపడుతుంది. జల సుందర దృశ్యలు చూసేందుకు రెండు కళ్లు చాలవంటే అతిశేయేక్తి కాదు. తరలివస్తున్న గంగమ్మ నాగార్జునుడి చెంతకు తరలిపోతుంది. శ్రీశైలం గంగమ్మ అందాలను చూసేందుకు వచ్చే యాత్రికులతో డ్యాం వద్ద జనసంద్రమైంది. ఎక్కడ చూసిన యాత్రికుల సందడితో జలశయం సరిహద్దు రోడ్డు మార్గాలన్ని నిండిపోయి కిటికిటలాడుతూ గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. కాగా వరుసగా మూడు రోజులపాటు సెలవు దినాలు రావడంతో పెద్ద సంఖ్యాల యాత్రికుల తరలి వస్తున్నారు. గంగమ్మ అందాలను తిలకిస్తు మంత్ర ముగ్ధులైవుతున్నారు. అదే విధంగా యాత్రికుల రద్దితో రోడ్లన్ని కిక్కిరిసిపోతున్నాయి. కాగా కృష్ణమ్మ అందాలను చూస్తూ యాత్రికులు మురిసి పోతున్నారు. ఈ నేపథ్యంలోనే గంగమ్మ ఉధృతిని పసిగట్టిన జలశయం ఇంజనీర్లు వచ్చిచేరుతున్న నీటిని అంచన వేసుకుంటూ శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీరు ఉధృతి పెరగడంతో 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఓకొక్కటి 12 అడుగుల ఎత్తు మేరకు తెరచి 3,17,460 స్పిల్‌వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా వరద ప్రవాహవేగంతో జలసవ్వడిని సంతరించుకుంటూ సందర్శకులను పలకరిస్తుంది. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 2,57,754 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 26,406 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 94,323 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,78,483 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.9572 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.
అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,598 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.
అదే విధంగా శ్రీశైలం రెండు జలవిధుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జెన్‌కో అదికారులు కొనసాగిస్తున్నారు.

**త్రివర్ణ కాంతులను విరజిమ్ముతున్న జలాశయం**
**10 గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల**



## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

# 175 మంది ఖైదీలు విడుదల

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవిత ఖైదు పడ్డ 175 మంది ఖైదీలను విడుదల చేసేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా స్టాండింగ్ కమిటీ సిఫార్సులను అనుసరించి ఏపీ ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. స్టాండింగ్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించడంతో హోమ్‌శాఖ కార్యదర్శి హరీష్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఖైదీలంతా తక్షణ ప్రతిపాదికన విడుదలవుతారు. వీరిలో పలువురు హత్య, ఇతర నేరాలపై జీవిత ఖైదీలు శిక్షణను అనుభవిస్తున్నారు. శిక్షణా కాలంలో వారి ప్రవర్తనను గమనించి ప్రభుత్వ వారికి విడుదలకు అవకాశం కల్పించింది. విడుదలవుతున్న ఖైదీల్లో పలువురు అక్కడే సార్వత్రిక దూర విద్యావిధానంలో పట్టభద్రులుగా నిలిచారు. పలువురు సాంకేతిక విద్య నిపుణులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లాలో భూ ప్రకంపనలు

**వింజమూరు(నెల్లూరు),ఆగస్ట్14,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరు మండలంలో శనివారం సాయంత్రం పలు ప్రాంతాల్లో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి . చాకలి కొండ, బత్తినవారిపల్లి, కాటేపల్లి, వింజ మూరు బిసికాలనీ, జైభీం నగర్ తదితర ప్రాంతాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించడంతో పెద్ద శబ్దాలు వచ్చాయి. దాంతో నివాసాల్లోన ఎంచి ప్రజలకు బయటకు పరుగులుతీశారు. గతంలో కూడా వింజమూరు మండ లంలో అనేకమార్లు భూమి 3నుండి6సెంకడ్లవరకు కంపించిన సంఘట నలున్నాయని ప్రజలు గుర్తుతెచ్చుకున్నారు.

# నీలం సంజీవరెడ్డి ఇంటిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి




**అనంతపురం, ఆగస్టు 14 ప్రభావార్త బ్యూరో:** ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి నివసించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సందర్శించారు. ఆదివారం ఉదయం స్థానిక లక్ష్మినగర్‌లోని నీలం సంజీవరెడ్డి ఇంటిని సందర్శించి ఆయన కుమారుడు నీలం సుధీర్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల కుటుంబ సభ్యులను కలిసి సన్మాన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం నీలం సంజీవరెడ్డి జీవితంలోని ప్రముఖ ఘట్టాలకు సంబంధించిన ఫోటోలను వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, స్వాతంత్ర్య అనంతరం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో రాణించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నుంచి భారత రాష్ట్రపతి వరకు అనేక పదవులను అలంకరించిన వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని కీర్తించారు. గతంలో ట్రైనీ కలెక్టరుగా ఉన్న సమయంలో నీలం సంజీవరెడ్డి శత జయంతి వేడుకల సందర్భంగా ఆయన ఇంటిని సందర్శించే అవకాశం దక్కిందని, మరోసారి ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డీఓ మధుసూధన్, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, తహశీల్దారు శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



నీలం సంజీవరెడ్డి కుమారుడితోపాటు ఫోటోలను తిలకిస్తున్న కలెక్టర్

# కలం, గళంతో తెల్లదొరలను ఎదిరించిన యోధుడు 'గరిమెళ్ల'

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశమంతటా ఇప్పుడు మన స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో తొణికిసలాడుతుంది. పసితనం నుంచి పండుతనం వరకు మన త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి పులికింతకు గురవుతున్నాయి. ఆ నేపథ్యంలో చరిత్ర పుటల్లో నిస్వార్ధతకు ప్రతీక నిలిచిన తెలుగుయోధుడు గరిమెళ్ళ సత్యనారాయణ. దీర గాంభీర్య స్వరంతో ఆయన గానం చేసిన మా కొద్ది తెల్లదొరతనం గేయం బ్రిటిష్‌వారి వెన్నులో వణకు పుట్టించింది. ఆ నాటి జనాన్ని స్వాతంత్ర్య కాంక్షతో ఉత్తేజితులను చేసింది. ఇప్పుడు స్వాతంత్రదేశంగా భారతం ప్రపంచ పటాన ప్రగతి బాటలో నడుస్తున్నా, బీద, సామాన్య, మధ్యతరగతి జీవనంలో చోటు చేసుకున్న అభివృద్ధి అంతంత మాత్రమే. ఈ తరుణంలో గరిమెళ్ళను స్మరించుకోవాలి. ఈ వ్యవస్థలో ప్రజాస్వామిక రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను హరించే దిశలో, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించే అక్షరయోధులపైన, కళాకారులు, కవులు, రచయితలపై ప్రాణాంతక దాడులు పెచ్చుమీరుతున్నాయి. ఇటువంటి సందర్భంలోనే మన గరిమెళ్ళ ప్రస్తావన అవసరంవర్తమాన సామాజిక పరిస్థితుల్లో స్మరించుకోదగిన నిస్వార్ధ స్వాతంత్ర సమరయోధుడు, పాత్రికేయుడు, కవి, ప్రజాగాయకుడు గరిమెళ్ళ సత్యనారాయణ. ఆత్మగౌరవానికి ఆయన ప్రతీక. తెల్లవారినో ఎమా కొద్ది తెల్లదొరతనమంటూ" తరిమికొట్టేందుకు తానే గీతం రచించి, పాడి తెలుగునాట ప్రతి ఇంట చైతన్యజ్వాలను రగిలించిన ప్రజాగాయకడాయన. ప్రపంచమొత్తం ఓ కుగ్రామంగా మారి, సామ్రాజ్యవాద దేశాల సమ్మోహిత ధృతరాష్ట్ర కౌగిలిలోకి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రగతి కాముకత పేరిట చిక్కుకుంటున్న తరుణంలో గరిమెళ్ళ గీతం ప్రతి ఇంట మారుమ్రోగాల్సిన అవసరాన్ని గుర్తించాల్సి ఉంది. తెల్లవాడు పెట్టుబడి ముసుగులో భారతదేశాన్ని కబళించి తన పెత్తందారీతన వికృతరూపాన్ని చూపించి, భారతీయులను కట్టబానిసలకన్నా హీనంగా మార్చేసిన తరుణంలోను, ప్రపంచ మేథస్సునంతటి మధించిన ఆ నాటి భారతీయ యువతరపు వినూత్న ఆవిష్కరణాలను తన పరం చేసుకున్న దుస్థితుల్లో విన్పించిన దిక్కారస్వరం గరిమెళ్ళది. ఏమాకొద్దీ తెల్లదొరతనమంటూ ఉత్తరాంధ్ర యాసలో ఆయన పాడిన పాట, తెలుగువారి గుండెగొంతుకలను సాముహికంగా ప్రతిధ్వనింపచేసింది. అప్పుడప్పుడే మాటలు నేరుస్తున్న పసిపాపలు సైతం ఈ పాటను పాడుతూ ఎదిగారంటే అతిశయోక్తి లేదు. అంతటి ప్రభావిత పాటను రచించిన గరిమెళ్ళ జీవనం, ఉద్యమం, మహాభినిష్క్రమణ అన్ని జగతిని జాగృతం చేసే అంశాలు. అక్షరాన్ని, కలాన్ని నమ్ముకున్న వారి వాస్తవజీవనానికి ఆయన జీవితం దర్పణం. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలుకా గోనెపాడు గ్రామంలో 1893 జులై14వ తేదిన గరిమెళ్ళ సత్యనారాయణ జన్మించారు. తల్లి సూరమ్మ, తండ్రి వెంకటనరసింహం. ఆయన ప్రాథమిక విద్య ప్రియాగ్రహారంలో, విజయనగరం, కృష్ణాజిల్లా మచిలీపట్టణం, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోను ఆయన విద్యాభ్యాసం జరిగింది. ఆయన ఉద్యోగం చేసి తమ పెద కుటుంబానికి అండగా నిలుస్తాడని ఆయన తండ్రి వెంకటనరసింహం భావించారు. అనుకున్నట్లుగా గరిమెళ్ళ సత్యనారాయణ గంజాం కలెక్టరు కార్యాలయంలో గుమాస్తాగా చేసారు. తరువాత విజయనగరం హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. దొరతనం కింద చాకిరి చేస్తున్న, ఆయనలో సహజసిద్ధంగానే అప్పటి తెల్లదొరల అణచివేత చర్యలకు వ్యతిరేక భావజాలం పెరుగుతూ వచ్చింది. పరాయి పాలకుల ఉక్కుపాదాల కింద నలిగిపోవాల్సిన దుస్థితిపై ఆయన మెదడు చలనానికి గురయ్యింది. సరిగ్గా ఆ సమయంలోనే కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో సహాయనిరాకరణ ఉద్యమంపై తీర్మానం జరిగింది. ఈ సందర్భంలో మహాత్మాగాంధీ చేసిన ప్రసంగం ఉడుకునెత్తురు యువ ఉత్తేజం గరిమెళ్ళను మరింత ఉత్సహ పరిచింది. అంతే ఉద్యోగంలేదు, గిద్యోగంలేదు. గరిమెళ్ళ వీరావేశంతో స్వాతంత్ర ఉద్యమంలో అడుగుపెట్టారు. ఉద్యమ పాంచజన్యం పూరించారు. ఆయన కంచుకంఠం "ఏమా కొద్ది తెల్లదొరతనమంటూ" ఉద్వేగపూరితంగా గర్జించింది. ఆయన నోట ధ్వనించిన ఆ గేయం ప్రతి ఒక్కరిలో నిద్రాణమయిన ఆవేశాన్ని తట్టిలేపింది. ఆయన అనేక ప్రాంతాల్లో ఈ పాటను పాడుతుంటే అక్కడ జనం తరలివచ్చి ఆవేశంతో ఊగిపోయేవారు. ఉత్సాహంతో నర్తించేవారు. దాంతో పాటను గురించి, రాసి, గానంచేస్తున్న బ్రిటిష్ కలెక్టరు బ్రికెన్‌ను తెలిసింది. వెంటనే ఆయనను పిలిపించి పాట పాడమన్నారు. ఉద్వేగంతో గరిమెళ్ళ ఊగిపోతూ, పటపటపళ్ళుకొరుకుతూ పాడిన పాట బ్రికెన్‌కు దడపుట్టించింది. పాట రచించి, పాడినందుకు క్షమాపణ రాసివ్వ మన్నారు. ఆత్మగౌరవంతో గరిమెళ్ళ అది జరుగదని స్పష్టంచేసారు. అంతే ఏడాది జైలు శిక్షను ఆయన విధించారు. జైలు నుంచి శిక్షను పూర్తిచేసుకుని బయటకు వచ్చిన తరువాత కుడా ఆయన తిరిగి ప్రజల్లో తన పాటను పాడు బ్రిటిషు వ్యతిరేకంగా జనజాగృత కార్యక్రమాలను కొనసాగించారు. తిరిగి ఆయన బ్రిటిషువారు ఆయన రెండేళ్ళ జైలు శిక్షను విధించారు. ఆ సందర్భంలోనే ఆయన తండ్రి మరణించారు. ప్రభుత్వానిక క్షమాపణ చెబితే బయటకు పంపిస్తామనే నిబంధనల బ్రిటిషు షరతు పెట్టింది. గరిమెళ్ళ అందుకు అంగీకరించలేదు. ఆయన జీవితమంతా స్వాతంత్ర ఉద్యమంతోనే ముడిపడి సాగింది. ఈ క్రమంలోనే కుటుంబ ఆర్ధిక పరిస్థితులు దెబ్బతిన్నాయి. తమ్ముళ్ళ పరిస్థితి దీనంగా మారింది. కుటుంబ కదు పేదరిక స్థితికి చేరుకుంది. అయినప్పటికి ఆయనలో దేశభక్తి సన్నగిల్లలేదు. ఆ క్రమంలోనే దేశానికి స్వాతంత్ర వచ్చింది. కూరలో కరివేపాకులా గరిమెళ్ళ త్యాగాలు, ఆయన చైతన్యపూరిత రచన వెనుక దీనస్థితిని గుర్తించే వారు కరువయ్యారు. మద్రాసు నగరానికి మాకం మార్చిన గరిమెళ్ళ జీవితం చినిగిన విస్తరి మాదిరిగా మారింది. చితికిన ఆర్ధిక స్థితి కొరవడిన బతుకు తెరువు పరిస్థితులు ఆయనను మానసికంగా కృంగదీసాయి. గాంధీ మార్గంగా జీవించిన గరిమెళ్ళ లాంటి మహానుభావులను గుర్తించలేని స్థితికి నాటి నాయకగణం మారింది. ఏ పన్నెండు దేశాలు పండుచున్నది..., కాని పట్టెడన్నము లోపమండీ" అని ఆయన పేదల దుస్థితి గురించి సజీవకతకు దగ్గరగా ఆయన రాసిన గీతంలోను దుస్థితిని ఆయన అనుభవించారు. సుప్రసిద్ధ రచయిత, పాత్రికేయుడు పరకాల పట్టాభిరామారావు ఒక సందర్భంలో అన్నట్లు ఆయన ఎన్నడు తన పరిస్థితులను ఎవ్వరికి చెప్పలేదు. ఒక మంచి కోసం జరిగే ఉద్యమంలో కొందరు సమిధులుగా మారటం సహజమని వ్యాఖ్యానించి ఆత్మగౌరవంతో వ్యవహరించే వారు. ఆయనను ఆర్ధిక స్థితి గురించి తెలుసుకున్న కాశీనాధుని నాగేశ్వరరావు, వావిళ్ళ రామశాస్త్రులు లాంటి వారు ఆర్ధికసహాయం చేసినా, వెంటనే ఏదో రచనచేసి, వారి పత్రికలు అందచేసే వారంటా!. ఆయన మద్రాసు నగరంలో ఆనందవాణిలాంటి పత్రికల్లో విలువలకు తిలోదకాలివ్వకుండా పనిచేసారు.



# ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్న సింహపురి



## యేడేళ్ల తర్వాత నెల్లూరులో శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మరోసారి శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోబోతోంది...నిన్న మొన్నటివరకు జరిగిన రొట్టెలపండుగ సందడి ముగుస్తున్న సమయంలోనే..మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి నెల్లూరు వేదిక అవుతోంది..సరిగ్గా ఏడేళ్ల క్రితం నెల్లూరులోని ఏసీస్టేడియంలో నిర్వహించిన శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాలను మరోసారి నిర్వహించేందుకు తిరుమల-తిరుపతి దేవస్థానం, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (వీపీఆర్) ఫౌండేషన్ సన్నద్ధమవుతున్నాయి. ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ఐదురోజులపాటు తిరుమలలోని స్వామివారి ప్రధాన ఆలయంలో జరిగేలా సుప్రభాతసేవ నుండి పవళింపుసేవ వరకు స్వామివారికి అన్ని కైంకర్యాలు అక్కడ నిర్వహించేవిధంగానే ఇక్కడా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ దేవదేవుడే ఏడుకొండలు దిగి నడిచి వచ్చాడా..అన్నట్లు స్వామివారి దివ్యమంగళమూర్తి ఆకృతితోపాటు శంఖుచక్రాలను కూడా ఏసీ స్టేడియంలో ఏర్పాటుచేస్తున్నారు. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకొనేలా...స్వామివారి కైంకర్యాలు కళ్ళప్పగించి చూసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు భక్తిభావంతో పూర్తిచేస్తున్నారు. ఇందులో భాగంగా నమూనా ఆలయం..వేదిక వద్ద ఎండకు, వానకు ఇబ్బంది లేకుండా ఏర్పాటుచేసిన జర్మన్‌షెడ్డు, ప్రసాదాల తయారీ పోటు, ప్రసాదాల కౌంటర్లు, పుస్తక విక్రయ కౌంటర్, టీటీడీ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్, గోపూజ ఏర్పాట్లు, ప్రాంగణంలో గ్యాలరీలు, ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలు, పిఏ సిస్టమ్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, విద్యుత్ అలంకరణ, పుష్పాలంకరణ ఏర్పాట్లను చకచకా పూర్తిచేస్తున్నారు. ఇక పార్కింగ్ ప్రదేశాలు, సూచికబోర్డులు, ప్రవేశమార్గాల వద్ద ఆర్చిలు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, ప్రథమచికిత్సా కేంద్రాలు, భద్రత కోసం సీసీ కెమెరాలు, కంట్రోల్‌రూమ్‌లతోపాటు భక్తులకు సేవలందించేందుకు శ్రీవారి సేవకులను నియమిస్తున్నారు. అదేవిధంగా ఇక్కడ జరిగే అన్ని కార్యక్రమాలను శ్రీవెంకటేశ్వర భక్తిఛానల్ నిరంతరం ప్రచారం చేయనుంది.

**వైభవోత్సవాల నిర్వహణ భగవత్ సంకల్పం : మంత్రి కాకాణి**

నెల్లూరు నగరంలో శ్రీవెంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు నిర్వహించుకోవడం భగవత్సంకల్పమని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. టీటీడీ-వీపీఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏసీ స్టేడియంలో నిర్వహించనున్న శ్రీవెంకటేశ్వర వైభవోత్సవాల ఏర్పాట్లను ఆయన ఆదివారం వేమిడ్డి ప్రభాకర్‌రెడ్డి-ప్రశాంతి దంపతులు, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహించుకోవడం భగవంతున్ని సంకల్పమేనన్నారు. ఐదురోజులపాటు జరిగే కార్యక్రమాలు తిరుమలలో జరిపినట్లే జరపడం జరుగుతుందన్న కాకాణి గోవర్దన్‌రెడ్డి కలియుగ దేవుడు నెల్లూరులోనే కొలువై వున్నట్టుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి-టీటీడీ పాలకమండలి సభ్యులు ప్రశాంతిరెడ్డిలు పట్టుదలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్న ఆయన వారి సేవ నిరుపమానమన్నారు. వైభవోత్సవాలను వారు మాత్రమే నిర్వహించగలరన్న మంత్రి భగవంతుని కృపాకటాక్షం లేనిదే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులం అందరం ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తామన్న కాకాణి జిల్లా ప్రజలందరూ స్వామివారిని దర్శించుకోవడంతోపాటు వివిధ సేవలలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామి కృపాకటాక్షాలు పొందాలన్నారు.

# కండలేరు డ్యామ్ పరిశీలించిన మంత్రి అంబటి

**రాపూరు(నెల్లూరు), ఆగస్టు 14 ప్రభాతవార్త:** రాష్ట్ర జలవనరులశాఖామంత్రి-జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి అంబటి రాంబాబు ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కండలేరు జలాశయాన్ని పరిశీలించడంతోపాటు ప్రజాప్రతినిధులు-అధికారులతో గెస్ట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సాగునీటికి సంబంధించి పెండింగ్‌లో వున్న అన్ని విషయాలపై జలవనరులశాఖామంత్రి సమీక్ష జరిపారన్నారు. ఆయా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఆయకట్టు రైతులకు నీరందించాలని అధికారులను మంత్రి ఆదేశించడం జరిగిందన్న కాకాణి ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలోనే నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ప్రారభింపజేస్తామన్నారు. ఇక అటవీ అనుమతులు రానందున నిలిచిపోయిన సోమశిల-స్వర్ణముః లింక్‌కెనాల్‌కు ప్రత్యామ్యాయంగా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో చేపట్టి ఆ ప్రాంత రైతాంగానికి నీరిస్తామన్నారు.

అంబటి దృష్టికి సమస్యలు తీసుకెళ్ళిన ఆనం: ఈ సందర్భంగా జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు దృష్టికి స్దానిక శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పలు సమస్యలను తీసుకెళ్ళడం గమనార్హం. రాపూరు మండలవాసులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సోమశిల-స్వర్ణముః లింక్‌కెనాల్ పనులు మొదలుపెట్టాలని..కండలేరు జలాశయ నిర్మాణం కారణంగా నిర్వాసితులయిన పోకూరుపల్లి, తానంచెర్ల, సంక్రాంతిపల్లి, సానాయిపాలెం, సెల్లటూరు ప్రాంతాలకు అవసరమైన పోకూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలుపెట్టించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, తెలుగుగంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ ఎస్ఈ రమణారెడ్డి, జలవనరులశాఖ ఎస్ఈ కృష్ణమోహన్, కండలేరు ఈఈ విజకుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ చిగురుపాటి ప్రసన్న, పెంచలకోన ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రాపూరు ఎంపిపి చెన్ను బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో అగ్నివీర్

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

**31 వరకు రిక్రూట్‌మెంట్**

**ఆర్మీ, పోలీసులతో బందోబస్తు**

**ఐదు కేటగిరీల్లో మొదటి బ్యాచ్ ఎంపిక**

**అభ్యర్థులతో కిక్కిరిసిన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విశాఖలో ఆదివారం ప్రారంభమయ్యింది. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహిస్తున్న అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఈనెల 14 నుంచి 31వ తేదీ వరకు జరుగుతుందని అధికారులు తెలిపారు. 24 గంటల పాటు విద్యుత్, నీటిసరఫరా కల్పించారు. నగరంలో 18 రోజుల పాటు జరిగే అగ్ని వీర్ నియామకాలకు సంబంధించి వివిధ జిల్లాల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. ర్యాలీకి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున తెలిపారు. రన్నింగ్ ట్రాక్‌పై నీరు, బురద లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. స్టేడియంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ర్యాలీని విజయవంతం చేయడానికి కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున పర్యవేక్షణ చేస్తున్నారు. 13 జిల్లాల నుంచి అభ్యర్థులు వస్తారని తెలిపారు. ఐదు కేటగిరుల్లో మొదటి బ్యాచ్ ఎంపిక జివిఎంసి, పోలీస్, ఇతర శాఖల అధికారులు స్టేడియంను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ ఐదు కేటగిరీలకు ఎంపిక చేశారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్ పోస్టులకు ఈ ర్యాలీని నిర్వహించారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మాన్ 10వ తరగతి ఉత్తీర్ణత, అగ్నివీర్ ట్రేడ్స్‌మాన్ 8వ తరగతి ఉత్తీర్ణత అవసరమని, ఔత్సాహికులు తప్పనిసరిగా శారీరక పరీక్షలు చేయించుకోవాలని ఆర్మీ అధికారులు వెల్లడించారు. ఇందులో నిర్ధిష్ట సమయంలో 1.6 కిమీ పరుగు, పది లేదా అంతకంటే ఎక్కువ పుల్-అప్‌లు ఉంటాయన్నారు. ఆ తర్వాత, ఆశావాదులు తప్పనిసరిగా ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ చేయించుకోవాలన్నారు. తర్వాత మెడికల్ టెస్ట్ అండ్ రాత పరీక్ష ఉంటుందని స్పష్టం చేశారు. పటిష్ట బందోబస్తు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఏపీలోని శ్రీకాకుళం, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారితో పాటు యానాంకు చెందిన అభ్యర్థులు కూడా రిక్రూట్‌మెంట్‌కు కేటాయించిన తేదీల వారీగా హాజరవుతున్నారు. ఆన్‌లైన్‌లో తొలిరోజు రిక్రూట్‌మెంట్ కోసం అడ్మిట్ కార్డులు పొందిన అభ్యర్థులు శనివారం రాత్రే విశాఖలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియానికి చేరుకున్నారు. రాత్రంతా స్టేడియం పరిసరాల్లోనే అభ్యర్థులు నిద్రకు ఉపక్రమించారు. అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 300 మందికి పైగా ఆర్మీ అధికారులు, సిబ్బందితో పాటు 500 మందికి పైగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వీరికితోడు మెడికల్, రెవెన్యూ సిబ్బంది అదనంగా ఉన్నారు. పరీక్షలు జరిగే స్టేడియం లోపల, అభ్యర్థులు వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు.

# మిద్దె వ్యవసాయ క్షేత్రం ఎంతో లాభదాయకం

## డాబాపై పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, ఔషధ మొక్కల సాగు

**విశాఖపట్నం, ప్రభాతవార్త:** ఉమ్మడి కుటుంబాల నుంచి చిన్న కుటుంబాలు జనాభా పెరుగుదల చిన్న నివాసాలు బహుళ అంతస్తుల నిర్మాణాలతో మొక్కల పెరుగుదలకు ఆటంకం పెరుగుతున్నది. పాత తరం సేంద్రియ పెరటి తోటల నిర్వహణ కనుమరుగై రసాయన పంటల మీద ఆధారపడి ఏ రుగ్మతలు ఎందుకు వస్తున్నాయో అర్థం కాక సతమతమవుతున్నారు. తెలివైన మనిషి ఆరోగ్య సముపార్జనలో భాగంగా సేంద్రియ విధానాలతో పెరటి తోటల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ఆకు కూరలు, కాయగూరలు, పూలు, పండ్లు సైతం మిద్దె మీద పండించడం మొదలు పెట్టారు. కుటుంబ ఆహారం అవసరాలకు తమ స్వామ్యంగా సేంద్రియ విధానంలో పండించి ఆరోగ్యం ఆనందం పొందుతున్నారు. ఈ విధానాలు భారత దేశంలోనే కాక విదేశాలలో ఉన్న భారతీయులు సైతం ఆదరించి ఆదర్శంగా నిలుస్తున్నారు. దీని వలన శరీరానికి వ్యాయామం సమకూరటమే కాక కొంత ఆర్థిక వెసులు బాటు కూడా కలిగి ఆరోగ్యంతో కూడిన తృప్తిని పొందుతున్నారు. తృప్తికి మించిన సంపద లేదు కదా నగరాల్లో మిద్దె తోట సాగుదారులు సంఘాలుగా ఏర్పడి పంటలు, మొక్కలు వింతను మార్పిడి చేసుకుంటూ తమనైపుణ్యాలను మిత్రులకు తెలియజేస్తూ తమ కంటూ ఒక ప్రత్యేక గౌరవాన్ని గుర్తింపును పొందుతున్నారు. ఇదే తరహాలో విశాఖ నగర మధురవాడ గ్రామంలో బంగారు ఝాన్సీ అనే గృహిణి తన ఇంటి మిద్దె మీద అతి తక్కువ స్థలంలో సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సేంద్రియ వ్యవసాయ విధానంలో అనేక పండ్లు, కూరగాయలు, పూలు, ఔషధ మొక్కలను పెంచుతూ తన కుటుంబానికి ఆరోగ్యాన్ని ఇస్తూ పర్యావరణ పరిరక్షకురాలిగా పేరుగాంచింది. సేంద్రియ వ్యవసాయంపై మక్కువ గ్రేటర్ విశాఖ 7వ వార్డు మధురవాడకు చెందిన బంగారు ఝాన్సీ కుటుంబ సంరక్షణ చూసుకుంటూనే మిద్దె తోటల సాగుపై ఆసక్తి పెంచుకున్నారు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె సేంద్రియ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. ఇంట్లో ఉండే పాత డబ్బాలు, ప్లాస్టిక్ బకెట్లు, డబ్బాలనే కుండీలు ఉపయోగిస్తూ మొక్కలు పెంచుతున్నారు. కొన్ని మొక్కలకు మార్కెట్లో లభించే గ్రోబ్యాగ్‌లను వాడుతున్నారు. అంతే కాకుండా పండ్ల మొక్కల కోసం శాశ్వత మడులను నిర్మించుకున్నారు. ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా వారి ఇంటిపై ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. బెండ, గోరు చిక్కుడు, సొరకాయ, మిర్చి, వంగ, బీర, దొండ, టమాటా, మునగ వంటి కూరగాయలు, పొన్నగంటి, గోంగూర, పాలకూర, కొత్తిమీర, పుదీన, కరివేపాకు వంటి ఆకుకూరలు, వామి, తులసి వంటి ఔషధ మొక్కలను సాగు చేస్తున్నారు. ఇక పూల మొక్కలు సంగతి సరే సరి ఒక్కసారి డాబాపైకి వెళితే చాలు చిన్నపాటి తోట మనకు స్వాగతం పలుకుతుంది. ఇక పండ్ల విషయానికొస్తే మామిడి, సపోటా, నారింజ, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, స్టార్ ఫ్రూట్స్, అంజీర, టేబుల్ నిమ్మ, మల్బరీ చెరకు నేరేడులను పండిస్తూ అందరినీ ఆశ్చర్య పరుస్తున్నారు. మిద్దె తోట ఏర్పాటులో మొదటిగా బిల్డింగ్ ప్లాట్ అనుకూలంగా ఉన్నదా లేదా అని పరిశీలించుకుని తేలిక పాటి కుండీలు గ్రో బాగ్స్ ఏర్పాటు చేసుకుని కుండీలను కుండీల స్టాండ్ల మీద అమర్చుకుని సాగు ప్రారంభించాలి. అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, పూలు, పండ్లు చెట్లను మిద్దె మీద సాగు చేసుకోవచ్చు. ఇదే రీతిల్ బంగారు ఝాన్సీ మిద్దె తోటలో కుండీలు, గ్రో బ్యాగ్స్‌తో పాటుగా పండ్ల మొక్కల కోసం మడులను నిర్మించుకుంది. మొక్కలకు అవసరమైన ఎండ తగిలే విధంగా ఉంచుతూ మొక్కలు బాగా పెరిగేలా సమయం వెచ్చిస్తుంది. అంతే కాకుండా ప్రతీ రోజు మిద్దె తోటను శుభ్రంగా ఉంచుకోవడం స్లాబు పైన నీరు నిలువకుండా చూసుకుంటుంది. మిద్దె తోట నిర్వహణకు పెద్దగా ఖర్చు ఉండదని, విత్తనాలు, గ్రో బ్యాగ్స్, కుండీలు, స్టాండ్స్ (స్లాబ్ పాడవకుండా)లకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందన్నారు. మొక్కల వలన ఇంటితో పాటు పరిసరాల ఉష్ణోగ్రత తగ్గి ఎయిర్ కండీషనర్‌ల అవసరం తగ్గుతుంది. రుచికరమైన ఆహారం అందుబాటులో ఉండి తక్కువ వనరులతో మనకు కావాల్సిన ఆహారాన్ని పండించుకోవచ్చును. టెర్రస్ వ్యవసాయం వలన ఇంటి వ్యర్థాలను కంపోస్ట్, వర్మి కంపోస్ట్‌గా మార్చి తిరిగి మన పంటలు పండిచుకోవడం వలన ఖర్చులు ఆదా అవుతుంది. మరియు పచ్చదనం పెంపొందించడం వలన వాతావరణ కాలుష్యం గణనీయంగా తగ్గడంతో పాటు ఆక్సిజన్ లభిస్తుంది. తమ కుటుంబం ఆరోగ్యం తాము తీసుకునే ఆహారం పై ఆధారపడి ఉంటుందని బంగారు ఝాన్సీ అభిప్రాయం.. అందుకే స్వయంగా తానే సేంద్రియ వ్యవసాయం పండిస్తూ కుటుంబానికి ఆరోగ్యం సమాజానికి మేలు చేస్తుంది. కుటుంబ ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం... బంగారు ఝాన్సీ (టెర్రస్ గార్డెనర్) బంగారు ఝాన్సీ తన భర్త సహకారంతో అతి తక్కువ స్థలంలో మిద్దె మీద సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తూ పలువురికి ఆదర్శవంతంగా నిలుస్తుంది. అంతేకాకుండా పర్యావరణానికి అవసరమైన పచ్చని చెట్లు పెంచుతూ వృక్షరక్షతి రక్షిత: అనే నినాదాన్ని అందరికీ తెలియజేస్తుంది.





# చైతన్యశీల నవ భారతానికి యువత కృషి చేయాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** చైతన్యశీలమై, వివక్ష రహితమై ప్రపంచానికే ఆదర్శమైన నవ భారతాన్ని నిర్మించేందుకు భారతీయ యువత సమష్టిగా కృషి చేయాలని భారతదేశ పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరకు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల నేపథ్యంలో ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ( హర్ ఘర్ తిరంగా) కార్యక్రమ ప్రచారాన్ని పురస్కరించుకుని ముచ్చింతల్‌లో ఉన్న స్వర్ణభారతి ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్ లో శిక్షణార్థులు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక ఆర్థిక అసమానతలు లింగ వివక్ష వంటి సవాళ్లను అధిగమించే దిశగా సానుకూల మార్గంలో పోరాటం చేయాలని దేశాభివృద్ధిని వేగవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. భారతదేశ అభివృద్ధి గాథలో యువత చురుగ్గా పాల్గొనాలని స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చుకునే దిశగా కృషి చేయాలని వెంకయ్య నాయుడు సూచించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలోని ముఖ్య ఘట్టాలను యువతకు గుర్తు చేసిన పూర్వ ఉప రాష్ట్రపతి స్వరాజ్య అమృతోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవ దేశ వ్యాప్తంగా జాతీయ వాద స్ఫూర్తిని ఇనుమడింపజేసిందని తెలిపారు. స్వరాజ్యాన్ని సముపార్జించుకుని 75 ఏళ్ల మైలు రాయిని ఉత్సవాలుగా నిర్వహించుకుంటున్న తరుణంలో ప్రపంచ యవనికపై భారతదేశ విజయాలను చూసి ప్రతి ఒక్కరూ గర్వపడాలని సూచించారు. దేశాభి వృద్ధిని చూసి గర్విస్తున్నానన్న ఆయన భారతదేశ రైతులు, సైనికులు, శాస్త్రవేత్తలు వైద్యులు పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు ఇంజనీర్లు విద్యావేత్తలు వంటి అన్నిరంగాల ప్రజల విజయాల పట్ల మనం గర్వించాలని తెలిపారు.

# కుశస్థలి నదిపై నిర్మాణాలు చేపట్టవద్దు

## సీఎం జగన్‌కు లేఖ రాసిన

## తమిళనాడు సీఎం స్టాలిన్

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఇరకాటంలో పడేసారు. కుశస్థలి నదిపై జలశయాలు నిర్మించవద్దంటూ ఆయన నేరుగా ఏపీ సీఎం జగన్‌కు లేఖ రాసారు. కుశస్థలి నదిపై కార్వేటినగరం మండలం కత్తెరపల్లి, నగిరి మండలం ముక్కల కండ్రిగ సమీపంలో నిర్మించాలని ప్రతిపాధించిన రెండు ప్రాజెక్టుల పనులను విరమించుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఏపీ సీఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.దీంతో ఏపీ ప్రభుత్వ ఇరిగేషన్‌శాఖ సందిగ్ధతకు గురవుతుంది.గత కొన్నేళ్ళుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో సుమారు 10టీఎంసీల నీరు తమిళనాడుకు చేరింది.దీంతో కార్వేటనగరం,నగరిల్లో ప్రాజెక్టులు నిర్మిస్తే ఇక్కడి రైతులకు ఉపయోకరంగా ఉంటుందని జలవనరులశాఖ అభిప్రాయపడింది.ఒక్కోటి 200 ఎంసీఎఫ్‌టీల సామర్థ్యంతో ముక్కల కండ్రిగలో రూ.76కోట్లు,కత్తెరపల్లిలో రూ.85కోట్లుతో నూతనంగా ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపింది.నిజానికి ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి దశాబ్దం కిందటే అంతర్రాష్ట్ర అనుమతులున్నాయి.ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం కుశస్థలి నదిపై చిత్తూరు జిల్లాలో రెండు చోట్ల ఏపీ ప్రభుత్వం రెండు ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు తెలిసిందని లేఖలో తెలిపారు.

దీని వలన చెన్నయికి మంచినీటి వనరుగా పూండి రిజర్వాయర్ ఇన్‌ఫ్లో దెబ్బతింటుందని స్టాలిన్ లేఖలో తెలిపారు.నది అంత ర్రాష్ట పరిధిలో వున్నందున దిగువ రాష్ట్ర అనుమతి లేకుండా కొత్త ప్రాజెక్టుల నిర్మాణం సరికాదని స్టాలిన్ తన లేఖలో వ్యాఖ్యానించారు.

ఈ విషయంలో ఏపీ జలవనరుల శాఖ అధికారులకు కచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలనీ సీఎం జగన్‌ను స్టాలిన్ కోరారు.



# రాజధాని అమరావతిపై ప్రభుత్వ నిర్ణయం సరికాదు

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని

**సచివాలయం, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాజధాని అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించకుండా అధికార వైఎస్సార్ ప్రభుత్వం తీసుకొన్న 3రాజధానుల నిర్ణయం సరికాదని తేటతెల్లమయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం అమరావతిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో రాజధాని అమరావతిలో సిఆర్‌డిఎ నిర్వహించే ప్లాట్ల విక్రయాలకు అరగంటలో బుక్ చేసుకున్న సందర్భాలను చూశాం ఇప్పుడు ప్రభుత్వం నిర్వహించే ఈ వేలానికి కనీస స్పందన లేకపోవడంతో ప్రభుత్వ నిర్ణయం తప్పని ప్రజలకే అర్దమవుతుందని తెలిపారు.అసలు ఈ ప్రభుత్వానికి రాజధానిని అభివృద్ధి చేయాలన్న సంకల్పం లేదని రాష్ట్రం,దేశంలోని ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని ఆయన తెలిపారు. రాజధాని అమరావతిగా ప్రకటించిన నాటినుండే సిఆర్డీఎ పరిధిలోని భూములకు,ప్లాట్లకు ధరలు 3ఇంతలు పెరగటంతోపాటు ప్రపంచస్థాయిలోని ఐటి కంపెనీలు,పరిశ్రమలు అమరావతిలో ఏర్పాటు చేసేందుకు క్యూకట్టారని తెలిపారు.మరి ముఖ్యంగా జాతీయస్థాయి సాంకేతిక విద్యాసంస్థలు,ఎస్ఆర్ఎం,విట్,అమృత,లాంటి సంస్థలు ఏర్పాటు చేశారని తెలిపారు.అదే సందర్భంలో బి.ఆర్.శెట్టి వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సైతం సన్నాహాలు చేయడం,ఎయిమ్స్ లాంటి కేంద్ర వైద్య విశ్వవిద్యాలయం మంగళగిరిలో ఏర్పాటుచేయడంతో ఎంతో వేగంగా అభివృద్ధి జరుగుతున్న సమయంలో 2019లో వైఎస్సార్ పార్టీ అధికారం చేపట్టటం 6నెలల్లోనే 3 రాజధానుల నిర్ణయం ప్రకటించడంతో ఆనాటినుంచి రాజధాని అమరావతిలో అభివృదిధ పనులు కుంటు పడటంతో పాటు ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు జరగకపోవడం రైతుల ఉద్యమాలతో రాష్ట్ర న్యాయస్థానం ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన తీరు జరుగుతుందని తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుతనిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 105.58 | 1,87,000 | 2,25,000 |
| నారాయణపూర్ | 37.64 | 31.22 | 2,20,000 | 2,13,906 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 64,200 | 58,905 |
| జూరాల | 9.66 | 8.05 | 2,79,000 | 2,87,386 |
| తుంగభద్ర | 100.86 | 103.18 | 1,05,468 | 1,07,287 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 3,92,575 | 3,93,671 |
| నాగార్జునసాగర్ | 312.05 | 296.86 | 3,08,862 | 3,08,862 |
| మూసీ | 4.46 | 2.83 | 2,471 | 506 |
| పులిచింతల | 45.77 | 37.59 | 3,53,377 | 3,27,377 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 99.23 | 34,914 | 34,013 |
| సింగూరు | 29.91 | 28.35 | 590 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,600 | 1,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.14 | 17,500 | 8,500 |
| మధ్యమానేరు | 27.50 | 20.20 | 446 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.46 | 6,293 | 6,293 |
| కడెం | 7.60 | 5.34 | 2,878 | 0 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.52 | 34,983 | 34,983 |

# ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## - మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం

**కుప్పం, ఆగస్టు 14 ప్రభాతవార్త:** దళితుల మధ్య అగాథం సృష్టించే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం పేర్కొన్నారు. ఆదివారం కుప్పం అంబేద్కర్ భవన్ వద్ద రాయలసీమ కన్వీనర్ కె.కన్నన్ నేతృత్వంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పాతికేళ్ల క్రితం అప్పటి పాలకులు దళితుల ఐక్యతను చూసి తట్టుకోలేక మాల, మాదిగల పేరిట వర్గీకరణతో విడదీశారన్నారు. ఆ నాటి ఏకసభ్య కమీషన్ తప్పుడు నివేదికతో వర్గీకరణను ఎబిసిడిలుగా విభజించారన్నారు. అయితే జస్టిస్ ఉషా మెహ్రా కమీషన్ సైతం మాదిగల వాదనలో పసలేదని పేర్కొన్నారన్నారు. ప్రస్తుతం మాదిగ నేతలు వర్గీకరణ మంత్రం జపిస్తున్నారని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అశోక్, నేతలు రఘు, సుబ్రమణ్యం, చౌదరి, మంజు, నాగమణి, మల్లెల మోహన్, శ్యామ్‌సుందర్, నేతలు కందస్వామి, తిమ్మరాజు, మునస్వామి, విజయ్‌కుమార్,సుబ్బు, రాము, రవినాయక్, నాగభూషణం , నారాయణ, కృష్ణమూర్తి, పిజి సెల్వం, కృష్ణప్ప, మురుగేష్, జయరాం, సంపంగి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.




# ఏ చట్ట ప్రకారం మంత్రి గాల్లో కాల్పులు జరిపారు

- పిఎస్‌ఓల వద్దే రబ్బరు బుల్లెట్లు ఉంటే ఎమ్మెల్యేలంతా ఆలోచించాలి
- మంత్రిపై చర్యలు తీసుకోకుంటే హైకోర్టులో పిల్ వేస్తా
- బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను వెంటనే తొలగించాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. ఏ చట్టం ప్రకారం మంత్రి గాల్లోకి కాల్పులు జరిపారంటూ ప్రశ్నించారు. ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘు నందన్ రావు మాట్లాడారు. పర్సనల్ సెక్యూరిటీ నుంచి తుపాకి తీసి కాల్చడమేమిటని ప్రశ్నించారు. మంత్రికేమైనా గన్‌లైసెన్సు ఉందా అంటూ నిలదీశారు. ప్రాణహామి ఉందంటూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రభుత్వ ప్రత్యేక భద్రత కల్పించిందని, అలాంటి వ్యక్తి పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ వద్దే రబ్బరు బుల్లెట్లు ఉంటే ఎమ్మెల్యేలు అంతా ఆలోచించుకోవాలన్నారు. తమకు భద్రతగా ఉన్న గన్‌మెన్ల వద్ద ఉన్నవి రబ్బరు బులెట్ల అంటూ నిలదీశారు. ఒరిజినల్ బుల్లెట్లు కావా అన్నారు. దీనిపై డిజిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బహిరంగ ప్రదేశాలలో తుపాకి కాల్చడం చట్టరిత్యా నేరం అన్నారు. ఈ విషయంలో డిజిపి మూడు తప్పులు చేశారన్నారు. ఎస్‌పి సమక్షంలో తుపాకి పేలిస్తే దాన్ని ఇప్పటి వరకు సీజ్ చేయలేదన్నారు. మంత్రిపై కేసు నమోదు చేసే అవకాశమున్న పెట్టలేద న్నారు. ఆ తుపాకిని ఫోరెన్సిక్ ల్యాబక్ పంపలేదన్నారు. ఎస్‌పిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారా? రిటైర్ అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవి కోసం డిజిపి ఆలోచిస్తున్నారా? అన్నారు. దేని కోసం మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ విషయంపై మాట్లాడేందుకు డిజిపి కార్యాలయానికి ఎప్పుడు రమ్మంటారు? డిజిపి నిజాయితీ వ్యవహరించి తుపాకిని ఫోరెన్సిక్ పంపించాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, విచారణ నిష్పక్షపాతంగా జరగా లంటే మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించాలన్నారు. మంత్రి మీద నమ్మకం ఉంటే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ మంత్రిపై డిజిపి చర్యలు తీసుకోకుంటే తానే హైకోర్టులో పిల్ వేస్తానని స్పష్టం చేశారు.

# వ్యవసాయ మంత్రి పేరుతో బురిడీ!

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి పేరుతో వాట్సాప్ ద్వారా చెలామణీ అవుతున్న వ్యక్తిపై కేసు నమోదైంది. మంత్రి నిరంజన్‌రెడ్డి పేరుతో వాట్సాప్‌లో ఛాటింగ్ చేస్తున్ననట్లు గుర్తించి ఒక వ్యక్తిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిరంజన్‌రెడ్డి ఫొటోను వాట్సాప్ డిస్‌ప్లే పిక్చర్‌గా పెట్టుకుని పలవురు అధికారులతో ఛాటింగ్ చేస్తు న్నట్లు బయటపడింది. తాను మంత్రినంటూ పలువురు అధికారులతో ఛాటింగ్ చేస్తూ వారిని బురిడీ కొట్టించే ప్రయత్నం చేసినట్లు తెలియవచ్చింది. ఈ వ్యవహారంపై సదరు మంత్రి పిఆర్వో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారు.

# శ్రీవిష్ణు 'అల్లూరి' రిలీజ్‌కు రెడీ

హీరో శ్రీవిష్ణు ప్రస్తుతం ఓ పోలీస్ ఆఫీసర్ ఫిక్షనల్ బయోపిక్ అల్లూరి చిత్రంలో నటిస్తున్నారు. ప్రదీప్ వర్మ దర్శకత్వంలో లక్కీమీడియా బ్యానర్‌పై బెక్కం వేణుగోపాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. బెక్కం బబిత సమర్పిస్తున్నారు. ఈచిత్రంలో హీరో శ్రీవిష్ణు నిజాయితీ గల పోలీసు అధికారి అల్లూరి సీతారామరాజుగా కన్పించ నున్నారు. యూనిట్ తాజాగా ఈసినిమా విడుదల తేదీని ప్రకటించింది.. అల్లూరి చిత్రం సెప్టెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయను న్నారు.. రెండో వారం నుంచి దసరా సెలవులు ఈచిత్రానికి కలసిరానున్నాయి.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీ విష్ణు చేతిలో ఈటె పట్టుకుని ఫెరోషియస్‌గా కన్పించారు.. ఆయుధం నుంచి రక్తం కారవటం కూడ పోస్టర్‌లో ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. అల్లూరి అదిరిపోయే యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కు తోంది.. ఇందులో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది.. సుమన్ కీలకపాత్రలో కన్పించ నున్నారు. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్‌కు మంచిస్పందన వస్తోంది.. ముఖ్యంగా టీజర్ పొటెన్షియల్ కంటెంట్‌తో సిని మాపై అంచనాలను పెంచే సింది.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు..



# 'బుజ్జి ఇలా రా' ట్రైలర్

సునీల్, ధన్‌రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బుజ్జి ఇలా రా'. చాందినీ అయ్యంగార్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రముఖ దర్శకుడు జి.నాగేశ్వరెడ్డి కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 19న రిలీజ్ కాబోతోంది.. రూపా జగదీష్ సమర్పణలో ఎస్ఎన్ఎస్ క్రియేషనర్స ఎల్ఎల్‌పి, జీ.నాగేశ్వరరెడ్డి టీమ్ వర్క్ పతాకాలపై అగ్రహారం నాగిరెడ్డి, సంజీవరెడ్డి ఈచిత్రాన్ని



నిర్మిస్తున్నారు.. గరుడ వేగ అంజి సినిమాటోగ్రఫీ అందించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరయ్‌కు స్పందన వచ్చింది.. తాజాగా హీరో అల్లరి నరేష్ ట్రైలర్‌ను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.. నాగేశ్వరరెడ్డిగారు నాకు ఇష్టమైన దర్శకులు అన్నారు. దర్శకుడిగా కంటే మంచిస్నేహితుడు అన్నారు.. అంజి గరుడవేగ వంటి సిని మాలో అద్భుతమైన కెమెరా వర్క్‌చేశారన్నారు. అంత మంచి టెక్నీషియన్ దర్శకుడు కావటం ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.. సాయికార్తీక్ చక్కటి మ్యూజిక్ అందించారన్నారు.. ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ధన్ రాజ్,దర్శకుడు అంజి, జి.నాగేశ్వరరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, సాయికార్తీక్,నిర్మాతలు మాట్లాడారు.

# మళ్లీ రఫ్ఫాడించేద్దాం: దేవిశ్రీ రిప్లై



టాలీవుడ్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్.. ఇటీవల ఉప్పెన, రంగ్‌దే వంటిచిత్రాలతో తన సత్తా చాటుకున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన పుష్ప చిత్రం ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలి సిందే.. అంతేకాదు దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రాల తర్వాత మెగాస్టార్ 154 మూవీ., రామ్ 'వారియర్' చిత్రాలకు పనిచేస్తున్నారు.. ఇపుడు పుష్ప2 ఆల్బమ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. ఈసారి పుష్ప2 కు మాత్రం రఫ్ఫాడించేంద్దాం అంటూ ఐకాన్‌స్టార్ బన్నీ దేవిశ్రీ ప్రసాద్ రిప్లై ఇవ్వటం ఆసక్తికరంగా మారింది.. తాజాగా పుట్టినరోజు జరుపు కున్న దేవిశ్రీని అల్లు అర్జున్ ట్విట్టర్‌లో విష్ చేశారు. అయితే దాన్ని తాను చూసుకోలేదని, బన్నీ అభిమా నులకు సారీ చెబుతూ, బన్నీ విషెస్‌కు రిప్లై ఇచ్చారాయన.. 'పుష్ప2లో మళ్లీ అదరగొట్టే ఆల్బమ్ ఇద్దామని ఈ ఆల్బమ్‌ను ఐకానిక్‌గా మారుద్దామంటూ క్రేజీ రిప్లై ఇవ్వటం అభిమానుల్లో సంతోషం రేపింది.. దేవిశ్రీ ఇచ్చిన రిప్లై ఇపుడు వైరల్‌గా మారింది.

# ఆహా గోల్డ్‌గా అప్‌గ్రేడ్

తెలుగు ఓటిటి మాధ్యమాల్లో అగ్రగామిగా కొనసాగుతున్న ఆహా ఇపుడు ఆహా గోల్డ్‌ను లాంచ్ చేసింది.. ఈ ప్రీమియంలో వార్షిక సబ్‌స్క్రిప్షన్‌లో హై క్వాలిటీలో 4కె అల్ట్రా హెడ్‌డి వీడియో లను స్ట్రీమర్ ద్వారా అందించింది.. ఇది డాల్బీ సౌండ్‌లో కస్టమర్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించ నుంది.కొత్తసినిమాలు, టివి షోస్, ఒరిజినల్ కంటెంట్‌ను తెలుగు,



తమిళ, భాషల్లో వీక్షించవచ్చని తెలిపారు. లోకల్ కంటెంట్, నూతన సాంకేతికత కాంబినేషన్‌లో ఆహా ప్రేక్షకులకు అనిర్వచనీయమైన అనుభూతిని కల్గించటానికి సిద్ధమవుతోంది..ఈసందర్భంగా లాంచింగ్ వేడుకను తాజాగా నిర్వహిం చారు. అందులో భాగంగా ఆహాలో విడుదలై ఘనవిజయం సాధించటంమే కాకుండా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న చిత్రం కలర్‌ఫొటోను 4కె అల్ట్రా డాల్బీసిస్టమ్ సౌంత్‌డతో ప్రదర్శించారు.. ఈమూవీ ప్రేక్షకుల ఆదరణతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న సంగతి తెలిసిందే.. ఈసందర్భంగా ఆహా గోల్డ్ లోగోను ఆవిష్కరించారు.. ఆహా బిజినెస్ హెడ్ కార్తీక్, సిఇఒ అజిత్ ఠాకూర్, సుహాస్, సునీల్, చాందిని చౌదరి, సందీప్, వైవాహర్ష తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఫ్యాన్స్‌కు బర్త్‌డే గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి తాజాగా పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు.. ఆయా భారీ చిత్రాలపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



ఇదిలా ఉండగా ఈనెల 22న మెగాస్టార్ బర్త్‌డే సందర్భగా ఆయన అభిమానులకు గిఫ్ట్‌గా ఆయన నటించిన ఇండస్ట్రీ హిట్ మూవీ 'ఘరానా మొగుడు' చిత్రాన్ని పలు సెంటర్లలో భారీఎత్తున అభిమానుల కోసం ప్రత్యేక షోలు ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ఇప్ప టికే పనులు ప్రారంభం అయ్యాయని సమాచారం.. త్వరలోనే మెగాస్టార్ స్పెషల్ మూవీ స్పెషల్ షో కు సంబంధించిన పూర్తివివరాలను వెల్లడించనున్నారు. ఇదిలా ఉండగా మెగా స్టార్ ఇండస్ట్రీ హిట్ చిత్రాల్లో ఒకటైన ఘరా నా మొగుడులో నగ్మా హీరోయిన్‌గా నటిం చిన సంగతి తెలిసిందే.. అంతేకాదు ఈ చిత్రంలో వాణీవిశ్వనాథ్ కీలక రోల్‌లో మెప్పించింది కూడ.. నట దిగ్గజాలు రావుగోపాలరావు, సత్యనారాయణ, బ్రహ్మానందం, శరత్ సక్సేన తదితరులు నటించిన ఈచిత్రం 1992లో విడుదలైన అఖండ విజయం సాధించింది. ఈచిత్రానికి దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు.

# మహేష్ స్టన్నింగ్ లుక్ వైరల్

ఇండియన్ సినిమాలో ఎవర్ చార్మింగ్ స్టార్‌హీరో మహేష్ బాబు.. ఆయనకు ఓ ప్రత్యేక ఉంది.. 47వఏటలోకి అడుగుపెట్టిన ఆయన ఇప్పటికే యంగ్ చార్మింగ్‌గా కన్పి స్తూనే ఉంటారు.. తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ భారీ సినిమాకు సూపర్‌స్టార్ రెడీ అవుతున్నారు. కొంత కాలంగా ఆయన కొత్త లుక్‌ను అయితే ప్రిపేర్ చేస్తుండగా, కొన్ని ఆఫ్‌లైన్ ఫొటోలో సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.. ఇపుడు మహేష్ నుంచి డైరెక్టుగా ఓ స్టన్నింగ్ లుక్ బయటకు వచ్చి సోషల్‌మీడియాలో సెన్సే షన్‌గా మారింది.. బ్లాక్ అండ్ వైట్‌లో కన్పిస్తున్న ఈ ఫొటోలో మహేష్ సరికొత్త హెయిల్‌స్టైల్‌లో కన్పించారు.. ఆయన లుక్ చాలా కొత్తగా ఉంది.. మహేష్ పోస్ట్ చేసిన ఈ ఫొటో అభిమానులకు మంచిట్రీట్ ఇస్తోంది.. సోషల్ మీడియా లో వైరల్‌గా మారిపోయింది.. అయితే ఈలుక్ మహేష్ తన తదుపరి త్రివిక్రమ్ చిత్రంలో ఉంటుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు.



# ప్రమోషన్ల జోరు!



సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా అనన్యపాండే హీరోయిన్‌గా దర్శకుడు పూరి జగన్నాద్ తెరకెక్కించిన చిత్రం లైగర్.. సాలిడ్ యాక్షన్ డ్రామాగా ఈచిత్రాన్ని రూపొందిం చారు.. ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో సాలిడ్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నమేకర్స్ ఇపుడు తెలుగుప్రమోషన్ల జోరు పెంచింది.. హీరో విజయ్ దేవరకొండ, అనన్యపాండే, చార్మి దర్శకుడు పూరిజగన్నాథ్ సహా సినిమాల విలన్ విషు కూడ పాల్గొం టున్నారు.. తాజాగా చెన్నైలో ప్రమోషన్స్ పూర్తిచేసుకున్న యూనిట్ ఇపుడు తెలుగులో ప్రమోషన్స్‌కు సమాయాత్తం అయ్యింది.. పూరి కనెక్ట్స్ , ధర్మ ప్రొడక్షన్స్ సంయుక్తంగా తెరకెక్కించిన ఈచిత్రం ఈనెల 25న పాన్‌ఇండియాస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'నేను మీకు బాగా కావాల్సినవాడిని'



యంగ్ సెన్సేషన్ కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన తాజా చిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని.. దివం గత దర్శకుడు కోడిరామకృష్ణ ప్రథమ కుమార్తె కోడి దివ్యదీప్తి నిర్మాతగా తన ప్రొడక్ష్ నెం1గా కోడి దివ్య ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. .హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం ఇందులో కొత్తగా కమర్షియల్‌గా కన్పిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి నచ్చావ్ అబ్బాయి..పాటను విడుదల చేశారు.. ఒక మాస్ బీట్‌గా ఉంది.. ఇందులో కిరణ్ స్టెప్పులు ఆకట్టుకున్నాయి.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. లహరి ద్వారా ఆడియోను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారు. ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోది.. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

vaartha.com






# మెల్‌బోర్న్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మిల్కీ మెరిసే

ప్రస్తుతం మెల్‌బోర్న్ ఫిలింఫెస్టివల్‌లో 'మిల్కీబ్యూటీ' తమన్నా షోస్టాపర్‌గా వీక్షకుల హృదయాలను గెలుచు కుంటోంది.. అక్కడ తమన్నా హొయలు కేకపుట్టి స్తున్నాయి.. గ్రీన్‌కలర్ శారీ డిజైనర్ అమ్మడు ముగ్ధమనోహరంగా కన్పించింది.. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి.. ఇదిలా ఉండగా తమన్నా, తాప్సీ అధికారికంగా ఇండియన్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్ ఉత్సవాలను ప్రారంభించారు.. 120కి పైగా చిత్రాలను ప్రదర్శిత మయ్యాయి.. దేశ స్వాతంత్ర్య వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించనుండటం, ఈ వేదిక స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారింది.. ఈసందర్భంగా డిబేట్‌లో తమన్నాకు ఓ ప్రశ్న ఎదురైంది.. దీనికి స్పం దించిన మిల్కీబ్యూటీ 'ఇలాంటి సంభాషణ దేశానికి మాత్రమే ప్రత్యేకం.. నేను విదేశాలకు వెళ్లిన పుడు ఉత్తరాదివారు, దక్షిణాదివారు అంటూ ఎవరూ పిలవలేదు. విదేశీయులు, భారతీయ సినిమా అని మాత్రమే పిలుస్తారు. ఇక్కడ ఐఎఫ్ ఎఫ్ఎం కూడ అలాంటిదే అన్నారు.. ఇటీవల పాన్ ఇండియా సినిమాలను చూడాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారని, అలాంటి మరిన్ని కంటెంట్ చిత్రాలను తెరకెక్కిస్తున్నారని అన్నారు. కెరీర్ పరంగా చూస్తే తమన్నా తాజా బాలీవుడ్ మూవీ 'బబ్లీ బౌన్సర్' రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రాన్నికూడ మెల్‌బోర్న్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించబోతున్నారు.

# నారాయణదాస్ నారంగ్‌సార్‌కు అంకితం: అభిషేక్ అగర్వాల్


యంగ్ హీరో నిఖిల్, చందుమొండేటి దర్శకత్వంలో కార్తికేయకు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం కార్తికేయ 2... ఈచిత్రం ప్రేక్షకులకు ముందుకు వచ్చి హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా అన్నిచోట్ల నుంచి పాజిటివ్ స్పందన వస్తోంది.. కార్తికేయ2 యూనిట్ థాంక్స్ మీట్‌ను నిర్వహిం చింది.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, ఈసినిమాకు యుఎస్ ముందుగానే పాజిటివ్ రెస్పాన్స్



వచ్చిందన్నారు.. కానీ రిజల్ట్ కోసం వెయిట్ చేశామని, ఇక్కడ సినిమా అవ్వగానే నాకు ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయన్నారు.. అన్నీచోట్ల నుంచి హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తున్నట్టు రిపోర్టులు వచ్చాయన్నారు.నా సినిమా హిట్ అవ్వాలని చాలా మంది కోరుకున్నారని చెప్పారు.. ఇది ఇలాగే కొనసాగుతుందని భావిస్తున్నానని అన్నారు.. చందు మంచి పాయింట్ తీసుకుని అద్భుతంగా తీశారని అన్నారు.. ఈసందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, దర్శకుడు చందు మొండేటి కథ చెప్పిన దానికంటే అద్భుతంగా మలిచారని అన్నారు.. నాకు ఈచిత్రంలో నటించే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు అని అన్నారు. సినిమాకుఅన్నిచోట్ల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు.. కార్తికేయ సాంకేతిక నిపుణులకు కృతజ్ఞతు అని పేర్కొన్నారు.. దర్శకుడు చందు మొండేటి మాట్లాడుతూ, రెండు పాండమిక్స్ తర్వాత ఈసినిమా రిలీజ్ అయ్యిందని తెలిపారు. ఈసినిమా సక్సెస్‌తో ఆ కష్టమంతా మర్చిపోయానని అన్నారు.. ఈసినిమాకు మంచి స్పందన రావటంతో నేను చాలా ఎమోషనల్ అయిపోయానని అన్నారు.. చాలా సంతోషంగా ఉందన్నారు..

# రాబోతున్న 'భళా చోర భళా'

ఖయ్యూమ్, నవీన్ నేని, రోయిల్ శ్రీ, చింటు, శాంతి దేవగుడి , రామ్‌జగన్, చిత్రం శీను, ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం భళా చోర భళా... యాక్టివ్ స్టూడియోస్ బ్యానర్‌పై ఈచిత్రం తెరకెక్కు తోంది. ఫుల్‌లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈ మిస్టరీ చిత్రానికి ఏ.ప్రదీప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏ.జనని ప్రదీప్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం అన్నికార్యక్రమాలు పూరి చేసుకున్న ఈచిత్రాన్ని ఆగస్టు 26న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశ్శారు.. నటుడు ఖయ్యూమ్ మాట్లాడుతూ, ఈనెల 26న ఈ చిత్రం విడుదల అవుతోందన్నారు. కంప్లీట్ నెపోటిజమ్ సినిమా అన్నారు.



ఎందుకంటే ఇందులో అందరూ సీనియర్‌ఆర్టిస్టులకు సంబంధించిన వాళ్లే ఉన్నారన్నారు. ప్రదీప్ తనకు ఏవిఎస్‌గారి అబ్బాయిగా 20 ఏళ్ల క్రితమే తెలుసునని అన్నారు.. ఆ స్నేహంతోనే ఇద్దరం కలిసి పనిచేయటం జరిగిందన్నారు. కోవిడ్ టైంలో కూడ ప్రదీప్ స్టోరీ చెప్పారని, వినగానే నాకు బాగా నచ్చిందన్నారు. కథ నచ్చిన రెండో రోజే షూటింగ్ జరిగిందన్నారు. మంచి సినిమా అని ప్రతిఒక్కరూ ఆదరిస్తారని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో 'అవును' ఫేం చంటి, డైరెక్టర్ ప్రదీప్, తదితరులు మాట్లాడారు.



# జెండా రంగులున్న 'పొలిటికల్ పుట్టు'

**పోరుగు రుచి:** తమ పార్టీ జెండా రంగుకు జతయ్యేలా దుస్తులను ధరించే కార్యకర్తలను చూసుంటారు. కానీ కేరళలో జెండాకు జతయ్యే రంగులున్న 'పొలిటికల్ పుట్టు'ను ఎంతో ఇష్టంగా తింటున్నారు. పుట్టు తెలుసుగానీ కొత్తగా ఈ పొలిటికల్ పుట్టేంటని అనుకుంటున్నారు కదూ.. తిరువనంతపురంలోని హోటల్ యజమాని జుల్ఫికర్ రంగురంగుల పుట్టును ప్రత్యేకంగా అందిస్తున్నాడు. మిగతా వారికంటే భిన్నంగా పుట్టును అందిం చాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు. క్యారెట్, బీట్‌రూట్, బీన్స్, రాగి, మొక్కజొన్నల సహజ సిద్ధమైన రంగులనే పుట్టుకు ఉపయోగిస్తాడు. భార్య సహకారంతో ఆరు రకాల పుట్టులను రుచికరంగా వండి వడ్డిస్తున్నాడు. రేటు కూడా ఇరవై నుంచి నలభై రూపాయలే.





# బ్రిటిష్ సైన్యంతో పోరాడిన వీరవనిత

**ఒకవైపు వేల సంఖ్యలో బ్రిటిష్ సైన్యం.. మరోవైపు వందల్లో కిత్తూరు సైనికులు. ఆ పోరుపై నాడు దేశమంతటా ఆసక్తికర చర్చ. గంటల వ్యవధిలోనే నలిపేస్తామని ప్రగల్భాలు పలికిన ఆంగ్లేయులు.. ఘోరంగా ఓడిపోయారు. ఈ యుద్ధంలో కిత్తూరు సైన్యానికి నాయకత్వం వహించారు రాణి చెన్నమ్మ.**

కర్ణాటకలోని బెలగావి జిల్లా కిత్తూరు సంస్థానాన్ని 17,18 శతాబ్దాల్లో లింగాయత్ దేశాయ్ వంశస్థులు పాలించారు. సంస్థానాధీశుడు మల్ల సర్జా భూపతి కాలంలో మరాఠా రాజ్యంతో సత్సంబంధాలు ఉండేవి. దాంతో టిప్పుసుల్తాన్ ఆయన్ని 1785లో బందీగా పట్టుకెళ్లగా ఆయన భార్య రుద్రమ్మ మంత్రాంగం నెరపి విడుదల చేయించింది. అనంతరం ఆయన బ్రిటిషర్లతో స్నేహాన్ని కొనసాగించాడు. మరాఠా పీష్వాలతో వైరం పెరగడంతో సమీప కాకతి సంస్థానాధీశుడితో మైత్రికి ప్రయత్నించి ఆయన కూతురు 15 ఏళ్ల చెన్నమ్మను రెండో పెళ్లి చేసుకున్నాడు. 1778లో పుట్టిన చెన్నమ్మ చిన్న వయసులోనే కత్తిసాము, గుర్రపు స్వారీ నేర్చుకుంది. మల్ల సర్జా, రుద్రమ్మలకు శివలింగ పుట్టాడు. చెన్నమ్మకూ కుమారుడు పుట్టాడు. తన అంతరంగికుల మోసంతో మల్లసర్జా 1816లో పీష్వాల చేతిలో హతమయ్యాడు. ఆ విషాదంతో రుద్రమ్మ కూడా మృతి చెందింది. శివలింగకు పట్టాభిషేకం చేసి పాలనలో చేదోడుగా ఉండేది చెన్నమ్మ. అనూహ్యంగా 1824లో శివలింగ, చెన్నమ్మ కొడుకు రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో కన్ను మూశారు. తన మరణానికి ముందే ఓ బాలుణ్ని శివలింగ దత్తత తీసుకున్నా.. అది చెల్లదని ధార్వాడ్‌లో బ్రిటిషర్ల రాజకీయ సలహాదారు. జాన్ థాకరే స్పష్టం చేశాడు. సంస్థానంలోని రూ.16 లక్షల నగదు, భారీగా ఉన్న నగలను అప్పగించాలని హుకుం జారీ చేశాడు. తమ సంస్థానాన్ని కబళించడం సరికదని చెన్నమ్మ విన్నవించినా ఆంగ్లేయులు వినలేదు. దాంతో.. 'అసలు మా రాజ్యాలకు వారసులను నిర్ణయించడానికి వీరెవర అంటూ చెన్నమ్మ ఎదురు తిరిగింది. ఫలితంగా థాకరే 1824 అక్టోబరులో సైన్యంతో దాడి చేశాడు. కిత్తూరు సైనికులు చెన్నమ్మ సారథ్యంలో తెల్లవారిని ఊచకోత కోశారు. థాకరే సైతం వీరి కత్తి వేటుకు హతమయ్యాడు. ఇద్దరు బ్రిటిష్ అధికారులు బందీలుగా చిక్కారు. కలెక్టర్ చాప్లిన్.. రాయబారంతో వారిని చెన్నమ్మ విడిచిపెట్టారు. ఈ యుద్ధంతో బ్రిటిషర్లనూ ఓడించవచ్చని మిగిలిన సంస్థానాలకు అర్థమైంది.





**గన్‌పౌడర్ బూడిద....** అవమాన భారంతో కుంగిపోతున్న చాప్లిన్ 20వేల సైన్యంతో మళ్లీ కిత్తూరుపైకి వచ్చాడు. యుద్ధం వద్దని మద్రాసు గవర్నర్‌కు చెన్నమ్మ లేఖలు రాసినా, రాయబారులను పంపినా అతను స్పందించలేదు. ఇక యుద్ధం అనివార్యమైంది. రాణికి అండగా సైన్యంతోపాటు పౌరులు కూడా నిలిచారు. ఆమె కత్తి పట్టి యుద్ధంలోకి దిగింది. ఆ పోరాట 12 పోరాటం 12 రోజులు సాగింది. ఈ సారి పోలాపుర్ సబ్ కలెక్టర్ మన్రో ప్రాణాలు కోల్పోయాడు. ఇలా లాభం లేదని ఆంగ్లేయులు కుటిల తంత్రం పన్నారు. చెన్నమ్మ సైన్యంలోని ముఖ్యుడైన మల్లప్ప శెట్టిని లొంగదీసుకుని, గన్‌పౌడర్‌లో బూడిదను కలిపించారు. దీంతో వారి తుపాకులు, ఫిరంగులు పేలేదు. ఈ ద్రోహంతో చెన్నమ్మ ఓడిపోయి, బ్రిటిషర్లకు బందీగా చిక్కింది. విచారణ కోసం ఆమెను ధార్వాడ్ కలెక్టరేట్‌లో కొన్ని రోజులు ఉంచారు. తర్వాత జీవితఖైదు విధించారు. బైల్ హొంగల్ కోటలో శిక్ష అనుభవిస్తూ 1829లో కన్నుమూసినా.. దేశస్వతంత్ర పోరాట చరిత్రలో ధ్రువతారగా నిలిచింది.

# కాంజీవరం పట్టు చీరెలు

శ్రావణమాసం మొదలై పండుగలు వస్తున్నాయి. అందాల భరిణెలు మెచ్చే ఆరణి, కాంతలు కావాలనుకునే కాంజీవరం పట్టు చీరల్ని కట్టుకుని పండగలు, వ్రతాల వేళ పుత్తడి బొమ్మలా మెరిసిపోండి.



## ఆరోగ్య భాగ్యం

# రక్తదాన ప్రాధాన్యత



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

మానవ శరీరంలో రక్తం మొత్తం సాధారణంగా శరీర బరువులో 7% సమానం. మన శరీరంలోని కణాలకి అవసరమైన ఆహారం, ప్రాణవాయువును, శరీర ఉష్ణోగ్రతను రెగ్యులేట్ చేయడానికి, కణాల నుండి మెటబాలిక్ వ్యర్థ పదార్థాల్ని తొలగించడానికి రక్తం అవసరమవుతుంది. మన శరీరంలో 4.5 నుండి 5.5 లీటర్ల రక్తం ఉంటుంది. ఆస్ట్రియన్ బయోలజిస్ట్, ఫిజిషియన్ కార్ల్ లాండ్ స్టయినర్ 1930లో ఎ,బి,ఎబి, ఒ బ్లడ్ గ్రూప్స్‌ని గుర్తించినందుకు నోబుల్ ప్రైజ్ వచ్చింది. జూన్ 14వ తేదీ ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2004 రోమ్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరపడమైనది. 2005 నుంచి ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు. స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ సంస్థలు, రక్తదాన శిబిరాల్ని ఏర్పాటు చేయడమైనది. ప్రపంచ మంతటా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో అభివృద్ధి చెందిన టెక్నాలజీ ద్వారా బ్లడ్ బ్యాంకుల్ని స్థాపించడమైంది. బ్రిటన్ శాస్త్రవేత్త చార్లెస్ రిచర్డ్ ద్యూ దీనికి ఆద్యుడు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా, అత్యవసర పరిస్థితుల్లో రోడ్ ట్రాఫిక్ ఆక్సిడెంట్స్ గాయాలు. కాన్పు సమయాలో, మెడికల్ సర్జిన్‌లో ఆపరేషన్స్ ప్రాణ రక్షణార్థం వీటిని నిర్వహించడమైంది.

**రక్త దాతలకు ఉండవలసిన లక్షణాలు :** వయస్సు 18-65 సంవత్సరాలుండాలి. బరువు 45-65 కిలోలు ఉండవచ్చు. పల్స్ రేట్ 60-100 నిమిషాలు ఉండాలి. బ్లడ్ ప్రేషర్ 110-120/80-90 ఎం.ఎం, హెచ్‌జి ఉండాలి. హోమ్‌గ్లోబిన్ 12.5 జిఎం/100 ఎంఎల్ బాడీ టెంపరేచర్ 37.5సెం వుండాలి. మానసిక శారీరక ఆరోగ్యం ముఖ్యం. రక్తదానం, ఇవ్వడానికి 24 గంటల ముందు ఆల్కహాల్, స్మోకింగ్ చేయరాదు. ఉపవాసం మీతిమీరి తినడం లాంటివి చేయరాదు. డయాబెటిక్స్ కూడా నార్మల్ షుగర్ లెవల్స్ ఉన్నప్పుడు హెల్దీ లైఫ్ స్టయిల్ ఉన్నప్పుడు, ఇతర వ్యాధులకు మందులు వాడే వారు కూడా అర్హులు.



ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

చెలి చిట్కా



## ఆధ్యాత్మికం

# ప్రథమ దర్శనం



లక్ష్మీదేవి తన స్వర్గపు నివాసాన్ని విడిచిపెట్టి, భూమిపై కరవీర పూర్ (కొల్లాహపూర్)లో నివసించింది. ఆమె బయలుదేరిన తర్వాత, విష్ణువు భూలోకంలో, వెంకట కొండపై పుష్కరిణి పక్కన, ఆహారం, నిద్ర లేకుండా, లక్ష్మి తిరిగి రావడానికి ధ్యానంతో చింత చెట్టు కింద చీమలపుట్ట (కొండ)లో నివసించాడు బ్రహ్మ, శివుడు అతడిపై జాలి కలిగి, విష్ణువుకి సేవ చేయాలని ఒక ఆవు, దూడ రూపాలుగా ఏర్పడ్డారు. లక్ష్మి ఒక అవుల కాపరిణి రూపంలో చోళ దేశం యొక్క రాజుకు ఆవు, దూడను అమ్మింది. చోళ రాజు తన పశువుల మందతో పాటు వెంకట కొండపై ఈ పశువులను కూడా కలిపి మేపటానికి పంపుతాడు. చీమలపుట్ట మీద విష్ణువుని కనిపెట్టి, ఆవు తన పాలును అందించి, తద్వారా అతనికి ఆహారం ఇచ్చింది. ఇంతలో, రాజభవంతి వద్ద, ఆవు నుండి కొద్దిగానైనా పాలు లభించడం లేదని, దీని వల్ల చోళరాణి ఆవు కాపరుడికి శేరాబదు అనే యాదవుడు పాలు లేకపోవడానికి కారణాన్ని తెలుసుకోవడానికి, ఆవు కాపరుడు శేరాబదు ఆవును రహస్యంగా అనుసరించి, చీమలపుట్టపై తన పొదుగు నుండి పాలను ఖాళీ చేస్తున్న ఆవును కనుగొన్నాడు. ఆవు యొక్క ప్రవర్తన వలన ఆగ్రహానికి గురైన ఆవు కాపరుడు శేరాబదు తన గొడ్డలిని ఆవు మీదకు విసిరివేసాడు. కాని ఆవుకు హాని కలిగించలేక పోయాడు అయినప్పటికీ, ఆవు కాపరుడు శేరాబదు విసిరిన గొడ్డలి దెబ్బ నుండి ఆవును కాపాడేందుకు విష్ణువుకు రక్తస్రావం అవటం చూసినపుడు, శేరాబదుకి మహావిష్ణువు పిశశిగా శేరాబదుని శపిస్తాడు. తన తప్పు తెలుసుకొని క్షమించమని ప్రార్థిస్తాడు మహా విష్ణువు అప్పుడు నాకు పద్మావతితో కళ్యాణం జరుగుతుంది. అప్పుడు నీకు శాపం విమోక్షం కలుగుతుంది మహావిష్ణువు శేరాబదుకి ఒక వరం ఇస్తారు. భూమి మీద మొట్ట మొదట నువ్వు నన్ను చూశావు కాబట్టి నా ప్రథమ దర్శనం నీకే ఇస్తున్నాను ఆ శాపం అంతం అవుతుందని విష్ణువు దీవించాడు. ఆ తరువాత, విష్ణువు శ్రీనివాసుడు లాగా, వరాహ క్షేత్రంలో ఉండాలని నిర్ణయించుకున్నాడు. తన నివాసం కోసం ఒక స్థలాన్ని మంజూరు చేసేందుకు వరాహుడిని కోరాడు.



# వడ్ల ఊకతో అందం

పాల వర్ణంలో మెరుపులీనే జపాన్ అమ్మాయిల సౌందర్యం వెనుక రహస్యమే.. వడ్ల ఊక అట. వందల సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఆ దేశమహిళల ఆరోగ్యకరమైన చర్మం, అందానికి వారు పాటిస్తున్న మరిన్ని చిట్కాలను కూడా తెలుసుకుందాం.

- యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉండే వడ్ల ఊక పొడిని జపాన్‌మహిళలు ముఖానిక స్క్రబ్బింగ్ చేయడానికి వాడతారు. సౌందర్య లేపనాల్లోనూ వినియోగిస్తారు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్యపు ఛాయలను దరికి చేరనీయదు.
- ఆహారంలో వాడే రాజ్మా గింజలను అందాన్ని పెంపొందించుకోవడానికి కూడా వీరు ఉపయోగిస్తారు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచు తాయి. ఈ గింజల్లోని సపోనిన్ చర్మరంధ్రాల్లో మురికిని శుభ్రపరుస్తుంది. రాజ్మా గింజల పేస్ట్‌ని ముఖానికి రాసి రుద్దితే మురికితోపాటు మృతకణాలు దూరమవుతాయి. అలానే ముఖంపై మొటిమలు, నల్లని మచ్చలు వంటివీ తగ్గుతాయి.



# వీటితో ఆరోగ్యం



రోజులో బ్రేక్‌ఫాస్ట్ కీలకం. రాత్రంతా కడుపు ఖాళీ ఉండటంతో శరీరానికి శక్తి కావాల్సి ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్‌లో గుప్పెడు మొలకెత్తిన విత్తనాలు తినడం లేదా రాత్రిపూట తినడం ఆరోగ్యానికి మంచిదే.

- శనగలు, పెసలు, శనక్కాయలు, అలసందలు, లాంటి గింజలను నీటిలో నానబెడతే మొలకెత్తిన విత్తనాలు తయారవుతాయి. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఎక్కువ మోతాదులో ఆహారాన్ని తినాలను కున్నప్పుడు వీటితోనే సరిపెట్టుకోవచ్చు. కడుపు నిండుతుంది.
- ఫైబర్ శాతం అధికంగా ఉండటం వల్ల త్వరగా జీర్ణమవుతాయి కూడా. ఐరన్, కాపర్ ఉండటం వల్ల రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. జుట్టు పెరగడానిక కూడా ఉపకరిస్తాయి. డైటింగ్ చేసేవారు ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వాళ్లు మొలకెత్తిన విత్తనాలతో దోస్తీ చేయాల్సిందే.
- మొలకెత్తిన విత్తనాల్లో విటమిన్లు, మినరల్స్ శాతం ఎక్కువే.
- ఎ-విటమిన్ పుష్కలం కాబట్టి ఇవి తింటే కంటికి మంచిది. వీటిని తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది.
- ఇందులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, పొటాషియం వల్ల రక్తనాళాల్లో ఒత్తిడి తగ్గటంతో పాటు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎంజైమ్‌ల పవర్ హౌస్ అయిన ఈ మొలకెత్తిన విత్తనాలను గర్భిణులు, పిల్లలు తప్పక తినాలి.



ఎన్ని పులులు ఎదురైనా అందరి కళ్లు

# ద్రావిడ్ పైనే!

## న్యూజిలాండ్‌రాస్‌టేలర్ ఆత్మకథలో కొటేషన్లు

**న్యూఢిల్లీ:** టీమిండియామాజీ క్రికెటర్ ప్రస్తుత భారత్ హెడ్ కోచ్ ద్రవిడ్‌తోజరిగిన అనుభవాన్ని తన ఆత్మకథలో రాసాడు న్యూజిలాండ్ మాజీక్రికెటర్ రాస్‌టేలర్. 2011 ఐపిఎల్‌సందర్భంగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన జట్టులోషేన్‌వార్న్‌సహా రాహుల్ ద్రవిడ్‌కూడా ఉన్నారు. వారితో డ్రెస్సింగ్‌రూమ్ పంచుకున్న టేలర్ అప్పట్లో బయట టీమిండియా ఆటగాళ్ల పాపులారిటీ ఎంతనేది కళ్లారా చూసానని వెల్లడించాడు. 2011 ఐపిఎల్ సందర్భంగా ఒకసారి ద్రావిడ్‌తోకలిసి రాజస్థాన్‌లోని రణతంబోర్ జాతీయపార్కుకువెళ్లానని, ద్రవిడ్‌ను మీరెన్నిసార్లు పులులను సందర్శించారనిఅడిగితే దానికి ద్రవిడ్ లేదు ఇంతవరకూ ఒక్కపులిని కూడా దగ్గరినుంచి చూడలేదు. ఇది 21వ సఫారీ అనుకుంటా కాని ఒక్కపులినికూడా చూడలేకపోయా అన్నాడు. దీంతో ఏంటి 21సార్లు సఫారికి వచ్చినా ఒక్కసారికూడా పులిని చూడలేదా అని ఆశ్చర్యపోయానని అన్నాడు. ఆ తర్వాత అందరం కలిసి ఎస్‌వియుమోడల్ ఓపెన్‌టాప్ కారులో సఫారికి వెళ్లామని, సుమారు 100 మీటర్లదూరంలో ఒక పులినిచూసామని, ద్రవిడ్‌నావల్ల ఈరోజు పులిని దగ్గర్నుంచి చూసావు. దానికి థాంక్స్ చెప్పాలి అన్నాడు. ఇక మామధ్య ఏవో మాటలు సందర్భంలో వచ్చాయి ఈసమయంలోనే నేనొక అద్భుత విషయం గమనించా. మేం వెళుతున్న కారువెనక మరో సఫారీ వాహనంలో కొందరున్నారు. అప్పటిదాకా కనిపిస్తున్న పులలను తమ కెమేరాల్లో బంధిస్తున్నవాళ్లు అది ఆపేసి ఒక్కసారిగా కెమేరాలన్నీ ద్రవిడ్‌వైపు తిప్పారు. ఈసందర్భంగా ఒక అంశం కోట్‌చేయాలనుకున్నా. ప్రపంచంలో సుమారు నాలుగువేల పులులు ఉంటాయి. కానీ వాటికి మించిన ప్రత్యేకం రాహుల్‌ద్రావిడ్ అని ఖచ్చితంగా చెప్పలగలనని కోట్‌చేసాడు. 2006లో న్యూజిలాండ్‌తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రంచేసిన రాస్‌టేలర్ అనతికాలంలోనే జట్టుకు ప్లేయర్‌గా వచ్చాడు. బౌలర్ ఎవరైనాసరే బుల్లెట్‌షాట్లతో బౌండరీలకు పంపడం రాస్‌టేలర్‌ప్రత్యేకత. బంగ్లాదేశ్‌తో ఈ ఏడాది ఆరంభంలోజరిగిన టెస్టుసిరీస్ అనంతరం తన 16 ఏళ్లక్రికెట్‌కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు.

## బల్లెం వీరుడిపై ఆగంతకుల దాడి!

**గ్రెనెడా:** జావెలిన్‌త్రో ప్రపంచ ఛాంపియన్, కామన్వెల్త్ సిల్వర్‌మెడలిస్టు ఆండర్సన్ పీటర్స్‌పై కొందరు వ్యక్తులు దాడిచేసారు. గ్రెనడాలో ఓ బీచ్‌పార్టీకి హాజరైన ఆండర్సన్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. అనంతరం పడవలోనుంచి నీళ్లలోకి తోసేసారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అయితే గొడవ ఎందుకు జరిగింది? దాడి ఎవరుచేసారు? ఏంజరిగిందనే విషయాలు తెలియాల్సి ఉంది. కాగా దాడిలో స్వల్పంగా గాయపడిన ఆండర్సన్ పీటర్స్ ప్రస్తుతం వైద్యులపర్యవేక్షణలో ఉన్నట్లు గ్రెనడా పోలీసులు వెల్లడించారు. ఆండర్సన్ పీటర్స్‌పై దాడిని ఒలింపిక్ కమిటీ ఖండించింది. ఆండర్సన్‌పై దాడిచేసిన ఐదుగురిపైనా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, ఆత డిపై దాడిచేసినవారు ఈప్రాంతం వాళ్లు కాదని తెలిసిందని వెల్లడించింది. గ్రెనడా దేశానికి చెందిన ఆండర్సన్‌పీటర్స్ 2019, 2022 జావెలిన్‌త్రో ప్రపంచ ఛాంపియన్ షిప్స్ టైటిల్స్ గెలిచాడు. ఈ ఏడాది దోహా డైమండ్ లీగ్‌లో 93.07 మీటర్లు దూరం విసిరి ప్రపంచ రికార్డుక్రియేట్‌చేసిన పీటర్స్ తర్వాత స్టాక్‌హోమ్, డైమండ్‌లీగ్, వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ స్వర్ణప తకాలు కైవసంచేసుకున్నాడు.



## వజ్రోత్సవ చిత్రాలతో డిపిని నింపేసిన 'మిస్టర్‌కూల్'

**రాంచి:** క్రికెటర్లు ఒక మ్యాచ్‌లో బాగా ఆడితేనో లేదా ఏదైనా వివాదంలో నిలిస్తేనో బాగా ట్రెండ్ అవుతాడు. కానీ ఎంఎస్‌ధోనీ మాత్రం తన డిపి మారిస్తేచాలు అందరి ఫోకస్‌లో ఉంటాడు. మిస్టర్‌కూల్‌గా పేరున్న ఎంఎస్‌ధోని ట్విట్టర్‌లో ఒక అభిమాని పోస్టుచేసిన కామెంట్ ఇపుడు వైరల్ అవుతోంది. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలవేళ కేవలం డిపి మార్చడంద్వారా తనేంటో మరోసారి చెప్పాడు. ఎప్పటిలాగే అభిమానుల గుండెల్లో నిలిచాడు. ఆజాదికా అమృత్‌మహోత్సవ్ దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయి. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంది. హర్‌ఘర్ తిరంగా ప్రచారం అద్భుతంగా ఉంది. ప్రధాని నరేంద్రమోడీసహా సెలబ్రిటీలు సామాన్యులు తమ సోషల్‌మీడియా ఖాతాల్లో డిపిలుమార్చేసారు. ఈక్రమంలోనే ఎంఎస్‌ధోనీ కూడా తన ఇన్‌స్టా ఖాతాలో తన డిపి మార్చాడు. ఎప్పటిలాగే తన ప్రత్యేత చూపించాడు. డిపిలో పెట్టిన చిన్న క్యాప్షన్‌తో మంచి సందేశం ఇచ్చాడు. భారతీయుడిగా పుట్టినందుకు నాజన్మధన్యమయింది అని అర్థం స్ఫురించేలా రాసాడు. సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాసాడు. తన డిపిని మువ్వన్నెల జెండాతో నింపేసాడు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ నిన్ను కలిగి ఉన్నందుకు దేశం మొత్తం గర్విస్తోంది మహీ అంటూ అంజలి అనే యూజర్ తన అభిమానం కురిపించింది. నిరంతరం దేశమే అన్నింటికంటే ముందనిభావిస్తాడు. అందుకే భారత్ ఇష్టపడే క్రికెటర్ అయ్యాడని లెఫ్టినెంట్ కల్నల్ ధోని అని మరొక అభిమాని పోస్టుపెట్టాడు. పద్మవిభూషన్ అవార్డును స్వీకరించిన మిస్టర్‌కూల్ ఈపురస్కారం స్వీకరించే సమయంలోనే తనటెరిటోరియల్ ఆర్మీయూనిఫామ్‌తో వచ్చి అభిమానులను మురిపించాడు. 2019లో పారాచూట్ రెజిమెంట్‌తో నెలరోజులపాటు కఠినమైన శిక్షణకూడా తీసుకున్నాడు.

టీమిండియా జట్టు 'జెర్సీ'పై

# ఫ్యాన్స్ సెంటిమెంట్!




**ముంబయి, ఆగస్టు 14:** ఒక క్రికెట్‌మ్యాచ్‌లో ఒక జట్టు అన్నివిభాగాల్లో రాణించిందంటే కచ్చితంగా ఆజట్టునే విజయం వరిస్తుంది. కొన్ని ఓటములను సెంటిమెంట్‌తోముడిపెడుతుంటారు. తాజాగా టీమిండియా అభిమానులకు జెర్సీభయం పట్టుకుంది. మెగా టోర్నీలకు ముందు మార్చిన జెర్సీలు టీమిండియాకు కలిసి రావడంలేదన్న వ్యాఖ్యలు, పోస్టులు ఎక్కువయ్యాయి. 2011 వన్డేవరల్డ్‌కప్, 2013 ఐసిసి ఛాంపియన్స్‌ట్రోఫీ గెలిచిన అనంతరం టీమిండియా మళ్లీ ఎటువంటి మేజర్ టోర్నీ గెలవలేకపోయింది. 2016లో టి20 ప్రపంచకప్‌లో ఫైనల్, 2015 ప్రపంచకప్‌లో సెమీఫైనల్, 2019 ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌లోనే వెనుదిరిగింది. ఇక 2021 టి20 ప్రపంచకప్‌లో టీమిండియా దారుణప్రదర్శనచేసి లీగ్‌దశలోనే వెనుదిరిగింది. ఈ ఓటములన్నీ టీమిండియా జెర్సీ మార్చినందుకే అనిఅభిమానులు తమ పోస్టుల్లో వెల్లువెత్తించారు. ఐపిఎల్ రెండోదశముగిసిన తర్వాత వార్మప్‌మ ఆయ్‌చ్‌ల్లో అద్భుత విజయాలు సాధించిన భారత జట్టు టోర్నీ మొదలయ్యాక అసలు మ్యాచ్‌ల్లో తేలిపోయింది. ఐసిసి ప్రపంచకప్ చరిత్రలోమొట్టమొదటిసారి పాక్‌చేతుల్లో పరాజయం ఎదుర్కొన్న భారత జట్టు తర్వాత కివీస్‌తో మ్యాచ్‌లోను ఓడి గ్రూప్ స్టేజికే పరిమితం అయింది. దీంతోటీమిండియా జెర్సీపై తీవ్రమైన ట్రోలింగ్ వచ్చింది. తర్వాత కొన్నిరోజులకు జెర్సీని మరోసారి మార్చింది. ప్రస్తుతం భారత జట్టు సౌండ్‌వేవ్స్ లేకుండా పాత డార్క్ బ్లూకలర్ జెర్సీనే వాడుతోంది. ఆసియా కప్ 2022 టోర్నీలోనూ భారత్ ఇదే జెర్సీతో బరిలోకి దిగుతోంది. రోహిత్‌శర్మ కెప్టెన్సీలో వరుసగా సిరీస్‌లు కైవసంచేసుకుంటూ జైత్రయాత్ర కొనసాగిస్తున్న టీమిండియా జెర్సీ భారత జట్టుకు కలిసొచ్చిందనే చెప్పాలి. అయితే ఆసియా కప్ 2022 టోర్నీతోపాటు టి20 ప్రపంచకప్ 2022 టోర్నీలోనూ కొత్తజెర్సీని తీసుకువచ్చే ఆలోచన విరమించుకోవాలని బిసిసిఐని కోరుతున్నారు. జెర్సీని మారిస్తే మరోసారి భారత జట్టుకు ఓటమి తప్పదేమోనని భయపడుతున్నారు.

## పాక్ కెప్టెన్‌కు 'సితారా ఎ ఆజమ్' పురస్కారం




**కరాచి:** పాకిస్థాన్‌కు 75వ స్వాతంత్ర్య వేడులకసందర్భంగా ఆదేశ క్రికెట్ జట్టు కెప్టెన్ బాబర్ అజామ్‌కు సితారా ఎ పాకిస్థాన్ పురస్కారం లభించింది. మహిళల జట్టు కెప్టెన్ బిస్మాహ్ మరూఫ్‌కు తంఘా ఎ పాకిస్థాన్‌పురస్కారం ప్రధానంచేసారు. పాకిస్థాన్ 75వ వార్షికోత్సవం సందర్భంగాపౌర పురస్కాలు అందుకున్న మసూద్‌జాన్ అంధ క్రికెటర్ ఒకరున్నారు. బాబర్ ఆజమ్, బిస్మా మరూఫ్‌లను అభినందిస్తూ పాకిస్థాన్ బోర్డు ట్వీట్‌చేసింది. వరల్డ్ నంబర్‌వన్ వన్డే, టి20 బ్యాట్స్‌మాన్ అయిన బాబర్ ప్రనస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. వన్డేల్లో రెండుపర్యాయాలు వరుసగామూడు సెంచరీలునమోదుచేసిన తొలి ఆటగాడిగా బాబర్ రికార్డుసాధించాడు. వన్డేల్లోనూ 17 శతకాలుపూర్తిచేసాడు. వేగంగా వెయ్యిపరుగులుచేసిన కెప్టెన్‌గా ఘనత సాధించాడు. బాబర్ కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టు యుఎఇలో జరిగిన 2021 టి20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్‌కు చేరింది. ఐసిసి ఆతడిని లీడర్ ఆఫ్‌ది టీమ్ ఆఫ్‌ది టోర్నీగా ప్రకటించింది. 2015లో వన్డేల్లో అరంగేట్రంచేసిన బాబర్ పాక్ తరపున వన్డేల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్ల జాబితాలో 15వ స్థానంలో ఉన్నాడు. 89 మ్యాచ్‌ల్లో 4442 పరుగులుచేసిన బాబర్ 74వ టి20ల్లో 2686 పరుగులుచేసాడు. ఇందులో ఒక సెంచరీ 26 అర్ధశతకాలున్నాయి. పాక్‌తరపున టెస్టుల్లో అదికపరుగులుచేసిన క్రికెటర్లలో బాబర్ 19వ ప్లేస్‌లో ఉన్నాడు. 42 టెస్టులు ఆడి 3122పరుగులుచేసాడు. ఏడుసెంచరీలుననఆనయి. ఆసియాకప్‌లో బాబర్ ఆజమ్ పాకిస్థాన్‌జట్టుకు కెప్టెన్‌గా వస్తున్నాడు.

# భారత్ కరెన్సీపై రష్యా ఫోకస్


**మాస్కో, ఆగస్టు 14:** రష్యా తన నేషనల్ వెల్త్ ఫండ్ (ఎన్‌డబ్ల్యూఎఫ్)లో ఉంచడానికి చైనా, భారతదేశం, టర్కీ వంటి స్నేహపూర్వక దేశాల నుంచి కరెన్సీలను కొనుగోలు చేయాలని చూస్తోంది. ఆ దేశ సెంట్రల్ బ్యాంకు ఈ




సమాచారాన్ని ఇచ్చింది. నిజానికి ఉక్రెయిన్‌పై దాడితో పలు రకాల ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా, డాలర్లు లేదా యూరోలను కొనుగోలు చేసే సామర్థ్యాన్ని కోల్పోయింది. అందుకే స్నేహపూర్వక దేశాల కరెన్సీలను కొనుగోలు చేసేందుకు ప్లాన్ చేస్తోంది. ఫ్రీ-ఫ్లోటింగ్ రూబుల్ ఎక్చేంజ్ రేట్ పాలసీకి కట్టుబడి ఉన్నామని బ్యాంకు తెలిపింది. అయితే రైనీ డే ఫండ్‌కు అదనపు చమురు ఆదాయాన్ని మళ్లించే బడ్జెట్ నియమాన్ని పునరుద్ధరించడం అవసరమని నొక్కి చెప్పింది. రెయినీ డే ఫండ్ అనేది ఇంటి నిర్వహణ లేదా పార్కింగ్ టిక్కెట్లు వంటి ఊహించని, తక్కువ ధర ఖర్చుల కోసం కేటాయించిన డబ్బు. 2023-25 కోసం దాని ద్రవ్య విధానంపై ఒక నివేదికలో రష్యాపై పాశ్చాత్య ఆంక్షల దృష్ట్యా, ఆర్థిక పాలనకు తిరిగి రావడానికి మరియు ఎన్‌డబ్ల్యూఎఫ్‌ని తిరిగి నింపడానికి వివిధ ఎంపికలు ఇప్పుడు చర్చించబడుతున్నాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. బడ్జెట్ నిబంధనల ప్రకారం రష్యా మొదట ఎన్‌డబ్ల్యూఎఫ్ కోసం డాలర్లు, యూరోలను కొనుగోలు చేసింది. కానీ ఇతర కరెన్సీలను కాదు. రూబుల్‌లో పెరుగుతున్న అస్థిరత మధ్య రష్యా 2022 ప్రారంభంలో ఫండ్ కోసం విదేశీ కరెన్సీని రోజువారీ కొనుగోళ్లను నిలిపి వేసింది. ఎన్‌డబ్ల్యూఎఫ్ ఆర్థిక మంత్రిత్వ శాఖచే నిర్వహించ బడుతుంది. అయితే ఇది సెంట్రల్ బ్యాంకు యొక్క అంతర్జాతీయ నిల్వలో భాగం. ఇందులో యువాన్ కూడా ఉంటుంది. ఫిబ్రవరి నాటికి ఇవి మొత్తం 640 బిలియన్ డాలర్లు, వీటిలో దాదాపు సగం పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల కింద నిలిపివేయబడ్డాయి. రెండు సంవత్సరాల సంకోచం తర్వాత 2024లో రష్యా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తిరిగి వస్తుందని, ద్రవ్యోల్బణం కూడా అప్పటికి 4 శాతం లక్ష్యానికి తగ్గుతుందని భావిస్తోంది. సెంట్రల్ బ్యాంకు కీలకరేటును 5-6శాతం పరిధిలోకి తీసుకురావడానికివీలు కల్పిస్తుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది.

## విద్యుత్ వాహనాల్లో లోపాలపై చర్యలకు ఆదేశం

**ముంబై, ఆగస్టు 14:** వరుసగా ఎలక్ట్రిక్ వాహనాలలో అగ్ని ప్రమాదాలు జరగడంపై దృష్టిపెట్టిన రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక నిపుణుల కమిటీని నియమించింది. ఇటీవల కమిటీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, సెల్ వెంటింగ్ మెకానిజంలో తీవ్రమైన లోపాన్ని గుర్తించినట్లు మంత్రిత్వశాఖ పేర్కొంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా, నాసిరకం వాహనాలను విక్రయించినందుకు దోషులుగా తేలిన ముగ్గురు ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులపై భారీ జరిమానాలు విధించాలని రవాణా మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల రద్దీగా ఉండే వీధిలో ఎలక్ట్రిక్ స్కూటర్ మంటల్లో కాలిపోయింది. ఈ విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. తమిళనాడులోని వెల్లూరులో షార్ట్ సర్క్యూట్ ప్రమాదం కారణంగా మరో ఇ-బైక్ దగ్ధమైంది. ఎలక్ట్రిక్ వాహనాలపై వినియోగదారులు మొగ్గుచూపుతున్న తరుణంలో ఇలా వరుసగా ఎలక్ట్రిక్ వాహనాలు దగ్ధం అవుతున్న ఘటనలు ప్రజల్లో భయాందోళనలను సృష్టిస్తున్నాయని, అంతేకాకుండా ఈ ప్రమాదాలు తయారీలోని లోపాలను తెలుపుతున్నాయని నిపుణులు పేర్కొన్నారు. వరుస ఎలక్ట్రిక్ స్కూటర్లు కాలిపోవడం వంటి ఘటనల తర్వాత రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలకు హెచ్చరికలు జారీచేశారు. నిర్లక్ష్యానికి పాల్పడితే భారీ జరిమానాలు, నిర్లక్ష్యానికి పాల్పడినట్లు తేలితే వాటిని తప్పనిసరిగా రీకాల్ చేస్తామని హెచ్చరించారు. గత రెండు నెలల్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు సంబంధించిన అనేక ప్రమాదాలు వెలుగులోకి వచ్చాయి. ఏదైనా కంపెనీ తమ ప్రక్రియల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, భారీ జరిమానా విధించడం జరుగుతుంది. అలాగే అన్ని లోపభూయిష్ట వాహనాలను రీకాల్ చేయడానికి కూడా ఆదేశించడం జరుగుతుందని గడ్కరీ ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు.



## ఎన్‌పిఎస్ చందాదారులు ఇకపై యుపిఐ ద్వారా పేమెంట్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఎన్‌పిఎస్ చందాదారులకు ఇకపై మీ పెట్టుబడులను యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్ (యుపిఐ) ద్వారా కూడా చేయొచ్చు. చందాదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు పెన్షన్ ఫండ్ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (పిఎఫ్ఆర్‌డిఎ) తెలిపింది. ప్రస్తుతం చందాదారులు ఇంటర్నెట్ బ్యాంకింగ్ మాధ్యమాలైన ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ ద్వారా కాంట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇప్పుడు దేశీయ ఇన్‌స్టంట్ రియల్ టైమ్ పేమెంట్స్ సిస్టమ్ యుపిఐ ద్వారా కూడా చందాదారులు మరింత సులభంగా, వేగంగా, సరళంగా పెట్టుబడులు పెట్టొచ్చు. ఇందుకోసం యుపిఐ




హ్యాండిల్‌ను కొత్తగా అందుబాటులోకి తెచ్చారు. అలాగే డీ-రెమిట్ వర్చువల్ అకౌంట్, అనుబంధిత శాశ్వత ఖాతా సంఖ్యకి భిన్నంగా ఉంటుంది. ఇది 6001 లేదా 6002 నుంచి ప్రారంభమవుతుందని పిఎఫ్ఆర్‌డిఎ తెలియచేసింది. అలాగే టైర్1 మరియు 11ఖాతాలకి కూడా డీ-రెమిట్ వర్చువల్ ఖాతా సంఖ్య వేరు వేరుగా ఉంటుంది. ఈ యుపిఐ ఫీచర్ ద్వారా ఖాతాదారులు ఎన్‌పిఎస్ స్కీమ్ పెట్టుబడులను ఒకే రోజులో పూర్తి చేయొచ్చు. డీ-రెమిట్ కాంట్రిబ్యూ షన్లు ట్రస్టీ బ్యాంకు ఉదయం 9.30 ముందే స్వీకరించినట్లయితే అదే రోజు పెట్టుబడులు పెట్టినట్లుగా పరిగణిస్తారు. ఒకవేళ ఉదయం 9.30 తర్వాత కాంట్రిషన్లను ట్రస్టీ బ్యాంకు స్వీకరిస్తే వాటిని తర్వాతి రోజు పెట్టుబడులుగా పరిగణిస్తారని పిఎఫ్ఆర్‌డిఏ మార్గదర్శకాలలో తెలిపింది. అంతేకాకుండా యుపిఐ హ్యాండిల్ పిరియాడికల్ ఆటో డెబిట్ ప్రయోజనాన్ని అందిస్తుంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 117 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 139 |
| విత్ స్కిన్ | (with skin) | 202 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 229 |

## వాణిజ్యం

## ఉచిత గోధుమల పంపిణీపై నిషేధం !

**లక్నో, ఆగస్టు 14:** ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఆగస్టు 18 నుంచి ఆగస్టు 31 వరకు రేషన్ పంపిణీ చేయబడుతుంది. అయితే ఈ సారి కార్డుదారులకు ఉచితంగా గోధుమలు అందడం లేదు. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం 3 కిలోల గోధుమలు, 2 కిలోల బియ్యం లభిస్తున్నాయి. వాస్తవానికి కేంద్రంలోని మోడీప్రభుత్వం తరపున ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రాష్ట్రాలకు గోధుమలు, బియ్యం ఉచితంగా పంపిణీ చేయబడుతున్నాయి. దీని కింద అర్హులైన రేషన్ కార్డుదారులకు 3 కిలోల గోధుమలు, 2 కిలోల బియ్యం అందచేస్తారు. అయితే గత జూన్ 1 నుంచి ప్రభుత్వం ఈ నిబంధనను మార్చి ఉచితంగా గోధుమలకు బదులు బియ్యం ఇస్తున్నారు. అంటే 3 కిలోల గోధుమలు, 2 కిలోల బియ్యానికి బదులు లబ్ధిదారుడికి 5 కిలోల బియ్యం అందచేస్తోంది. ఈ సారి గోధుమలు సేకరణ తక్కువగా ఉన్నందున గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద మేనుంచి సెప్టెంబర్‌వరకు పంపిణీ చేయాల్సిన గోధుమల కోటాను కేంద్ర ప్రభుత్వం



తగ్గించింది. యుపి, ఎంపీ సహా పలు పెద్ద రాష్ట్రాలపై దీని ప్రభావం కనిపి స్తోంది. దీనికి సంబం ధించి, యుపి ఫుడ్ అండ్ లాజిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ నుంచి ఇప్పటికే రాష్ట్ర జిల్లా మేజిస్ట్రేట్‌లకు లేఖ జారీ చేయబడింది. గోధుమల కొరత కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ సమయంలో సుమారు 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అదనంగా కేటాయించనున్నట్లు ఆహార కార్యదర్శి సుధాన్షు పాండే తెలిపారు. ఈ మార్పు పిఎంజికెఎవై పథకంలో మాత్రమేనని తెలిపారు.

## పామాయిల్ దిగుమతుల్లో తగ్గుదల

**ముంబై, ఆగస్టు 14:** భారత్‌లో కిందటి నెలతో పోలిస్తే జులైలో పామాయిల్ దిగుమతి 10శాతం తగ్గింది. ట్రేడ్ బాడీ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ (ఎస్ఇఎ) ఈ సమాచారాన్ని ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, తమ ఆల్ టైమ్ హై ధరలను తగ్గించడానికి, కూరగాయల నూనె దిగుమతి సుంకంలో మినహాయింపు పొందడానికి రిఫైనర్లు ప్రత్యామ్నాయ సోయా నూనె కొనుగోలును పెంచారని అసోసియేషన్ తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద ఎడిబుల్ ఆయిల్ దిగుమతిదారు సోయా ఆయిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేయడం యుఎస్ సోయా ఆయిల్ ధరలకు మద్దతునిస్తుందని, అయితే భారతీయ కొనుగోళ్లలో ప్రత్యర్థి పామాయిల్ వాటాను ప్రభావితం చేస్తుందని, మలేషియా, ఇండోనేషియా విక్రేతలు మార్కెట్ వాటాను పొందేందుకు వీలు కల్పిస్తుందని వ్యాపారుల సంఘం పేర్కొంది. డిస్కౌంట్లను అందించమని మిమ్మల్ని బలవంతం చేస్తుంది. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఒకన ప్రకటనలో మాట్లాడుతూ జులైలో భారతదేశ పామాయిల్ దిగుమతులు ఒక నెల క్రితం 5,90,921 టన్నుల నుంచి 5,30,420 టన్నులకు తగ్గాయి. జులైలో సోయా ఆయిల్ దిగుమతులు 125శాతం పెరిగి



రిడు స్థాయిలో 5,19,566 టన్నులకు చేరుకోగా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు 30శాతం పెరిగి 1,55,300 టన్నులకు చేరుకున్నాయి. మే నెలాఖరులో స్థానిక ఆహార చమురు ధరలను నియంత్రించే ప్రయత్నాలలో భాగంగా మార్చి 31తో ముగిసే ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ఒక్కొక్కటి 2 మిలియన్ టన్నులు విక్రయించాలని భారతదేశం నిర్ణయించింది. దిగుమతి చేసుకునే వరకు పన్ను మినహాయింపు ఇచ్చారు. జూన్ నెలాఖరు వరకు పామాయిల్‌పై సోయా ఆయిల్ ప్రీమియం టన్నుకు 150 కంటే తక్కువగా ఉందని, పామాయిల్ 5.5 శాతం దిగుమతి పన్నును ఆకర్షిస్తున్నందున, పామాయిల్ భారతీయ కొనుగోలుదారులకు మరింత ఖరీదైనదని బ్రోకర్లు తెలిపారు. గత కొన్ని వారాలుగా, రిఫైనర్లకు పామాయిల్‌ను సేకరించడం సులభతరం చేసింది. ఆగస్టులో పామాయిల్ దిగుమతులు 7,00,000 టన్నులకు మించవచ్చని గ్లోబల్ ట్రేడింగ్ సంస్థకు చెందిన డీలర్ ఒకరు తెలిపారు. ధరల సవరణ తర్వాత, జులైలో భారీ కొనుగోళ్లు జరిగాయి. జులైలో మలేషియా పామాయిల్ ధరలు ఒక సంవత్సరం కంటే ఎక్కువ కనిష్టస్థాయికి పడిపోయాయి. భారతదేశం ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్ నుంచి పామాయిల్ కొనుగోలు చేస్తుంది. అయితే అర్జెంటీనా, బ్రెజిల్ నుంచి సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.